


TS-11-0036701

# నేటి చర్చ

జాతీయ తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చన్యూస్ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155

తెలంగాణ , సంపుటి : 01 సంచిక : 32 గురువారం, అక్టోబర్ 01, 2026 , పేజీలు - 12 వెల : 2/-

## జగన్, మమత, పవార్ కాంగ్రెస్‌లోకి తిరిగి రావాలి

కాంగ్రెస్‌ను వీడిన వారంతా వెనక్కి రావాలి

రేవంత్‌తో తనకు ఎలాంటి విభేదాలు లేవు

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యాఖ్యలు



**హైదారాబాద్,సెప్టెంబర్ 30 :** వైసీపీ అధినేత జగన్ తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి చేరే అవకాశాలున్నాయంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలు ఆసక్తిని రేపుతున్నాయి. జగన్, మమతా బెనర్జీ, శరద్ పవార్ వంటి కాంగ్రెస్ పార్టీ మాజీ నేతలు తిరిగి

మిగతా2లో...

# గజ్వేల్ గడీ కూల్చినట్లే సిరిసిల్ల గడీని కూల్చేస్తాం

- సిరిసిల్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం
- జెండా ఎగురవేసిన మొనగాడికి మంత్రి పదవి
- భవిష్యత్తులో మంత్రివర్గంలోకి తీసుకుంటా..
- గత ప్రభుత్వం సిరిసిల్లను ఉరిసిల్లగా మార్చారు
- సిరిసిల్ల ప్రజల గురించి ఏనాడైనా ఆలోచించిందా..
- తెలంగాణ ఉద్యమం, ప్రజల ఓట్లతో రాజకీయ లబ్ది
- కల్వకుంట్ల కుటుంబం ఆస్తులు కూడబెట్టుకున్నారు
- సిరిసిల్ల ప్రజాపాలన బహిరంగ సభలో సిఎం రేవంత్
- కేసీఆర్ కుటుంబంపై తీవ్ర స్థాయిలో విమర్శలు
- రాష్ట్ర ప్రయోజనాల కోసం ఢిల్లీకి ఎన్నిసార్లైనా వెళ్తా..
- కరీంనగర్ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- కలెక్టరేట్ నూతన భవన సముదాయం ప్రారంభం
- తెలంగాణ తల్లి విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరణ
- అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ శ్రీకారం





2లో



2లో

## పంటలకు కనీస మద్దతు ధర పెంపు

- 2,610కు చేరిన క్వింటా గోధుమలు
- రబీపై కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం
- కేంద్ర మంత్రివర్గం ఆమోదముద్ర
- కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి
- ఢిల్లీలో ట్రాఫిక్ పరిష్కారానికి చర్యలు
- ఏఐ సాయం తీసుకుంటామని వెల్లడి

# ట్రంప్- మోదీ ఫోన్ సంభాషణ

● ద్వైపాక్షిక సహకారం, వాణిజ్య అంశాలపై చర్చ! ● ప్రపంచ శాంతి భద్రతలపైనా సమాలోచనలు



2లో

# అక్టోబర్ 2న యూపీఐ సేవలు పనిచేస్తాయ్!

'నో యూపీఐ డే' నిరసనను విరమణ

నిర్మలా సీతారామన్‌తో వ్యాపారవేత్తల భేటీ



**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 30 :** యూపీఐ లావాదేవీలపై ప్రతిపాదించిన ఎండీఆర్ ఛార్జీకి వ్యతిరేకంగా అక్టోబర్ 2న చేపట్టాలనుకున్న 'నో యూపీఐ డే' నిరసనను వ్యాపార సంఘాలు విరమించుకున్నాయి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో బుధవారం జరిగిన సమావేశం తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నాయి. వివిధ రాష్ట్రాలకు చెందిన సుమారు

మిగతా2లో...

## అదనపు డిక్లరేషన్ తొలగింపు

- ఎన్నికల సంఘం కీలక నిర్ణయం
- ఫారం-6లో కీలక మార్పు చేసిన ఈసీ
- సర్ పూర్తయిన రాష్ట్రాలకు వర్తింపు




2లో

# అక్టోబర్ 2 నుంచి 'సేవ్ డెమోక్రసీ' మార్చ్

● ఈసీపై 'ఇండియా' కూటమి సమరశంఖం.. ● దేశవ్యాప్త ఆందోళనలకు కూటమి పిలుపు ● అక్టోబర్ 6న విపక్ష ఎంపీల ప్రదర్శన.. ● కూటమి ఉద్యమ కార్యాచరణ ఖరారు




**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 30:** ఓటరు జాబితా సవరణలో జరిగిన అక్రమాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఆందోళనలకు ఇండియా కూటమి సిద్ధమైంది. ఈ మేరకు ఢిల్లీలో నిర్వహించిన సమావేశంలో ఉద్యమ కార్యాచరణను ఖరారు చేసింది. యువత, ఎన్జీవోలను కలుపుకుని అక్టోబర్ 2 నుంచి 8 వరకు ప్రజాస్వామ్య పరిరక్షణ యాత్రలు చేపట్టనున్నారు. అలాగే జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయాల ఎదుట ఆందోళనలు చేయనున్నారు. అక్టోబర్ 6న విపక్ష ఎంపీలంతా ఎన్నికల సంఘం కార్యాలయం వరకు ర్యాలీగా చేపట్టనున్నారు. అక్టోబర్ రెండో వారంలో ప్రతిపక్ష నేతలంతా రాష్ట్రపతిని కలిసి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వినతిపత్రం సమర్పి ంచనున్నారు. దేశవ్యాప్తంగా 5 భారీ ర్యాలీలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికా ర్జున ఖర్గే ప్రకటించారు.

మిగతా2లో...

# మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారు

● వచ్చే ఎన్నికల్లో సిఎం అభ్యర్థిని నేను కాదు ● కేసీఆర్ పాలనను గుర్తు చేసుకుంటున్నారు ● కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ● బీఆర్ఎస్-బీజేపీ మధ్య పొత్తు ఉండబోదు ● రాష్ట్ర రాజకీయాలపై కేటీఆర్ కీలక వ్యాఖ్యలు




**హైదారాబాద్,సెప్టెంబర్ 30 :** వచ్చే అసెంబ్లీ ఎన్నికలపై తెలంగాణ రాజకీయాల్లో ఇప్పటి నుంచే చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఆసక్తికరంగా మారాయి. తాను ముఖ్యమంత్రి అభ్యర్థిని కాదని.. మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే తన తండ్రి, పార్టీ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని కేటీఆర్ స్పష్టం చేశారు. కొచ్చిలో జరిగిన ఇండియా టుడే కాన్క్లేవ్ సౌత్ 2026లో ఆయన తెలంగాణ రాజకీయాలు, బీఆర్ఎస్ భవిష్యత్తు, బీజేపీతో పొత్తు, డీలిమిటేషన్, ఓటర్ల జాబితా సవరణ వంటి అంశాలపై మాట్లాడారు. తాను ప్రధాన రాజకీయ పార్టీకి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నందున వచ్చే ఎన్నికల్లో సీఎం అభ్యర్థి మీరేనా అని అడిగిన ప్రశ్నకు కేటీఆర్ స్పష్టంగా సమాధానం

మిగతా2లో...

## గ్రామసభల నిర్ణయాలకు ప్రాధాన్యం

- వీబీ జీ రామ్ జీ అమలుపై మంత్రి సీతక్క సమీక్ష
- అర్హులైన ప్రతి కుటుంబానికి ఉపాధి కల్పించాలి



2లో

## గజ్వేల్ గడీ కూల్చినట్లే సిరిసిల్ల గడీని కూల్చేస్తాం

**సిరిసిల్ల,సెప్టెంబర్ 30 :** గజ్వేల్ గడీ కూల్చినట్లే ఈసారి సిరిసిల్ల గడీని నేలమట్టం చేద్దామని కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం సిరిసిల్ల పట్టణంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కేసీఆర్ కుటుంబంపై సీఎం తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గరుడ పక్షి దెబ్బ కాకి పిల్లకు ఏం తెలుసని ఎద్దేవా చేశారు. అమెరికా హోటళ్లలో ప్లేట్లు కడిగిన వ్యక్తికి తన విలువ ఎలా తెలుస్తుందని ఘాటుగా స్పందించారు. ఫామ్‌హౌస్‌లలో నిద్రపోయిన వారికి తన గురించి బాగా తెలుసని వ్యాఖ్యానించారు. సిరిసిల్ల నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్‌కు ఒక్క అవకాశం ఇవ్వాలని సీఎం విజ్ఞప్తి చేశారు. గత రెండున్నరేళ్ల పాలనలోనే సిరిసిల్ల అభివృద్ధికి రూ.1,500 కోట్లు కేటాయించామని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో సిరిసిల్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేసిన నాయకుడిని మంత్రివర్గంలోకి తీసుకుంటానని ముఖ్యమంత్రి సంచలన ప్రకటన చేశారు. గత పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు ఏమీ చేయకుండా టీవీ ఛానళ్లు, పత్రికలు, ఫామ్‌హౌస్‌లు, స్టార్ హోటళ్లు మాత్రమే సంపాదించుకున్నారని రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. కరీంనగర్ కలెక్టరేట్ భవనాన్ని ఎందుకు పూర్తి చేయలేకపోయారని ప్రశ్నించారు. టెండర్లు వేసి కేవలం కమీషన్లు దండుకోవడానికే ప్రాధాన్యత ఇచ్చారని మండిపడ్డారు. చివరకు ఆడబిడ్డలకు ఇచ్చే బతుకమ్మ చీరల్లోనూ కమీషన్లు కొట్టి తిన్నారని తీవ్ర పదజాలంతో విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మహిళలకు 'పుట్టింటి సారె' ద్వారా నాణ్యమైన చీరలను అందిస్తూ సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నామని పేర్కొన్నారు. శాసనసభ స్పీకర్‌గా ఉన్న దళిత బిడ్డ గడ్డం ప్రసాద్‌ను 'అధ్యక్షా' అని పిలవాల్సి వస్తుందనే అహంకారంతోనే కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఎర్రవెల్లి ఫామ్‌హౌస్ ముందు దళితులు డప్పు కొడితే ఆ స్థలాన్ని పసుపు నీళ్లతో కడిగించారని, ఇది తీవ్రమైన అవమానమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను బహిష్కరించే వరకు సమాజం వదలదని హెచ్చరించారు. ఎర్రవెల్లి భూ ఆక్రమణలతో పాటు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, సంతోష్‌రావ్ అక్రమ ఆస్తుల లెక్కలు తేలుస్తామని, డెక్కన్ స్టార్ హోటల్స్ తదితర ఆస్తుల వివరాలను అసెంబ్లీలో సమయం చాలక దాచామని, త్వరలోనే పార్ట్-2 పేరుతో ప్రజల ముందు పెడతామని సీఎం స్పష్టం చేశారు. సిరిసిల్ల గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసే నాయకుడిని కేబినెట్ బెర్త్ కన్ఫార్మ్ అంటూ ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో సిరిసిల్లలో కాంగ్రెస్ జెండా ఎగరేయాలని కాంగ్రెస్ కార్యకర్తలకు సీఎం పిలుపునిచ్చారు. సిరిసిల్ల గడీల మీద గురిపెడదాం.. ఫిరంగులమై పేలుదాం అంటూ కార్యకర్తల్లో జోష్ నింపేలా వ్యాఖ్యలు చేశారు. గతంలో గజ్వేల్ గడీ విషయంలో తాము చెప్పినది చేసి చూపించామని.. ఇప్పుడు సిరిసిల్లపై దృష్టి పెట్టామని రేవంత్ రెడ్డి అన్నారు. సిరిసిల్లలో కాంగ్రెస్ జెండా ఎగురవేసే నాయకుడికి మంత్రి పదవి ఇస్తానని రేవంత్‌రెడ్డి ప్రకటించడం ఆసక్తికరంగా మారింది. బీఆర్ఎస్‌లో కుటుంబ సభ్యులకు కీలక పదవులు దక్కాయని.. కాంగ్రెస్‌లో మాత్రం పార్టీ కోసం పనిచేసిన సాధారణ కార్యకర్తలు, నాయకులకు కూడా అవకాశాలు లభిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

## ట్రంప్- మోదీ ఫోన్ సంభాషణ

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 30 :** భారత ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం అత్యంత ప్రాధాన్యత కలిగిన ఫోన్ సంభాషణ జరిగింది. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న తాజా పరిణామాల నేపథ్యంలో ఇరు దేశాల అగ్రనేతలు ద్వైపాక్షిక సంబంధాలపై విస్తృతంగా సమీక్షించారు. అధ్యక్షుడు ట్రంప్‌తో ఫలప్రదమైన చర్చలు జరిగాయని ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' ద్వారా అధికారికంగా వెల్లడించారు. భారత్, అమెరికా మధ్య పరస్పర వాణిజ్యం, రక్షణ బలోపేతం, స్వచ్ఛ ఇంధన వనరులు, కీలక అధునాతన సాంకేతిక రంగాలలో సహకారాన్ని మరింత విస్తరించడంపై ఇద్దరు నేతలు దృష్టి సారించారు.ఇరు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ముందుకు నడిపించేందుకు పరస్పర సమన్వయంతో కలిసి పనిచేయాలని నిర్ణయించారు. అంతర్జాతీయ వాణిజ్య చర్చలు, ప్రాంతీయ భద్రతా వ్యవహారాలు కొనసాగుతున్న తరుణంలో ఈ ఫోన్ కాల్ చర్చ జరగడం ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఆసక్తి రేకెత్తించింది. ద్వైపాక్షిక సంబంధాల్లో కీలకమైన భద్రతా ఒప్పందాల అమలుపై నేతలిద్దరూ సమాలోచనలు జరిపినట్లు న్యూస్18 ఇంగ్లీష్ కథనం పేర్కొంది. సైనిక రంగంలో పరస్పర భాగస్వామ్యాన్ని పెంపొందించడం, ఇరు దేశాల రక్షణ పరిశ్రమల అనుసంధానాన్ని వేగవంతం చేయడంపై చర్చించారు. రక్షణ రంగంతో పాటు అత్యాధునిక సాంకేతికతల బదిలీ, కృత్రిమ మేధ, పరిశోధనలలో సంయుక్తంగా అడుగులు వేయడంపై ఏకాభిప్రాయం వ్యక్తమైంది. ఇంధన రంగంలో దేశ భద్రతను పటిష్టం చేసుకుంటూనే వాణిజ్య విస్తరణకు ఉన్న అవకాశాలను ఇరు దేశాలు సమీక్షించాయి. ప్రపంచ చమురు మార్కెట్ ఒడిదుడుకులు, సహజ వనరుల సరఫరాలో స్థిరత్వాన్ని సాధించేందుకు పరస్పర సహకారం కొనసాగించాలని ఇరు పక్షాలు నిర్ణయించుకున్నాయి. ఆర్థిక ప్రయోజనాలే లక్ష్యంగా వాణిజ్య సుంకాలు, మార్కెట్ భాగస్వామ్యంపై ఉన్న సవాళ్లను సామరస్యంగా పరిష్కరించుకోవాలని భావించారు. సమగ్ర అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని (కాంప్రిహెన్సివ్ గ్లోబల్ స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్) నూతన శిఖరాలకు చేర్చేందుకు నిరంతర సంప్రదింపులు కొనసాగించాలని ఇరువురు నేతలు నిర్ణయించారు. ప్రపంచ శాంతి, ప్రాంతీయ సుస్థిరత కోసం ఇరు దేశాల బలమైన మైత్రి ఎంతో కీలకమని నేతలు అభిప్రాయపడ్డారు. గ్లోబల్ సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రభుత్వ, పారిశ్రామిక స్థాయిలలో భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

## పంటలకు కనీస మద్దతు ధర పెంపు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 30 :** కేంద్ర ప్రభుత్వం రైతులకు శుభవార్త చెప్పింది. కేంద్ర మంత్రివర్గ సమావేశంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగా రబీ పంటలకు సంబంధించి 2027-28 సీజన్‌కు మద్దతు ధరను నిర్ణయించింది. గోధుమలు, బార్లీ (జౌ), శనగలు, ఆవాలు, పొద్దుతిరుగుడు (కుసుమ), మసూర్ (కందులు/చిరుధాన్యాల రకం) పంటల కనీస మద్దతు ధరను కేంద్ర ప్రభుత్వం పెంచింది. గోధుమలపై క్వింటాలుకు రూ.25 పెంచారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ.. కనీస మద్దతు ధరలో అత్యధికంగా కుసుమ పంటకు క్వింటాలుకు 675 చొప్పున పెంపుదల చేశారు. ఆ తర్వాత రేప్‌సీడ్, ఆవాలకు క్వింటాలుకు 413 చొప్పున పెంచారు. మసూర్ పంటకు క్వింటాలుకు 390, బార్లీకి (జౌ) క్వింటాలుకు 136, శనగలకు క్వింటాలుకు 83, గోధుమలకు క్వింటాలుకు 25 చొప్పున పెంచారు.

ఢిల్లీ ట్రాఫిక్ నిర్వహణను మెరుగు చేయడం కోసం 'ఇంటెలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్' తీసుకురావాలని కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం 1,529 ట్రాఫిక్ సిగ్నల్స్ స్థిరమైన మ్యాన్యువల్ పద్ధతిలో ఉన్నాయి.

అయితే 'ఇంటెలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ వచ్చిన తర్వాత ఈ సిగ్నల్స్ ట్రాఫిక్ రద్దీకి తగ్గట్లుగా సిగ్నల్ సమయాన్ని అవే అడ్జస్ట్ చేసుకుంటాయి. దీనిని మూడు విడతలలో (ఫేజ్‌లలో) అమలు చేయనున్నామని తెలిపారు. వేర్వేరు కారిడార్లలో వేర్వేరు సమయాల్లో ఈ పద్ధతిని అమలు చేస్తారు. ఇందుకోసం కేంద్రం 1,790 కోట్ల రూపాయలు ఖర్చు చేయనుందని తెలిపారు. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్‌తో కలిపి రైన్యూవబుల్ ఎనర్జీ సరఫరా చేయడం కోసం 1.86 లక్షల కోట్ల అంచనాతో కూడిన 'గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఫేజ్ 111' పథకానికి కూడా మోదీ కేబినెట్ ఆమోదం తెలిపింది. దేశంలో శాస్త్రీయ పరిశోధనలు, వినూత్న ఆవిష్కరణలు, సాంకేతిక అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం 'పీఎం ధార' పథకాన్ని తీసుకొచ్చింది. రూ. 1,86,405 కోట్లను ఈ పథకానికి కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇక, నూనె గింజల విషయానికొస్తే ఆవాల మద్దతు ధర క్వింటాలుకు రూ. 6,200 నుంచి రూ. 413 పెరిగి రూ. 6,613కి చేరిందని అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు.

## అదనపు డిక్లరేషన్ తొలగింపు

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 30 :** ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (సర్) వివాదం కొనసాగుతున్న వేళ భారత ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఓటరు జాబితాలో కొత్తగా పేరు నమోదు చేసుకునే వారికి సంబంధించిన ఫారం-6లో కీలక మార్పు చేసింది. సర్ ప్రక్రియ పూర్తయిన రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఫారం-6తో పాటు జత చేసిన అదనపు సర్ డిక్లరేషన్‌ను తొలగించింది. అదనపు నిబంధన కేవలం సవరణ ప్రక్రియ జరిగే సమయంలో మాత్రమే వర్తిస్తుందని, సర్ ప్రక్రియ కొనసాగుతున్న రాష్ట్రాల్లో మాత్రం వర్తించదని తెలిపింది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషితో కూడిన పూర్తిస్థాయి కమిషన్ ఈనెల 26న సమావేశమై ఈ మేరకు నిర్ణయం తీసుకుంది.ఈసీ నిర్ణయం ప్రకారం, సర్ ప్రక్రియ పూర్తయిన ప్రాంతాల్లో కొత్త ఓటర్లు ఇకపై ఎన్నికల నిబంధనల ప్రకారం నిర్దేశించిన సాధారణ ఫారం-6ను మాత్రమే పూర్తి చేయాల్సి ఉంటుంది. సర్ ప్రక్రియ ఇంకా కొనసాగుతున్న రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో మాత్రం అదనపు డిక్లరేషన్ అందుబాటులో ఉంది. కొత్తగా ఓటరుగా నమోదు కావాలనుకునే దరఖాస్తుదారులు తాము లేదా తమ తల్లిదండ్రులు, తాతయ్యలు, అమ్మమ్మలు గతంలో జరిగిన ప్రత్యేక సమగ్ర సవరణ సమయంలో రూపొందించిన ఓటర్ల జాబితాల్లో ఉన్నారనే వివరాలను అందించాల్సి ఉంటుంది. ఈ అదనపు ప్రకటనను సర్ ప్రక్రియలో భాగంగానే ఎన్నికల సంఘం తీసుకొచ్చింది. అయితే సవరణ పూర్తయిన ప్రాంతాల్లో దాని అవసరం ఉండదని స్పష్టం చేస్తూ తాజాగా ఆప్షన్‌ను తొలగించింది. సర్ పూర్తయిన ప్రాంతాల్లో అదనపు డిక్లరేషన్‌ను ఈసీఐనెట్ యాప్, పోర్టల్ నుంచి తొలగించారు. సంబంధిత రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారి(సీఈఓ) వెబ్‌సైట్లలోనూ ఇదే మార్పు చేశారు. ఇక ఆయా రాష్ట్రాల్లో ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకునే పౌరులు రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్టర్స్ రూల్స్, 1960 ప్రకారం నిర్దేశించిన ఫారం-6లో అవసరమైన వివరాలను మాత్రమే సమర్పించాల్సి ఉంటుంది. ఫారం- 6కు జత చేసిన అదనపు డిక్లరేషన్ కేవలం సర్ ప్రక్రియ కోసమేనని అందులో ఈసీ పేర్కొంది. సర్ అమలు లేని సమయంలో రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్టర్స్ రూల్స్, 1960 ప్రకారం వర్తించే సాధారణ ఫారమ్‌లనే ఉపయోగిస్తామని స్పష్టం చేసింది. దీంతో సర్ పూర్తయిన ప్రాంతాల్లో సాధారణ ఫారం-6 ప్రక్రియకు తిరిగి వెళ్లేలా ఆన్‌లైన్ వ్యవస్థలో మార్పులు చేశారు. కొత్త ఓటర్ల నమోదుకు సంబంధించిన చట్టబద్ధ ప్రక్రియలో అదనపు సర్ వివరాలను అడగడం ఇకపై ఉండదు. ఫారం-6కు సంబంధించిన మార్పులపై కమిషనర్లు సంధు, జోషి అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు వార్తలు రావటం ఇటీవల వివాదాస్పదంగా మారింది. ఫారం-6లో చేసిన మార్పుల అంశం గతంలో ఎన్నికల సంఘంలోనే చర్చనీయాంశమైంది. ఓటర్ల జాబితాలో పేరు చేర్చుకునేందుకు అర్హులైన భారతీయ పౌరులు ఉపయోగించే చట్టబద్ధమైన ఫారమ్‌గానే ఫారం-6ను రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్టర్స్ రూల్స్, 1960 నిర్దేశిస్తుంది. ఈ ఫారమ్‌లో మార్పులు చేయడంపై ఎన్నికల కమిషనర్ వివేక్ జోషి,సుఖ్‌బీర్ సింగ్ సంధు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు వార్తలు వచ్చాయి. నిబంధనల ద్వారా నిర్దేశించిన ఫారమ్‌ను సంబంధిత నిబంధనలను సవరించకుండా మార్చలేదని, అలాగే ఈసీఐనెట్‌లో ఫారం-6 దరఖాస్తు ప్రక్రియకు సర్‌కు సంబంధించిన అదనపు డిక్లరేషన్‌ను జత చేయడంపైనా సంధు అభ్యంతరం వ్యక్తం చేశారు.

## గ్రామసభల నిర్ణయాలకు ప్రాధాన్యం

**హైదరాబాద్,సెప్టెంబర్ 30 :** వీబీ జీ రామ్ జీ అమలుపై మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో పనుల గుర్తింపు, ఉపాధి కల్పన, పనుల పురోగతిపై అధికారు లతో చర్చించారు. సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకుల నుంచి క్షేత్రస్థాయి సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. **పనుల ఎంపికలో గ్రామసభలదే కీలక పాత్ర** అర్హులైన ప్రతి కుటుంబానికి ఉపాధి అవకాశాలు అందేలా చర్యలు తీసుకోవాలని సీతక్క ఆదేశించారు. పనుల ఎంపికలో గ్రామసభల నిర్ణయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గ్రామపంచాయతీల పాత్ర, బాధ్యతలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. **పారదర్శకత, నాణ్యతకు పెద్దపీట** ఉపాధి పనుల్లో పారదర్శకత, నాణ్యత, జవాబుదారీతనాన్ని పాటించాలని మంత్రి సూచించారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు మండల, జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. గ్రామీణ ప్రజలకు ఉపాధి, గ్రామాలకు అభివృద్ధి అందేలా వీబీ జీ రామ్ జీ అమలును మరింత పటిష్టం చేయాలని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో 12 వేల మందికిపైగా సర్పంచ్‌లతో పాటు పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు, మండల, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 2న యూపీఐ సేవలు పనిచేస్తాయ్!

(మొదటి పేజీ తరువాయి)

20 మంది వ్యాపార ప్రతినిధులు నిర్మలా సీతారామన్‌ను కలిశారు. రూ.2,000కు మించిన మర్చంట్ యూపీఐ లావాదేవీలపై 0.4 శాతం ఫీజు విధించే ప్రతిపాదనపై వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఛార్జీతో చిన్న, మధ్య తరహా వ్యాపారాలపై భారం పెరుగుతుందని తెలిపారు. డిజిటల్ చెల్లింపుల వినియోగం కూడా ప్రభావితమయ్యే అవకాశం ఉందని చెప్పారు. చాందినీ చౌక్ ఎంపీ, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ఖండేల్‌వాల్ నేతృత్వంలో ఈ ప్రతినిధి బృందం సమావేశమైంది. ప్రతిపాదిత ఛార్జీపై స్పష్టత ఇవ్వాలని కోరింది. వ్యాపారుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. సమావేశం తర్వాత ఖండేల్‌వాల్ మాట్లాడుతూ.. కేంద్రంతో చర్చలు సానుకూలంగా జరిగాయని తెలిపారు. వ్యాపారులు లేవనెత్తిన అంశాలను ప్రభుత్వం పరిశీలిస్తుందన్న భరోసా లభించిందన్నారు.

దీంతో అక్టోబర్ 2న తలపెట్టిన నిరసనను ఉపసంహరించుకున్నట్లు చెప్పారు. ఆల్ ఇండియా కన్జ్యూమర్ ప్రొడక్ట్స్ ఫెడరేషన్, ఆల్ ఇండియా మొబైల్ రిటైలర్స్ అసోసియేషన్ తొలుత 'నో యూపీఐ డే'కు పిలుపునిచ్చాయి. అయితే కేంద్రంతో చర్చల తర్వాత ఆ పిలుపును వెనక్కి తీసుకున్నాయి. ఇదిలా ఉండగా.. రూ.2,000కు మించిన అర్హత ఉన్న మర్చంట్ యూపీఐ లావాదేవీలపై 0.4 శాతం ఫీజు అక్టోబర్ 15 నుంచి అమల్లోకి రావాల్సి ఉంది. మరోవైపు యూపీఐపై జీఎస్టీ భారం పెరుగుతుందన్న వార్తలను ఎన్‌పీసీఐ గతంలో ఖండించింది. రూ.2,000 వరకు జరిగే లావాదేవీలకు జీరో ఎండీఆర్ కొనసాగుతుందని స్పష్టం చేసింది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం యూపీఐ వ్యాపార లావాదేవీల్లో 96 శాతానికి పైగా రూ.2,000లోపే ఉన్నాయి.

## అక్టోబర్ 2 నుంచి 'సేవ్ డెమోక్రసీ' మార్చ్

(మొదటి పేజీ తరువాయి)

వాటి తేదీలు, ప్రదేశాలు త్వరలో ప్రకటిస్తామన్నారు. గతంలో నోట్ బందీ చేసిన ప్రధాని మోదీ, ఇప్పుడు 'ఓట్ బందీ' ద్వారా ప్రజల ఓటు హక్కును కాలరాస్తున్నారని ఆరోపించారు. ప్రధాని, హోంమంత్రి ఈ ఓట్ల దొంగతనం వెనుక ఉండి ఎన్నికల సంఘాన్ని పావుగా వాడుకుంటున్నారని ఖర్గే ఆరోపించారు. భవిష్యత్తులో జరిగే అన్ని ఎన్నికల్లోనూ ఈవీఎంలకు స్వస్తి పలికి బ్యాలెట్ పేపర్లను వాడాలని డిమాండ్ చేశారు. అలాగే సర్ కు ముందున్న ఓటర్ల జాబితానే పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. సంస్థలను బలహీనపరుస్తున్నారని, ఎన్నికల సంఘం ప్రభుత్వ ప్రభావానికి లోనవుతోందని ఖర్గే ఆరోపించారు. అక్రమ మార్గాల ద్వారా ఎన్నికల్లో గెలుస్తున్నారని, ప్రతిపక్ష పార్టీల ప్రజాస్వామ్య పనితీరుకు ఆటంకం కలిగిస్తున్నారని ఆరోపించారు. అక్టోబర్ 2 నుంచి 8 వరకు ఇండియా బ్లాక్ కార్యకర్తలు జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద నిరసనలు చేపడతారు. అక్టోబర్ 6న ప్రతిపక్ష ఎంపీలందరూ కలిసి ఎన్నికల సంఘం వద్దకు పాదయాత్ర చేస్తారు. ప్రతిపక్ష నాయకులు భారత రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోరనున్నారు. అక్టోబర్ రెండోవారంలో మేము వారికి ఒక వినతిపత్రాన్ని సమర్పించనున్నాం. ప్రభుత్వం సృష్టిస్తున్న రాజ్యాంగపరమైన అడ్డంకులను, మాకున్న ఇబ్బందులను రాష్ట్రపతి దృష్టికి తీసుకువెళ్తాం. ప్రజలను ఇబ్బంది పెడుతూ వ్యవసథలను నాశనం చేస్తూ వారి సొంత నిర్ణయాలతో నేడు ఈ దొంగల ప్రభుత్వాన్ని నడుపుతున్నారని రాష్ట్రపతికి తెలియజేయాలనుకుంటున్నాం. ఈ విషయంలో మేం ఎంతవరకు విజయం సాధిస్తామనేది తర్వాత చూస్తాం. అక్టోబర్- నవంబర్ నెలల్లో ఐదు ప్రధాన ర్యాలీలు నిర్వహిస్తాం. ఇందుకు సంబంధించిన వేదికలు, తేదీలు త్వరలో ఖరారు చేస్తాం. నవంబర్ 1న దిల్లీలో ఒక ప్రధాన ర్యాలీని నిర్వహిస్తామని మల్లిఖార్జున ఖర్గే తెలిపారు. ఈ కీలక సమావేశానికి కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో పాటు టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ, జమ్మూ కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్, ఎన్సీపీ-ఎస్పీ ఎంపీ సుప్రియా సూలే హాజరయ్యారు. శివసేన-యూబీటీ చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే, ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ తదితరులు ఆన్‌లైన్ ద్వారా పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఇండియా కూటమి నేతలు సంయుక్తంగా మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్య నిర్మాణంపై ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా, సీఈసీ జ్ఞానేష్ కుమార్‌లు దాడి చేశారని అన్ని పార్టీలు భావిస్తున్నట్లు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసిన వారికి శిక్షపడేలా చూస్తామని ఆయన హెచ్చరించారు.

## జగన్, మమత, పవార్ కాంగ్రెస్‌లోకి తిరిగి రావాలి

(మొదటి పేజీ తరువాయి)

సొంత గూటికి రావాలని ఆయన పిలుపునిచ్చారు. వారంతా పార్టీలోకి వస్తే అందరికంటే తానే ఎక్కువ సంతోషిస్తానని అన్నారు. కొచ్చిలో జరిగిన ఇండియా టుడే కాన్‌క్లేవ్ సౌత్ 2026లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర రెడ్డితో కలిసి పనిచేసిన విషయాన్ని గుర్తు చేసుకున్న భట్టి... జగన్‌తో నేరుగా పనిచేయకపోయినా, పాత నేతలంతా తిరిగి వస్తే దేశాన్ని, పార్టీ సిద్ధాంతాలను బలోపేతం చేసినవారవుతారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తనకు ఎలాంటి విభేదాలు లేవని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. నేతలను కులం కోణంలో చూడకూడదని, తామిద్దరం ఐక్యంగా, సమష్టి నిర్ణయాలతో ప్రభుత్వాన్ని నడుపుతున్నామని వివరించారు. ఇదే సమయంలో కేంద్ర ప్రభుత్వంపై భట్టి తీవ్ర విమర్శలు చేశారు. తాము చెల్లించే ప్రతి రూపాయి పన్నుకు బదులుగా తెలంగాణకు కేవలం 43 పైసలు మాత్రమే తిరిగి వస్తున్నాయని ఆరోపించారు. దక్షిణాది రాష్ట్రాలపై కేంద్రం వివక్ష చూపుతోందని, సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీస్తోందని మండిపడ్డారు. ఇదే సమయంలో, ఓటర్ల జాబితా సవరణలో అక్రమాలు జరుగుతున్నాయని, ఇది బీజేపీకి లబ్ధి చేకూర్చేలా ఉందని ఆరోపిస్తూ... చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాలను ఆయన సమర్థించుకున్నారు. ఇవి ఉచితాలు కావని, పేదలకు ఆత్మగౌరవాన్ని ఇచ్చి, వారి కొనుగోలు శక్తిని పెంచడం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే చర్యలని స్పష్టం చేశారు.

## మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారు

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చారు. తాను ముఖ్యమంత్రి అభ్యర్థిని కాదని చెప్పారు. 2 ఏళ్ల తర్వాత కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని కేటీఆర్ పేర్కొన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ స్వల్ప తేడాతో అధికారాన్ని కోల్పోయిందని చెబుతూ.. ప్రస్తుతం ప్రజలు గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని, ముఖ్యంగా కేసీఆర్ పాలనను గుర్తు చేసుకుంటున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలను ప్రస్తావిస్తూ అనే 3 పదాలను కేటీఆర్ ఉపయోగించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రజలు పునరాలోచన చేస్తున్నారని.. పశ్చాత్తాపం వ్యక్తం చేస్తున్నారని.. భవిష్యత్తులో తిరుగుబాటు వస్తుందని ఆయన తన రాజకీయ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ మధ్య పొత్తు ఉంటుందన్న ఊహాగానాలపై కూడా కేటీఆర్ స్పందించారు. రెండు పార్టీల సిద్ధాంతాలు పరస్పరం పూర్తిగా భిన్నంగా ఉన్నాయని.. తాము బీజేపీతో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. బీఆర్ఎస్ 26 ఏళ్ల చరిత్రలో బీజేపీతో పొత్తు పెట్టుకోలేదని కేటీఆర్ గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) పేరును భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)గా మార్చినప్పటికీ పార్టీ సిద్ధాంతంలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. పార్టీ డీఎన్ఏ మారలేదని.. అందువల్ల సిద్ధాంతం కూడా మారలేదని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ భవిష్యత్తుపై విశ్వాసం వ్యక్తం చేసిన కేటీఆర్.. తమ పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చే సమయంలో గత పరాజయం కంటే పెద్ద స్థాయిలో పునరాగమనం ఉంటుందని కేటీఆర్ స్పష్టం చేశారు. పార్లమెంట్ నియోజకవర్గాల డీలిమిటేషన్ అంశంపైనా కేటీఆర్ తన అభిప్రాయాలను వెల్లడించారు. లోక్‌సభ స్థానాలను పెంచడంపై మాత్రమే ఎందుకు దృష్టి పెట్టాలని ప్రశ్నించిన ఆయన.. ప్రజలకు ఎమ్మెల్యేలే తొలి స్థాయి ప్రజాప్రతినిధులుగా ఉంటారని అన్నారు. జనాభా నియంత్రణ చర్యలను అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలకు భవిష్యత్తులో ప్రాతినిధ్యం విషయంలో అన్యాయం జరగకూడదన్న ఆందోళనను కేటీఆర్ వ్యక్తం చేశారు. పార్లమెంట్ స్థానాల సంఖ్యను ప్రస్తుత స్థాయిలో కొనసాగించడంతో పాటు, ప్రాతినిధ్యం విషయంలో అనుపాత విధానాన్ని పరిగణనలోకి తీసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) అవసరాన్ని పూర్తిగా వ్యతిరేకించడం లేదని కేటీఆర్ చెప్పారు.

## జాతీయ స్థాయికి జగిత్యాల బాస్కెట్‌బాల్ యువ క్రీడాకారులు




**జగిత్యాల, సెప్టెంబర్ 30:**అక్టోబర్ 27 నుండి మహా రాష్ట్ర లోని పుణె లో జరిగే జాతీయ స్థాయి యూత్ బాస్కెట్ బాల్ క్యాంపు కు జగిత్యాల కు చెందిన యువ భాస్కెట్ బాల్ క్రీడాకారులు ఎంపికయ్యారు. ఇటీవల హైదరాబాద్ లో జరిగిన మన తెలంగాణ రాష్ట్ర యూత్ బాస్కెట్ బాల్ జట్టు సెలెక్షన్స్ ను జరిగాయి. ఇందులో మన జగిత్యాల నుండి బాలికల విభాగంలో వి.సుధాన్వి బాలుర, విభాగంలో హేమంత్ లు తమ ప్రతిభను కనబరిచి రాష్ట్ర యూత్ బాస్కెట్ బాల్ జట్టు క్యాంప్ కు ఎంపిక అయినట్లు రాష్ట్ర జాతీయ బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు డాక్టర్ వేణుగోపాల్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను పి.డిలు విశ్వ ప్రసాద్, నిరంజన్, క్రిష్ణ ప్రసాద్, అజయ్, వేణు లు అభినందించారు.

## గిరిజన గ్రామాలకు నిరంతర విద్యుత్ సరఫరాకు బాటలు కావాడిగుండ్ల, తిరుమలకుంట విద్యుత్ ఉపకేంద్రాలు ప్రారంభం




**చర్చ :- అశ్వారావుపేట**అశ్వారావుపేట మండలంలో రూ.6.50 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ కావాడిగుండ్ల, తిరుమలకుంట విద్యుత్ ఉపకేంద్రాలను టీజీఎన్‌పీడీసీఎల్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) వి. మోహన్‌రావు ప్రారంభించారు. నూతన ఉపకేంద్రాలను టెక్నికల్‌గా ఛార్జ్ చేసి విద్యుత్ సరఫరాకు అందుబాటులోకి తీసుకువచ్చారు.అదేవిధంగా అశ్వారావుపేట 220/132/33 కేవీ విద్యుత్ కేంద్రం నుంచి 33/11 కేవీ గంగారం ఉపకేంద్రం వరకు 5.4 కిలోమీటర్ల మేర నిర్మించిన నూతన 33 కేవీ విద్యుత్ లైన్‌ను కూడా ఛార్జ్ చేసి అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈ మౌలిక వసతులు అందుబాటులోకి రావడంతో వినాయకపురం సెక్షన్ పరిధిలోని గ్రామాలకు, ముఖ్యంగా గిరిజన గ్రామాలకు, రైతులకు విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడనుంది. విద్యుత్ అంతరాయాలను తగ్గించడంతో పాటు నాణ్యమైన, స్థిరమైన విద్యుత్ సరఫరా అందించేందుకు ఇవి దోహదపడనున్నాయి నూతన ఉపకేంద్రాల ఏర్పాటుతో విద్యుత్ లోడ్‌ను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు భవిష్యత్తులో పెరిగే విద్యుత్ అవసరాలను తీర్చేందుకు అవకాశం కలుగుతుందని అధికారులు తెలిపారు. వ్యవసాయ రంగానికి మెరుగైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి రావడంతో రైతులకు ప్రయోజనం చేకూరనుంది.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం సూపరింటెండింగ్ ఇంజనీర్ జి. మహేందర్, డీఈలు బి. వెంకటేశ్వర్లు, జె. భద్రు పవర్, ఏడీఈలు బి. వెంకటరత్నం, బి. రాంబాబు, మానస, ఏఈలు కే. వెంకటేశ్వర్లు, రామకృష్ణ, నరసింహారావు, మేఘనతో పాటు ఓఅండ్ఎం సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛతాహి సేవాలో భాగంగా పారిశుధ్య సిబ్బందికి ఆరోగ్య శిబిరం బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహణ...



**చర్చ:- అశ్వారావుపేట.**ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా అశ్వారావుపేట మండలం నారాయణపురం గ్రామపంచాయతీలో బుధవారం పంచాయతీ, పారిశుధ్య సిబ్బందికి ప్రత్యేక ఆరోగ్య శిబిరం నిర్వహించారు. గ్రామ పరిశుభ్రత కోసం ప్రతిరోజూ పారిశుధ్య పనులు నిర్వహిస్తున్న సిబ్బంది ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.గ్రామపంచాయతీ సర్పంచ్ మడకం కుమారి ఆంధ్రయ్య, ఉప సర్పంచ్ ఆకుల శీను, పంచాయతీ కార్యదర్శి క్రాంతికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో పారిశుధ్య సిబ్బందికి వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ముఖ్యంగా బీపీ, షుగర్ పరీక్షలు చేసి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. ఆరోగ్య సమస్యలు ఉన్నట్లు గుర్తించిన వారికి తగిన సూచనలు అందించడంతో పాటు అవసరమైన మందులను అందజేశారు.గ్రామ పరిశుభ్రతను కాపాడటంలో పారిశుధ్య సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ వారు నిరంతరం సేవలందిస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. అందువల్ల వారి ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ సందర్భంగా సిబ్బంది క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల సూచనలు పాటించాలని సూచించారు. స్వచ్ఛతా కార్యక్రమాలతో పాటు పారిశుధ్య కార్మికుల ఆరోగ్య సంరక్షణకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ శిబిరం నిర్వహించినట్లు తెలిపారు.ఏఎన్ఎంలు శాంతికుమారి, బండారి వెంకటలక్ష్మి సిబ్బందికి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి అవసరమైన ఆరోగ్య సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు, పంచాయతీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు. ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వైద్య పరీక్షలు నిర్వహించడం పట్ల పారిశుధ్య సిబ్బంది సంతోషం వ్యక్తం చేసి సర్పంచ్, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శికి కృతజ్ఞతలు తెలిపారు.

## హాస్టల్ ప్రాంగణంలో కలుపు మొక్కల తొలగింపు

**విద్యార్థుల ఇబ్బందులకు స్పందించిన కాంగ్రెస్ నాయకులు చిన్నంశెట్టి యుగంధర్.**




**చర్చ :- అశ్వారావుపేట.**దమ్మపేట మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల రెసిడెన్షియల్ హాస్టల్ ప్రాంగణంలో గడ్డి, కలుపు మొక్కలు అధికంగా పెరగడంతో విషపూరిత జంతువులు సంచరిస్తున్నాయని విద్యార్థులు, బోధనా సిబ్బంది కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిన్నంశెట్టి యుగంధర్ దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థుల సమస్యను తెలుసుకున్న ఆయన స్పందించి, సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం బుధవారం ఉదయం హాస్టల్ ప్రాంగణాన్ని సందర్శించిన చిన్నంశెట్టి యుగంధర్ కలుపు మొక్కలను తొలగించేందుకు కలుపు మందు పిచికారీ చేయించారు. విద్యార్థుల భద్రతకు సంబంధించిన సమస్యను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడంపై హాస్టల్ విద్యార్థులు, ప్రిన్సిపాల్, బోధన, బోధనేతర సిబ్బంది ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మందలపల్లి గ్రామ సర్పంచ్ గుజ్జుల శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్, బోధన, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి--ఖమ్మం మధ్య ప్రయాణికులకు ఆర్టీసీ సౌకర్యాల విస్తరణ

**ప్రతి ఎనిమిది నిమిషాలకు ఒక బస్సు.. డీలక్స్‌లో తగ్గిన చార్జీ**

**సత్తుపల్లి ఆర్సి / సెప్టెంబర్ 30( నేటి చర్చ న్యూస్):**ప్రయాణికుల సౌకర్యార్థం సత్తుపల్లి డిపో పరిధిలో పలు కొత్త బస్సు సర్వీసులను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ తెలిపారు. బుధవారం నుంచి సత్తుపల్లి--ఖమ్మం మార్గంలో నడిచే డీలక్స్ బస్సుల్లో ఎక్స్‌ప్రెస్ చార్జీ చెల్లించి ప్రయాణించే అవకాశం కల్పించినట్లు వెల్లడించారు.సత్తుపల్లి నుంచి ఖమ్మానికి ప్రతి ఎనిమిది నిమిషాలకు ఒక బస్సు నడిచే విధంగా ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ఈ మార్గంలో మొత్తం 99 ట్రిప్పులునడుస్తున్నాయని, ప్రయాణికులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇప్పటివరకు సత్తుపల్లి--ఖమ్మం డీలక్స్ బస్సు చార్జీ రూ.130 ఉండగా, బుధవారం



నుంచి రూ.120గా నిర్ణయించినట్లు వివరించారు. ఈ మార్గంలో మొత్తం పది డీలక్స్ బస్సులు నడుస్తున్నాయని తెలిపారు.అదేవిధంగా సత్తుపల్లి--విజయవాడ మార్గంలో ప్రతి 20 నిమిషాలకు ఒక బస్సు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. సత్తుపల్లి--అశ్వారావుపేట మార్గంలో ప్రస్తుతం ఉన్న సర్వీసులకు అదనంగా ఆరు ట్రిప్పులు ఏర్పాటు చేశామన్నారు. సత్తుపల్లి--అంకంపాలెం మార్గంలో విద్యార్థులు, ప్రయాణికుల సౌకర్యార్థం సాయంత్రం ఆరు గంటలకు అదనంగా ఒక ట్రిప్పు నడుపుతున్నట్లు పేర్కొన్నారు.సత్తుపల్లి నుంచి ఏలూరుకు అదనంగా రెండు సర్వీసులు నడుపుతున్నట్లు తెలిపారు. సత్తుపల్లి, అంకంపాలెం, ములకలపల్లి, పొగళ్లపల్లి, బూర్గంపాడు మీదుగా భద్రాచలానికి నూతనంగా పల్లె వెలుగు బస్సు సర్వీసును ప్రారంభించినట్లు వెల్లడించారు. అలాగే సత్తుపల్లి నుంచి లంకపల్లి, నీలాద్రి మీదుగా కొత్తగూడెంకు కొత్త సర్వీసును ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని బస్సు సర్వీసులను పెంచుతున్నామని, ప్రజలు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ జి.రజిత పాల్గొన్నారు.

# సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి

**ఎన్నికల సంఘం స్వతంత్రతను కాపాడాలంటూ సీపీఎం నిరసన ర్యాలీ**

**సత్తుపల్లి ఆర్సి / సెప్టెంబర్ 30 ( నేటి చర్చ న్యూస్):**కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం సత్తుపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని పాత సెంటర్‌లో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఎన్నికల సంఘం స్వతంత్రత, పారదర్శకతపై ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపైనే ఉందని సీపీఎం నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా సీపీఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యుడు మొరంపూడిపాండురంగారావు మాట్లాడుతూ.. ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు పూర్తి విశ్వాసం కలిగేలా ఎన్నికల సంఘం స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సి ఉందన్నారు.




అయితే ఎన్నికల సంఘం నిర్ణయాలపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు.జ్ఞానేష్ కుమార్ బీజేపీకి అనుకూలంగావ్యవహరిస్తున్నారనే ఆరోపణలు రాజకీయ వర్గాల నుంచి వస్తున్న నేపథ్యంలో ఆయన పదవిలో కొనసాగడం సరికాదని వారు అన్నారు. ఎన్నికల సంఘం అన్ని రాజకీయ పార్టీల పట్ల సమాన దూరం పాటిస్తూ, పారదర్శకంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.

ఓటర్ల జాబితాల సవరణ, ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియకు సంబంధించి వ్యక్తమవుతున్న అభ్యంతరాలు, వివాదాలపై సమగ్ర సమీక్ష నిర్వహించి ఓటర్ల హక్కులను పరిరక్షించాలని కోరారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజలకు విశ్వాసం కలిగేలా ఎన్నికల సంఘం తన నిర్ణయాలు, చర్యలను పారదర్శకంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు.

"ఎన్నికల వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని కాపాడాలి..

ఎన్నికల సంఘం స్వతంత్రతను పరిరక్షించాలి.. జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి" అంటూ సీపీఎం నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు, పార్టీ నాయకులు రావుల రాజబాబు, శీలం కరుణ, చావా రమేష్, చప్పిడి భాస్కర్, ఎస్కే వలి, సైదా, ఎస్కే భాష, వెంకటేశ్వరరావు, జిలాని, రఫీ, నబీ తదితరులు పాల్గొన్నారు.

# వీబీజీ రామ్‌జీ పథకాన్ని రద్దు చేయాలి..

**బీకేఎంయూ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి దండు ఆదినారాయణ**

**సత్తుపల్లి ఆర్ సి / సెప్టెంబర్ 30( నేటి చర్చ న్యూస్):**మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పరిరక్షించేందుకు వ్యవసాయ కార్మికులు, పేదలు ఐక్యంగా ఉద్యమించాలని బీకేఎంయూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి దండు ఆదినారాయణ పిలుపునిచ్చారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే చర్యలకు వ్యతిరేకంగా అక్టోబర్ 20న సత్తుపల్లి నియోజకవర్గ స్థాయి సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు.సత్తుపల్లి మండల కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. వామపక్ష పార్టీల సహకారంతో యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన మహాత్మా గాంధీ



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై దేశవ్యాప్తంగా కోట్లాది మంది వ్యవసాయ కూలీలు, పేదలు ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. అలాంటి పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు.కొత్త చట్టం తీసుకొచ్చి ఉపాధి హామీ పథకానికి నిధుల్లో కోత విధించడం ద్వారా పేదలకు ఉపాధి అవకాశాలను దూరం చేసే ప్రయత్నాలుజరుగుతున్నాయని విమర్శించారు. ఉపాధి హామీ పథకంలో రెండుసార్లు ఫొటో తీసే విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 200 రోజుల పని కల్పించి, రోజువారీ కూలి రూ.600 చెల్లించాలని కోరారు.ఉపాధి హామీ పథకాన్ని రక్షించేందుకు వ్యవసాయ కార్మికులు, ఉపాధి కూలీలు, పేదలు పెద్ద సంఖ్యలో ఏకమై పోరాటాల్లో పాల్గొనాలని దండు ఆదినారాయణ పిలుపునిచ్చారు. అక్టోబర్ 20న నిర్వహించే సత్తుపల్లి నియోజకవర్గ స్థాయి సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

# ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డు

**కల్లూరు మండలంలో లబ్ధిదారులకు కార్డులు అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి**

**సత్తుపల్లి ఆర్ సి / సెప్టెంబర్ 30 ( నేటి చర్చ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న నూతన స్మార్ట్ రేషన్ కార్డులను సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి బుధవారం కల్లూరు మండలంలోని వివిధ గ్రామాల్లో లబ్ధిదారులకు అందజేశారు. చిన్న కోరుకొండి, పెద్ద కోరుకొండి, చెన్నూరు, ఎర్రబోయినపల్లి గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆమె పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి గ్రామాల్లో ప్రజలను కలుసుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. నూతన స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు మరింత సులభంగా అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలతో గ్రామాల్లో, ముఖ్యంగా మహిళల్లో సంతోషకర వాతావరణం నెలకొందని



పేర్కొన్నారు.ప్రజలతరఫునముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటిశ్రీనివాసరెడ్డిలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైనప్రతికుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమాల్లో కల్లూరు మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ



ప్రభాకర్ చౌదరి, తహసీల్దార్, ఎంపీడీవో, చిన్న కోరుకొండి సర్పంచ్ బుదేటి గీతా నారపురెడ్డి, పెద్ద కోరుకొండి సర్పంచ్ దేవవరపు నాగమణి సత్యంబాబు, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అర్జున్‌రావు, ఉప సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, సోషల్ మీడియా ప్రతినిధులు, ప్రజలు, లబ్ధిదారులు, మహిళలు పాల్గొన్నారు.

## ఆదివాసీ హక్కుల పరిరక్షణే లక్ష్యం

**దమ్మపేట మండల ఆదివాసీ సంక్షేమ పరిషత్ నూతన కమిటీ ఎన్నిక**



**చర్చ :- దమ్మపేట**ఆదివాసీ హక్కులు, చట్టాలు, ప్రభుత్వ జీవోల పరిరక్షణ కోసం నిరంతరం ప్రజాఉద్యమాలు నిర్వహిస్తామని ఆదివాసీ సంక్షేమ పరిషత్ నూతన మండల అధ్యక్షుడు కొర్సా వీధరాజు తెలిపారు. దమ్మపేట మండల ఆదివాసీ సంక్షేమ పరిషత్ నూతన మండల కమిటీ ఎన్నికను రాష్ట్రకోశాధికారి కొర్సావెంకటేష్ దొర ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడిగా కొర్సా వీధరాజు, ప్రధాన కార్యదర్శిగా పెనుబల్లి రమేష్, కోశాధికారిగా చాప నాగరాజు, ప్రచార కార్యదర్శిగా గుండి నాగరాజు ఎన్నికయ్యారు. గౌరవాధ్యక్షులుగా ఊకే రాంబాబు, కల్లూరి రాజేష్, మహిళా కార్యదర్శులుగా తాటి రాధ, కుంజా ప్రేమకుమారి ఎన్నికయ్యారు. వీరితో పాటు 16 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం నూతన మండల అధ్యక్షుడు కొర్సా వీధరాజు మాట్లాడుతూ.. ఆదివాసీల హక్కులు, చట్టాలు, జీవోలను పరిరక్షించేందుకు సంఘం ఆధ్వర్యంలో నిరంతరం ప్రజా ఉద్యమాలు చేపడతామని తెలిపారు. ఆదివాసీ సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తూ, వారి హక్కుల పరిరక్షణకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఆదివాసీ సమాజాన్ని ఐక్యం చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ సీనియర్ నాయకులు కురసం చిన్నరాజు, తాటి చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం




## మైనర్ల డిజిటల్ భద్రతకు చట్టరక్షణ

మన దైనందిన జీవితంలో సామాజిక మాధ్యమాలు విడదీయలేని భాగంగా మారాయి. సమాచారాన్ని తెలుసుకోవడం, భావాలను వ్యక్తం చేయడం, ప్రపంచంతో అనుసంధానమవడం వంటి ఎన్నో ప్రయోజనాలు వీటి ద్వారా చేకూరుతున్నాయి. అయితే ఇదే వేదికలు బాలబాలికల పాలిట ప్రమాదకరంగా మారుతున్న సందర్భాలూ పెరుగుతున్నాయి. వయసుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటున్న డిజిటల్ ప్రపంచంలో పిల్లల భద్రత ప్రశ్నార్థకమవుతోంది. సైబర్ వేధింపులు, అసభ్యకరమైన కంటెంట్, ఆన్‌లైన్ మోసాలు, వ్యక్తిగత సమాచార దుర్వినియోగం, డిజిటల్ వ్యసనం వంటి సమస్యలు వారి శారీరక, మానసిక వికాసంపై ప్రభావం చూపుతున్నాయి. ఈ నేపథ్యంలో 18 ఏళ్లలోపు పిల్లలు సామాజిక మాధ్యమాల్లో ఖాతాలు తెరవడానికి తల్లిదండ్రుల సమ్మతిని తప్పనిసరి చేసే అంశాన్ని పరిశీలించాలని సుప్రీం కోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించడం ప్రాధాన్యం సంతరించుకుంది. మైనర్లు సామాజిక మాధ్యమాలను ఉపయోగించడం సమస్య కాదు. వారి వయసుకు తగిన అవగాహన, విచక్షణ, పరిణతితో సంబంధం లేకుండా ఎలాంటి నియంత్రణలూ లేని వాతావరణంలోకి ప్రవేశించడమే అసలు సమస్య. పిల్లలను ఆకట్టుకునేలా రూపొందించిన అల్గారిథమ్‌లు వారిని గంటల తరబడి తెరలకు అతుక్కుపోయేలా చేస్తున్నాయి.ఒక వీడియో చూసిన వెంటనే మరో వీడియోను, ఒక పోస్టు తర్వాత మరో పోస్టును చూపించే విధానం వారి సమయాన్ని హరిస్తోంది. చదువుపై ఏకాగ్రత తగ్గడం, నిద్రకు ఆటంకం కలగడం, శారీరక శ్రమ తగ్గడం వంటి పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇంతటితో సమస్యలు సమసిపోవడం లేదు. నకిలీ ఖాతాల ద్వారా పరిచయాలు పెంచుకొని పిల్లలను వలలో వేసుకోవడం, వ్యక్తిగత ఫొటోలు, వివరాలను సేకరించడం, వాటితో బెదిరింపులకు పాల్పడటం వంటి సైబర్ నేరాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. పిల్లలకు తెలియకుండానే వారి వ్యక్తిగత సమాచారం వాణిజ్య ప్రయోజనాలకు వినియోగమవుతోంది. అనుచితమైన దృశ్యాలు, హింసాత్మక కంటెంట్, తప్పుడు సమాచారం సైతం వారి దృష్టికి వస్తున్నాయి. ఒకసారి డిజిటల్ వేదికపైకి చేరిన వ్యక్తిగత సమాచారం పూర్తిగా తొలగిపోతుందన్న నమ్మకం లేదు. దాని దుర్వినియోగంవల్ల కలిగే నష్టాన్ని అర్థం చేసుకునే పరిణతి పిల్లలకు అన్ని సందర్భాల్లోనూ ఉండదు. భారతీయ ఒప్పందాల చట్టం ప్రకారం 18 ఏళ్లలోపు వ్యక్తులు స్వతంత్రంగా చట్టబద్ధమైన ఒప్పందాలు కుదుర్చుకోలేరు. కానీ ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్, స్నాప్‌చాట్, ఎక్స్ వంటి వేదికల్లో ఖాతా తెరిచే సమయంలో వినియోగ నిబంధనలకు అంగీకరించాల్సి ఉంటుంది. వయసును పుట్టిన తేదీ ఆధారంగా నిర్ధారిస్తున్నామని చెబుతున్నప్పటికీ, ఆ వివరాల నిజానిజాలను ధ్రువీకరించే వ్యవస్థలు ఎంత సమర్థంగా పనిచేస్తున్నాయన్నది ప్రశ్నార్థకమే. ఒప్పందం కుదుర్చుకునే చట్టపరమైన అర్హత లేని మైనర్లు డిజిటల్ వేదికల నిబంధనలకు అంగీకరిస్తున్నట్లు పరిగణించడం, ఆ ఒప్పందాల అమలుకు సంబంధించిన బాధ్యతలను నిర్ధారించడం వంటి అంశాలపై స్పష్టత అవసరం.ఈ వైరుధ్యాన్ని తొలగించకుండా పిల్లల డిజిటల్ భద్రతకు సంపూర్ణ రక్షణ కల్పించడం సాధ్యం కాదు. ఇప్పటికే డిజిటల్ వ్యక్తిగత సమాచార పరిరక్షణ చట్టం- 2023, సమాచార సాంకేతిక పరిజ్ఞాన చట్టం- 2000, ఐటి నిబంధనలు -2021 వంటి చట్టపరమైన వ్యవస్థలు అందుబాటులో ఉన్నాయి. పిల్లల వ్యక్తిగత సమాచారాన్ని ప్రాసెస్ చేయడానికి తల్లిదండ్రుల ధ్రువీకరించిన సమ్మతి పొందాల్సిన నిబంధనలూ ఉన్నాయి. అయినప్పటికీ, సామాజిక మాధ్యమాల్లో మైనర్లు ఖాతాలు తెరవడం, వయసును ధ్రువీకరించడం, తల్లిదండ్రుల సమ్మతిని నిర్ధారించడం, నిబంధనలను ఉల్లంఘించే సంస్థలపై చర్యలు తీసుకోవడం వంటి అంశాల్లో మరింత నిర్దిష్టమైన, సమర్థమైన అమలు వ్యవస్థ అవసరం. ఈ నేపథ్యంలో ఐటి నిబంధనలు- 2021లో తగిన సవరణలు తీసుకురావడంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాలి. ఖాతా ప్రారంభానికి ముందు వయసు నిర్ధారణ, తల్లిదండ్రులు లేదా సంరక్షకుల సమ్మతి ధ్రువీకరణ, పిల్లల వ్యక్తిగత సమాచారానికి రక్షణ, అనుచితమైన కంటెంట్ నియంత్రణ వంటి అంశాలకు చట్టబద్ధమైన ప్రాతిపదిక కల్పించాలి. అదే సమయంలో పిల్లల వ్యక్తిగత వివరాలను సేకరించే ప్రక్రియే వారి గోప్యతకు ముప్పుగా మారకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అయితే, తల్లిదండ్రుల సమ్మతిని తప్పనిసరి చేయడమే సమస్యలన్నింటికీ పరిష్కారం కాదు. వయసు నిర్ధారణలో లోపాలు, తప్పుడు వివరాలతో ఖాతాలు తెరవడం, తల్లిదండ్రులకు తెలియకుండా ఇతరుల ఖాతాలను ఉపయోగించడం వంటి అవకాశాలనూ పరిగణనలోకి తీసుకోవాలి. విద్య, సృజనాత్మకత, సమాచార సేకరణకు ఉపయోగపడే డిజిటల్ వనరులను పిల్లలకు పూర్తిగా దూరం చేయకుండా, వారి వయసుకు తగిన రీతిలో అందుబాటులో ఉంచే విధానాలనూ రూపొందించాలి. సాంకేతిక పరిజ్ఞానం వేగంగా మారుతున్న తరుణంలో చట్టాలు వెనుకబడిపోకూడదు. అలాగే, సుప్రీం కోర్టు లేవనెత్తిన అంశాన్ని ప్రభుత్వాలు మరో న్యాయపరమైన చర్చగా మాత్రమే చూడకుండా, బాలల హక్కుల పరిరక్షణకు అవసరమైన సంస్కరణలకు అవకాశంగా మలచుకోవాలి.

## డిఎస్పి భీమ్‌రెడ్డికి షాక్ ఇచ్చిన ఐటీ శాఖ

అక్రమాస్తుల కేసులో సస్పెండైన మాజీ డీఎస్పీ సంకిరెడ్డి భీమ్‌రెడ్డి వ్యవహారంలో దర్యాప్తు సంస్థలు దూకుడు పెంచాయి. అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) దర్యాప్తు కొనసాగుతుండగానే, తాజాగా ఆదాయపు పన్ను శాఖ (ఐటీ) కూడా రంగంలోకి దిగింది. భీమ్‌రెడ్డికి బినామీలుగా వ్యవహరించారని అనుమానిస్తున్న 8 మందిపై బినామీ ఆస్తుల నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేయడం సంచలనం సృష్టిస్తోంది. దేశంలోనే ఈ చట్టం కింద ఇలాంటి కేసులు నమోదు కావడం ఇదే తొలిసారి అని అధికారులు చెబుతున్నారు. దీంతో ఈ కేసులో దర్యాప్తు మరింత తీవ్రరూపం దాల్చింది. డీజీపీ కార్యాలయంలోని పోలీస్ కంప్యూటర్ సర్వీసెస్ విభాగంలో డీఎస్పీగా పనిచేస్తున్న సమయంలో భీమ్‌రెడ్డిపై ఏసీబీ కేసు నమోదు చేసింది.జూన్ 27న కేసు నమోదైన తర్వాత తెలంగాణ, కర్ణాటకలోని 16 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించింది. ఈ తనిఖీల్లో ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం సుమారు రూ.200 కోట్లకు పైగా విలువైన భూములు, ఇళ్లు, ప్లాట్లు, బ్యాంకు డిపాజిట్లను గుర్తించినట్లు ఏసీబీ వర్గాలు వెల్లడించాయి. ఈ భారీ ఆస్తుల గుర్తింపుతో కేసు తీవ్రత ఒక్కసారిగా పెరిగింది. ఏసీబీ

# మరోసారి బ్యాంకుల విలీనం?

ఇందిరాగాంధీ హయాంలో జరిగిన బ్యాంకుల జాతీయాకరణతో దేశంలో 28 ప్రభుత్వ రంగ బ్యాంకులు ఏర్పడిన విషయం తెలిసిందే. అయితే, ఇప్పటివరకు జరిగిన విలీనాల ప్రక్రియ అనంతరం దేశంలో మిగి లింది కేవలం 12 ప్రభుత్వ రంగ బ్యాంకులు మాత్రమే. 2019లో జరిగిన బ్యాంకుల విలీన ప్రక్రియ అనంతరం ఉద్యోగ సంఘాల ఒత్తిడి ఒకవైపు, వామపక్షాలతోసహా పలు రాజకీయ పార్టీల వ్యతిరేకత మరోవైపు కొనసాగాయి. అంతేకాకుండా, ముఖ్యంగా 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమికి గతంతో పోలిస్తే తక్కువ మెజారిటీ రావడంతో ప్రభుత్వ రంగ బ్యాంకుల విలీన ప్రక్రియ నెమ్మదించిందనే చెప్పవచ్చు.ప్రస్తుతం ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ వ్యవస్థలో ఎస్‌బిఐ, బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, కెనరా బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వంటి పెద్ద బ్యాంకులు ఉన్నాయి. అయితే, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, పంజాబ్ అండ్ సింధ్ బ్యాంకులను విలీనం




చేయకుండా కొనసాగించారు. కొన్ని సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వ విధానాలు ఎలా ఉంటున్నాయంటే, తాజాగా యుపిఐ చెల్లింపుల విధానంపై కేంద్ర నిర్ణయంతో గందరగోళ పరిస్థితులు ఏర్పడిన విషయం తెలిసిందే. గతంలో కేంద్రం ఎన్నోసార్లు యుపిఐ వినియోగ దారులపై ఎటువంటి చార్జీలు విధించబోమని ప్రకటనలు చేస్తూనే, చివరికి సామాన్యులపై యుపిఐ లావాదేవీలకు రుసుము వసూలు చేసే స్థాయికి దిగజారడం శోచనీయం.దేశంలో మరోసారి ప్రభుత్వ రంగ బ్యాంకుల విలీనాల వార్తలు తెరపైకి వచ్చాయి. సోషల్ మీడియాతో పాటు ఇతర వార్తా ప్రసార సాధనాల్లో ఈ అంశంపై ప్రచారం జరుగుతోంది. అయితే, ఇవన్నీ కేవలం వదంతులేనని, అటువంటి ఆలోచన తమ ప్రభుత్వానికి లేదని కేంద్ర ప్రభుత్వం తేలిగ్గా కొట్టిపారేసినా, దేశప్రజలు మాత్రం పూర్తిగా నమ్మే పరిస్థితిలో లేరు. భారతీయ బ్యాంకులు అంతర్జాతీయ పోటీకి దీటుగా నిలబడాలంటే ప్రభుత్వ రంగ బ్యాంకుల విలీనాలు ఎంతో అవసరమని నాటి మన్మోహన్ సింగ్ నాయకత్వంలోని యుపిఎ ప్రభుత్వం మొదలు, నేటి మోడీ నాయకత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం వరకు భావిస్తూనే వస్తున్నాయి. ఈ విధానం ఆర్థిక సంస్కరణల్లో ఒక భాగమైనప్పటికీ, గతంలోనే దీనిపై ఎంతో చర్చ జరిగింది.

# మోడీ, అమిత్ షా మధ్య పెరుగుతున్న దూరం!

నరేంద్ర మోడీ ప్రభుత్వంలో ఎటువంటి సంక్షోభం ఎదురైనా వెంటనే రంగంలో దిగి ప్రభుత్వాన్ని, పార్టీని ఆదుకోవడంలో, రాజకీయ ప్రత్యర్థులపై కేంద్ర దర్యాప్తు సంస్థలను ప్రయోగించి వారి విమర్శలను కట్టడి చేయడంలో ముందుండే హోం మంత్రి అమిత్ షా సుమారుగా 10నెలలుగా దాదాపు మౌనంగా ఉండటం రాజకీయ పరిశీలకులకు విస్మయం కలిగిస్తోంది. రెండు దశాబ్దాలకు పైగా గుజరాత్ నుండి జాతీయ రాజకీయాల వరకు ప్రధాని మోడీకి అత్యంత 'నమ్మిన బంటు' మాదిరిగా వ్యవహరిస్తూ, ఒక్కొక్క రాష్ట్రంలో బిజెపి ఎన్నికల యంత్రాంగాలను, ప్రచార తీరుతెన్నులను ఉధృతంగా రూపొందించడంలో కీలక పాత్ర వహిస్తూ వచ్చిన ఆయన ప్రాధాన్యత క్రమంగా తగ్గుతుందా? అనే అనుమానాలు పలువురికి కలుగుతున్నాయి. ముఖ్యంగా జులై 20న నీట్ పేపర్ లీక్‌కు నిరసనగా జంతర్ మంతర్ నుండి పార్లమెంట్ వరకు బొద్దింకలు జనతా పార్టీ నిర్వహించిన ప్రదర్శన హింసాయుతం కావడం, అందరి అంచనాలకు మించి విద్యార్థులు, యువకులు ఆ నిరసనలో పాల్గొనడం, నిరసనకారులు పోలీసుల లాఠీలను సైతం లెక్కచేయకుండా దాదాపు పార్లమెంట్ వరకు చేరుకోవడం, వారిని కట్టడి చేసేందుకు పోలీసులు అప్రదిష్టపాలైన పెల్లెట్ తుపాకీ గుండ్లను ఉపయోగించడం వంటి పరిణామాలు ప్రభుత్వ ప్రతిష్ఠను దిగజార్చాయి. అంతేకాకుండా, ఆ మరుసటి రోజు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ భద్రతా వలయాన్ని విస్మయపరిచే విధంగా నేరుగా ప్రధాని నివాసం వరకు చేరుకొని, బైఠాయించి మొదటిసారిగా ఓ కేంద్ర మంత్రితో రాజీనామా చేయించగలగడం తిరుగులేని నాయకుడిగా పేరొందిన నరేంద్ర మోడీ ప్రాబల్యంపై కోలుకోలేని విఘాతం కలిగించింది. పైగా, సిజెపి అధినేత అభిజిత్ దీప్కేకు ఢిల్లీ పోలీసులు విమానాశ్రయం వరకు వెళ్లి, తామే ఓ దరఖాస్తు తీసుకెళ్లి సంతకం చేయించి, జంతర్ మంతర్ వద్ద నిరసనకు అనుమతి అక్కడికక్కడే ఇచ్చారు.ఢిల్లీ పోలీసులు పెల్లెట్ తుపాకీ గుండ్లను ఉపయోగించలేదని మొదట్లో వాదించారు. బాధితులు ఫిర్యాదు చేసినా పోలీసులు ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేయలేదు. ఓ నెల రోజుల తర్వాత ఓ బాధితుడిని తీసుకొని స్వయంగా రాహుల్ గాంధీ ఓ పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్లి బైఠాయించడంతో ఎఫ్‌ఐఆర్ నమోదు చేయక తప్పలేదు. పైగా, తుపాకీ గుండ్ల దెబ్బలతో వచ్చిన వారికి చికిత్స చేశామని ఆసుపత్రి వర్గాలు



స్పష్టం చేయడంతో సుప్రీం కోర్టు జోక్యం చేసుకొని పోలీసుల అత్యుత్సాహం ఆరోపణలపై దర్యాప్తుకు ఆదేశించింది. ఢిల్లీ పోలీసు వ్యవస్థ కేంద్ర హోం మంత్రి ప్రత్యక్ష పర్యవేక్షణలో పనిచేస్తూ ఉండడంతో ఆయన వ్యవహారంతో తన ప్రభుత్వం తరచూ ఇబ్బందులకు గురవుతున్నట్లు ప్రధాని మోడీ ఈ మధ్య భావిస్తున్నారనే ప్రచారం జరుగుతుంది. అందుకనే కేంద్ర మంత్రివర్గంలో సీనియర్లు అందరికీ ఉద్వాసన పలకాలనే 'కామరాజ్ ప్లాన్' వెనుక అమిత్ షాను గుజరాత్ రాజకీయాలకు పరిమితం చేయాలనే ఎత్తుగడ ఉందనే ప్రచారం ఈ సందర్భంగా జరుగుతుంది. ఢిల్లీ పోలీసులపై వచ్చిన ఆరోపణలపై ఇప్పటివరకు అమిత్ షా నోరు మెదపలేదు. పార్లమెంట్ ముందుకు వచ్చి ఓ ప్రకటన చేయమని ప్రతిపక్షాలు ఎంతగా ఒత్తిడి చేసినా మౌనంగానే ఉన్నారు. అప్పటినుంచి మోడీ ప్రభుత్వం ఎన్నో ప్రతికూలతలు ఎదుర్కొంటున్నా ఆయన మాట్లాడటం లేదు. యుపిఐ సేవలపై చార్జీల అంశం నుండి తాజాగా ఎన్నికల ప్రధాన కమిషనర్‌పై విమర్శల వరకు మౌనమే ఆశ్రయిస్తున్నారు. గతంలో మాదిరిగా ముందుండి ప్రభుత్వాన్ని, పార్టీని కాపాడే ప్రయత్నం చేయడం లేదు. గత లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి గణనీయంగా సీట్లు కోల్పోవడానికి తాను సూచించిన వారిని పక్కనపెట్టి అభ్యర్థులుగా ఇతరులను ఎంపిక చేయడమే కారణం అంటూ పరోక్షంగా అమిత్ షాపై ఆదిత్యనాథ్ స్పష్టంగా ఆరోపణలు చేశారు. అందుకనే రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో ఆదిత్యనాథ్ నాయకత్వమే బిజెపికి దిక్కనే నిర్ణయానికి ఆర్‌ఎస్‌ఎస్ పెద్దలు కూడా రావడంతో అభ్యర్థుల ఎంపిక నుండి, ఎన్నికల ప్రచారం వరకు 'కేంద్ర పెద్దలు' జోక్యం చేసుకోవద్దని స్పష్టం చేశారని చెబుతున్నారు. ప్రతిరోజూ దేశంలోని రాజకీయ పరిణామాలపై కేంద్ర హోంమంత్రిత్వ శాఖనుండి ప్రధాని కార్యాలయానికి సంక్షిప్త సమాచారం పంపుతూ ఉండటం ఆనవాయితీగా కొనసాగుతున్నది. అయితే ఇటీవల జాతీయ భద్రతా సలహాదారుడు అజిత్ దోవల్ నియమించిన ఓ ఐబి అధికారి ద్వారా ఇప్పుడు అటువంటి సమాచారం వెడుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఏదిఏమైనా ప్రధాని మోడీతో ఏర్పర్చుకున్న సాన్నిహితత్వం కారణంగా అమిత్ షా పార్టీలో, ప్రభుత్వంలో కీలకమైన నేతగా ఎదిగారని అందరికీ తెలిసిందే. మోడీ అండలేకుండా అమిత్ షా దూరంగా జరిగి, సొంతంగా నాయకత్వ స్థాయికి ఎదిగే ప్రశ్నలు తలెత్తే అవకాశం లేదు. దశాబ్దాలుగా వారి మధ్య నెలకొన్న సంబంధాల దృష్ట్యా వారిద్దరూ అటువంటి తీవ్రమైన పరిస్థితులను ఆహ్వానిస్తారని కూడా చెప్పలేము. కారణాలు ఏమైనా అమిత్ షా గత పది వారాలుగా కొన్ని అధికార కార్యక్రమాలకే పరిమితం అవుతున్నారు. కర్ణాటకలో ఓ అధికార కార్యక్రమానికి హాజరుకావాల్సి ఉన్నప్పటికీ 'అనారోగ్యం' పేరుతో ఆయన హాజరు కావడం లేదని మరో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ప్రకటించారు. ఉమ్మడి పౌరస్మృతి చిరకాలంగా బిజెపి అజెండాలో ప్రముఖంగా ఉన్నప్పటికీ కేంద్రంలో పూర్తి మెజారిటీ ఉన్నప్పుడు కూడా ఎప్పుడూ అటువంటి బిల్లు తీసుకొచ్చే ప్రయత్నం జరగలేదు. కేవలం నాలుగు బిజెపి రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రమే అటువంటి బిల్లులు ఆమోదించగా, ఉత్తరాఖండ్‌లో మాత్రమే అమలు ప్రారంభమైంది. గుజరాత్, మధ్యప్రదేశ్, అసోం ప్రభుత్వాలు ఆమోదించిన బిల్లులు రాష్ట్రపతి ఆమోదం కోసం ఎదురు చూస్తున్నాయి. ఇప్పటికే ఎన్‌డిఎ మిత్రపక్షాలు అటువంటి బిల్లుల పట్ల తమ అభ్యంతరాలను బహిరంగపరిచాయి. అటువంటప్పుడు పార్టీ మూల సిద్ధాంతాలను ప్రస్తావించడం ద్వారా సైద్ధాంతికంగా బలమైన పునాదులు కలిగిన నేతగా చెప్పుకోవడం కోసం అమిత్ షా అటువంటి ప్రకటన చేశారా? అనే అనుమానం ఈ సందర్భంగా పలువురికి కలుగుతున్నది.

# ఎన్నికల సంఘంలో నియంత పోకడలు

భారతదేశం ప్రజాస్వామిక దేశం. ప్రజల చేత, ప్రజల కోసం ఎన్నుకోబడిన ప్రభుత్వాలు ఇక్కడ పాలన సాగిస్తాయి. ఈ ఎన్నికలను నిర్వహించే గురుతర బాధ్యత రాజ్యాంగ నిబంధన 324 ప్రకారం ఏర్పడిన భారత ఎన్నికల సంఘానిది. 1952లో మొదటి సార్వత్రిక ఎన్నికమొదలు నేటిదాకా స్వతంత్ర సంస్థగా ఎన్నికల నిర్వహణలో ఎన్నో ఆటుపోట్లు ఎదురైనా వాటన్నింటినీ అధిగమిస్తూ అతిపెద్ద ప్రజాస్వామికదేశంలో సమర్థవంతంగా ఎన్నికలను నిర్వహిస్తూ ప్రపంచ దేశాల ప్రశంసలను పొందిన చరిత్ర భారత ఎన్నికల సంఘానికి ఉన్నది. కేంద్ర ఎన్నికల సంఘం అంటే కేవలం ఎన్నికల నిర్వహణ సంస్థ కాదు. ప్రజల్లో ప్రజాస్వామ్యంపట్ల గౌరవం, విశ్వాసం ఏర్పరిచే రాజ్యాంగ వ్యవస్థ. కానీ మునుపెన్నడు లేని విధంగా ఈ మధ్యకాలంలో ఎన్నికల సంఘాన్ని వివాదాలు చుట్టుముడుతున్నాయి.ఇద్దరు ఎన్నికల కమిషనర్ల అభిప్రాయాలను తుంగలో తొక్కుతూ ప్రధాన ఎన్నికల అధికారి తీసుకున్న ఏకపక్ష నిర్ణయాలు పారదర్శక ఎన్నికల నిర్వహణలో 'సర్' వంటి ప్రక్రియలో ఎన్నికల సంఘం చిత్తశుద్ధిపై అనుమానాలు రేకెత్తించాయి. ముఖ్యంగా సర్ నిబంధనల కింద కొత్త ఓటర్లను చేర్చడం, ఓటర్ల పేర్లు తొలగింపు సహా ఇతర చర్యలపై




ఎన్నికల కమిషనర్లు సుఖ్ బీర్‌సింగ్ సంధు, వివేక్ జోషిలకు సమాచారం ఇవ్వకపోవడం, కొత్త ఓటర్ల నమోదు ఫామ్ -6 లో మార్పులు చేయడం చట్టవిరుద్ధం, డేటాబేస్ కేంద్రీకరణపై ఆందోళన, సాఫ్ట్‌వేర్ నిర్వహణపై పలు సందేహాలు, ఇతర ప్రధాన అంశాలపై ఈ ఇద్దరూ అభ్యంతరాలు వ్యక్తం చేయడం ఎన్నికల ప్రధాన కమిషనర్ పక్షపాత వైఖరిని ప్రశ్నిస్తుంది.ఇదే అంశంపై ఒక జాతీయ మీడియా సంస్థ సాక్ష్యాలతో కూడిన వరుస కథనాలను ప్రజల్లోకి తీసుకువచ్చింది. ఇప్పుడు అవన్నీ కలిసి కేంద్ర ఎన్నికల సంఘాన్ని వివాదాస్పదం చేస్తున్నాయి. ఆందోళనకు గురిచేస్తున్న విషయం ఏమిటంటే ప్రస్తుతం భారత ఎన్నికల కమిషన్‌ను రాష్ట్రపతి నియమిస్తున్నప్పటికీ, నియమించే ప్రక్రియ మాత్రం సరైనదికాదు. 2023కు ముందు ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇద్దరు కమిషనర్లను ఎంపికచేసే కమిటీలో చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా, ప్రధాన మంత్రి, లోక్‌సభ ప్రతిపక్ష నేత సభ్యులుగా ఉండేవారు. కానీ బిజెపి కేంద్ర ప్రభుత్వం ఈ విధానానికి పాతరవేస్తూ, రాజ్యాంగ నిబంధనలు ఆసరాగా చేసుకుని రాజ్యాంగ వ్యవస్థను పూర్తిగా రాజకీయం చేస్తూ ఎంపిక కమిటీలోని ముగ్గురు సభ్యుల్లో భాగమైన చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియాను తొలగించి ప్రధాని చేత నామినేట్ చేయబడే కేంద్ర మంత్రిని కమిటీలో చేర్చి అధికార బలంతో తమకుతామే వీటో అధికారాన్ని ఇచ్చుకుంది. ప్రధాన ఎన్నికల కమిషనరు, ఎన్నికల కమిషనర్లనునియమించే ప్రక్రియలో 2023 చట్టం ద్వారా తీసుకువచ్చిన మార్పులపై సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ దీపాంకర్ బ్యాటింగ్ చేసే జట్టే ఎంపైర్‌ను ఎంపిక చేసినట్టు ఉంది అన్న వ్యాఖ్యలు ఈ చట్టం ఎంత లోపభూయిష్టంగా ఉన్నదో స్పష్టీకరించాయి.

# రైతులకు ఏఐ అండ.. 'భారత్ విస్తార్' యాప్




**రంగారెడ్డి:** జిల్లాలో మొత్తం 27మండలాల్లో రైతులు పలు రకాల పంటలను సాగుచేస్తారు. జిల్లాలో ఈ వానాకాలంలో ఐదు లక్షల ఎకరాల్లో పలు రకాల పంటలు సాగు చేస్తారని వ్యవసాయ శాఖ అంచనా వేయగా ఇప్పటివరకు 3.61 లక్షల ఎకరాల్లోనే పంటలు సాగవుతున్నాయి. వీటిలో 1.37లక్షల ఎకరాల్లో వరి, 1.61 ఎకరాల్లో పత్తి, కూరగాయలు, ఉద్యానవన, తదితర పంటలను సాగు చేశారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులకు యాప్‌ల ద్వారా వాతావరణ పరిస్థితులు, పం ల సాగు, మార్కెటింగ్‌కు సంబంధించిన అన్ని అంశాలను వెల్లడించేందుకు ప్రభుత్వాలు సిద్ధమయ్యాయి. పంపుసెట్లు, నిఘా నేత్రాల నిర్వహణ, ఎరువులు, విత్తనాల కొనుగోలు, ఇతర అవసరాలకు రైతులు సెల్‌ఫోన్‌ను వినియోగిస్తున్నారు. ప్రస్తుతం విస్తార్ యాప్‌తో రైతన్నలు సెల్‌ఫోన్‌ను మరింత ఉపయోగకరంగా తీర్చిదిద్దుకునే అవకాశం కలిగింది. ప్రాంతీయ భాషలో యాప్ సేవలు లభ్యమవుతుండటం వారికి మరింత అనుకూలంగా మారింది. యాప్ సేవలు ఇలా.రైతన్న తన పంట పొలంలో నిలబడి పంటకు ఆశించిన చీడపీడ, తెగులుకు సంబంధించిన ఫొటో తీసి పంపిన వెంటనే ఆ రోగమేమిటి, ఏ మందు వాడాలి, ఎంత మోతాదులో వాడాలి? తదితర వివరాలు క్షణాల్లో అందిస్తుంది. రైతు తాను సాగు చేయాలనుకున్న పంట వివరాలు అందిస్తే మేలైన విత్తనాలు ఎక్కడ లభిస్తాయి, ఎంత విత్తనం అవసరం అనే వివరాలు అందిస్తుంది. ఏ పంట అయినా చేతికందిన తర్వాత మార్కెట్లో అమ్మితే లాభాలు వస్తాయో తెలుపుతుంది. ఓ.ఓ.ఓ. యజూస్త్రవే కాలంలో ఏ పంట సాగు చేయాలో వాతావరణ పరిస్థితులను అంచనావేసి చెబుతుంది. ఈదురుగాలులు, భారీ వర్షాలు, వడగండ్లు తదితర వాతావరణ సూచనలందించి పంటనష్టం కాకుండా కాపాడుతుంది. సారవంతమైన నేలలు ఉన్న జిల్లాలో ప్రధానంగా వరి, పత్తి, మొక్కజొన్న పంటలతోపాటు ఇతర వాణిజ్య పంటలు సాగు చేస్తున్న రైతులు ఈ యాప్‌ను వినియోగిస్తే అధిక ప్రయోజనం పొందే అవకాశం ఉంటుందని వ్యవసాయవినియోగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రైతులకు యాప్‌లతో స్మార్ట్‌గా వ్యవసాయం చేసుకునే వీలు కల్పిస్తున్నాయి. పంటలు సాగుపై ఏఐ, ఇంటర్నెట్, ఆప్ థింగ్స్, డ్రోన్ రోబోటిక్స్‌పై ఇప్పటికే రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తలు అవగాహన కల్పిస్తున్నారు. ఎరువుల నియంత్రణతో పాటు అవసరం మేరకు ఎరువులు అందేలా కేంద్ర ప్రభుత్వం ఎఫ్ఎ?ఫఎ?స(ఫ్రేం వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్)పేరుతో యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. వాతావరణం, వర్ష సూచన తేమ, ఎండ, తుఫాన్ తదితర సమాచారం తెలుసుకునేందుకు వీలుగా మౌసం, మేఘదూత్ యాప్‌లు పని చేస్తున్నాయి. జాతీయ చీడపీడల నిఘా వ్యవస్థ ద్వారా నేషనల్ పెస్ట్ సర్వేలైన్స్ సిస్టం పేరిట మొబైల్‌యాప్ ను అందుబాటులోకి తెచ్చింది. కృషి విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ పరిశోధన స్థానం ఆధ్వర్యంలో రైతులకు సాగు సలహాలు అందేలా కేవీకే శాస్త్రవేత్తలు అన్నపూర్ణ కృషి ప్రసార్ యోజన కింద పేర్లు నమోదు చేసుకున్న రైతుల సెల్‌ఫోన్లకు సమాచారం చేరవేస్తున్నారు. వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు రైతులకు వాయిస్ మేసేజ్‌లు చేరవేస్తారు. సేంద్రియ రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం టీజీ ఆర్గానిక్స్ పేరిట యాప్ ప్రవేశపెట్టింది. కిసాన్ సంచార్, గ్రామ ఫోన్ అనే యాప్‌ల ద్వారా పంటల సంరక్షణ, దిగుబడికి సంబంధించిన సలహాలు సూచనలు పొందవచ్చు.

# యూరియా యాప్‌తో ఇక్కట్లు



**లక్షెట్టిపేట(మంచిర్యాల):** ఆన్‌లైన్‌లో యూరియా బుకింగ్‌తో రైతులకు ఇక్కట్లు తప్పడం లేదు. వ్యవసాయానికి సంబంధించి ప్రస్తుతం అన్ని ఆన్‌లైన్ యాప్‌లతో కొనుగోలు చేసే పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం ప్రస్తుతం యూరియాతో పాటు డీఏపీ, పొ టాస్, 20.20అన్ని కూడా ఆన్‌లైన్ చేసుకోవాలని ఎక్కడ స్టాక్ ఉంటే అక్కడ నుంచి తెచ్చుకోవాలన్న నిబంధనలు పెట్టడంతో రైతులు నానా తంటాలు పడుతున్నారు. కొంత మంది రైతులకు యాప్‌లపై అవగాహన కూడా లేకపోవడం ఒకెత్తయితే మరికొంత మందికి అసలు స్మార్ట్ ఫోన్లుకూడా లేకపోవడం మరో సమస్య. చేసేది లేక చాలా మంది తమ బంధువులు, తెలిసిన వాళ్లతో బుక్ చేసుకోవాల్సిన పరిస్థితి.ప్రభుత్వం రైతులకు అందించే యూరియా, డీఏపీ, పొటాస్, 20.20 సాగుకోసం రైతులు పొందాలంటే యా ప్‌లో బుక్ చేసుకోవాలి. అది బుక్ చేసుకోవాలంటే ముందుగా స్మార్ట్ ఫోన్ కలిగి ఉండాలి. అంతే కాకుండా ఆధా ర్ కార్డుతో అనుసంధానం అయిన ఫోన్‌నంబర్ కలిగి ఉండాలి. దీంతో పాటు రైతుకు సంభందించిన పట్టాదారు పాసు పుస్తకం సైతం ఫోన్ నంబర్‌కు లింక్ ఉండి పూర్తి వివరాలను యాప్‌లో పొందుపర్చాలి. ఆతర్వాత సంబంధిత యాప్‌లో అడిగిన విధంగా బుక్ చేసు కో వాలి. ఇలా రైతులు బుక్ చేసుకోవాలంటే సుమారు 20 నుంచి30నిమిషాలు మొబైల్‌లో బుక్ చేసుకుంటేనే రైతులకు కావాల్సిన సరుకులు పొందగలుగుతారు.ఎకరాకు ఒక బస్తా చొప్పున రైతులు అష్టకష్టాలు పడి ఇతరుల సాయం కోరి బుక్ చేసుకున్న సరుకు ఇదే మండలంలో ఉండా లేక పక్క మండలంలో ఉన్న ఫర్టి లైజర్ దుకాణాల్లో ఉందా రైతులకు మెజెజ్ రావడంతో రైతులు ఆటోలోనే ఇతర వాహనాల్లోనో అక్కడికి వెళ్లి సరుకులు కొనుక్కోవాల్సి వస్తుంది. రైతులు అలా దూర ప్రాంతాలకు వెళ్లి తెచ్చుకోవడం వల్ల రైతులపై రవాణా భారం కూడా పడటంతో పాటు రైతుల సమయం చాలా వృథా అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నాకు చదువు రాదు. సెల్ ఫోన్ వాడుడు రాదు. నాకున్న పొలంలో నేను సాగు చేసుకుంటున్న. నాకు ఇప్పుడు యూరియా కావాలంటే బుక్ చేసుకోవాలని అంటున్నారు. యూరియా దొరకకుంటే వ్యవసాయం ముందుకు పోదు. మాలాంటి వారి పరిస్థితి ఏంటి. మునిపటి లెక్కడి వెళ్లి యూరియ ఎరువులు దొరికేట్లు చేసి నాలాంటి రైతులను ఆదుకొండి సారు.

# CEIR తో పోగొట్టుకున్న మొబైల్ రికవరీ.. బాధితుడికి అప్పగించిన పోలీసులు




**చర్చ :- అశ్వారావుపేట.**సాంకేతిక పరిజ్ఞానంతో ఫోన్ గుర్తింపు. అశ్వారావుపేట పోలీసుల సేవలు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (CEIR) పోర్టల్ సహాయంతో రికవరీ చేసి బాధితుడికి అశ్వారావుపేట పోలీసులు బుధవారం అప్పగించారు. ఈ నెల 23వ తేదీన అనంతారం గ్రామానికి చెందిన భూక్యా సామెలు తన మొబైల్ ఫోన్ పోగొట్టుకోవడంతో పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు వెంటనే CEIR పోర్టల్‌లో నమోదు చేసి సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో మొబైల్ ఫోన్ ఆచూకీని గుర్తించారు.పోలీసుల నిరంతర పర్యవేక్షణతో ఫోన్‌ను రికవరీ చేసి బాధితుడికి తిరిగి అందజేశారు. తన మొబైల్‌ను తిరిగి పొందిన భూక్యా సామెలు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై యయాతి రాజు మాట్లాడుతూ, మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి జజు×= పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. సకాలంలో ఫిర్యాదు చేస్తే పోగొట్టుకున్న లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను గుర్తించి తిరిగి అప్పగించే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు.

# కుటుంబ కలహాలతో మనస్తాపం కలుపు మందు తాగి వ్యక్తి మృతి

**చర్చ :- అశ్వారావుపేట.**కుటుంబ కలహాలతో మనస్తాపం చెందిన ఓ వ్యక్తి కలుపు మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అశ్వారావుపేట మండలం బచ్చువారిగూడెం గ్రామపంచాయతీ రేగడిగుంపు గ్రామానికి చెందిన మడివి నంద (35), కోయ సామాజిక వర్గానికి చెందిన కూలీ. ఈ నెల 28న గ్రామంలో కొత్తల పండుగ జరుగుతుండగా నంద ఇంటి వద్దే ఉండి మద్యం సేవించినట్లు తెలిపారు.అనంతరం మేకలు, గొడ్లను కాయడానికి వెళ్లకుండా ఇంటి వద్దే ఉండటంతో, కూలీ పనికి వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చిన భార్య మడివి లక్కీ అతడిని మందలించింది.దీంతో మనస్తాపానికి గురైన నంద క్షణికావేశంలో గుర్తుతెలియని కలుపు మందు తాగినట్లు తెలిపారు. స్థానికులు అతడిని ఆసుపత్రికి తరలించగా, మెరుగైన చికిత్స కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.
మృతుడికి భార్యతో పాటు ఎనిమిదేళ్ల కుమారుడు ఉన్నాడు. భార్య మడివి లక్కీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గాంధీ జయంతి: అక్టోబర్ 2న హైదరాబాద్‌లో మాంసం దుకాణాలు బంద్

**హైదరాబాద్:**మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని 2026 అక్టోబర్ 2న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలోని అన్ని మాంసం విక్రయశాలలు, వధశాలలను మూసివేయాలని అధికారులు ఆదేశించారు. ఈ మేరకు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ ఆదేశాల ప్రకారం, జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న గొర్రెలు, మేకలు, పశువుల వధశాలలతో పాటు అన్ని రకాల రిటైల్ మాంసం, బీఫ్ దుకాణాలను అక్టోబర్ 2న పూర్తిగా మూసివేయాల్సి ఉంటుంది. జీహెచ్ఎంసీ చట్టం–1955లోని సెక్షన్ 533(బి) ప్రకారం, స్టాండింగ్ కమిటీ తీర్మానం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు స్పష్టం చేశారు.

# ఇంజినీరింగ్ కళాశాలల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశాలపై విజిలెన్స్ అధికారులు తనిఖీలు




**హైదరాబాద్:** జేఎన్‌టీయూ, ఓయూ పరిధుల్లోని అనుబంధ ఇంజినీరింగ్ కళాశాలల్లో విద్యా ప్రమాణాల తీరు ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశాలపై విజిలెన్స్ అధికారులు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ప్రతి కళాశాల విస్తీర్ణం, తరగతి గదుల పొడవు, వెడల్పులను లెక్కపెడుతున్నారు. బోధనా ప్రమాణాల తీరును బేరీజు వేసేందుకు జేఎన్‌టీయూలోని ఆచార్యుల సహకారం తీసుకుంటున్నారు. వారిని వెంటబెట్టుకుని తీసుకెళ్తున్నారు.ఆ రెండూ విశ్వవిద్యాలయాలే కాకుండా హైదరాబాద్‌తో పాటు రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలకు అధికారులు వెళ్లి ఎంపిక చేసుకున్న అంశాలపై యాజమాన్య ప్రతినిధులను లిఖితపూర్వక వివరాలను కోరుతున్నారు. విద్యార్థులు, ప్రొఫెసర్ల నిష్పత్తికి అనుగుణంగా అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఉన్నారా లేదా అన్న అంశాన్ని ప్రత్యేకంగా పరిశీలిస్తున్నారు. జేఎన్‌టీయూ, ఉస్మానియా వర్సిటీల అనుబంధ గుర్తింపు అఖిల భారత సాంకేతిక విద్యామండలి అనుమతులతో ప్రవేశపెట్టిన కోర్సుల వివరాలను తీసుకుంటున్నారు. వీరి తనిఖీల్లో రంగారెడ్డి జిల్లాలో 12, మేడ్చల్ జిల్లాలో 9 ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలల్లో లోపాలున్నాయని అధికారులు ప్రాథమిక సమాచారాన్ని సేకరించారు.ఫీజు ఖాతాల్లో జమ చేస్తున్నారా లేదాఫీజు రీయింబర్స్‌మెంట్‌కు అర్హులైన విద్యార్థుల వివరాలను విజిలెన్స్ అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు ఇంజినీరింగ్ కళాశాలలకు హాజరవుతున్న వివరాల రికార్డులను వారు తీసుకున్నారు. 3 ఏళ్ల క్రితం నుంచి ఇప్పటి వరకూ బీటెక్? పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బు వారి అకౌంట్లో జమచేస్తున్నారా? లేదా? అన్న అంశాలను పరిశీలిస్తున్నారు. ఎందుకంటే ఇంజినీరింగ్ పూర్తిచేసిన విద్యార్థులకు కొన్ని కళాశాలల యాజమాన్యాలు ఫీజు రీయింబర్స్‌మెంట్? బకాయిలను వారి నుంచి వసూలు చేసుకుని సర్టిఫికెట్లు ఇచ్చారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులు విడుదల చేశాక వాటిని విద్యార్థుల అకౌంట్లో జమచేయాలి.s విస్తీర్ణం సక్రమంగా ఉందా? లేదా? అని తెలుసుకునేందుకు టేప్‌లతో లెక్కలు తీసుకుంటున్నారు. రంగారెడ్డి జిల్లాల్లోని 2 ఇంజినీరింగ్ కళాశాల్లో సివిల్ ఇంజినీరింగ్ తరగతి గదులు ఇరుకుగా ఉన్నాయని అధికారులు గుర్తించారు. యూనివర్సిటీలో సెప్టెంబర్? 19న అధికారులు తనిఖీలు జరిపారు. ఈ తనిఖీల్లో విద్యార్థుల వాస్తవ సంఖ్య, కళాశాల రికార్డులు, ప్రవేశాల వివరాలు, స్కాలర్‌పిష్‌లకు సంబంధించిన డేటా అధికారులు పరిశీలించినట్లు సమాచారం.

# చర్లపల్లి జైలులో ప్రణయ్ కేసు దోషికి గుండెపోటు.. గాంధీ ఆస్పత్రిలో కన్నుమూత



**హైదరాబాద్ :**తెలుగు రాష్ట్రాల్లో పెను సంచలనం సృష్టించిన ప్రణయ్ పరువు హత్య కేసులో యావజ్జీవ కారాగార శిక్ష అనుభవిస్తున్న దోషి అబ్దుల్ బారి (50) గురువారం మృతి చెందాడు. హైదరాబాద్ లోని చర్లపల్లి కేంద్ర కారాగారంలో శిక్ష అనుభవిస్తున్న అతడికి మధ్యాహ్నం 3 గంటల సమయంలో గుండెపోటు రావడంతో జైలు సిబ్బంది వెంటనే సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బారి మరణించినట్లు అధికారులు ధ్రువీకరించారు. 2018 సెప్టెంబర్ 14న నల్గొండ జిల్లా మిర్యాలగూడలో పెరుమాళ్ల ప్రణయ్ కుమార్‌ని అత్యంత కిరాతకంగా హత్య చేసిన ఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపింది. తన కుమార్తె అమృతను కులాంతర వివాహం చేసుకున్నాడనే కక్షతో ఆమె తండ్రి, వ్యాపారవేత్త మారుతీరావు సుమారు రూ. కోటి సుపారీ ఇచ్చి ఈ హత్య చేయించినట్లు అభియోగాలు నమోదయ్యాయి. గర్భిణిగా ఉన్న భార్య అమృత కళ్లెదుటే జరిగిన ఈ దారుణ దాడికి సంబంధి, ంచిన దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో రికార్డయ్యాయి.ఈ కేసులో ప్రధాన నిందితుడైన మారుతీరావు 2020 మార్చిలో బెయిల్‌పై ఉన్న సమయంలో ఆత్మహత్య చేసుకున్నారు. సుదీర్ఘ విచారణ అనంతరం నల్గొండ ఎస్సీ/ఎస్టీ ప్రత్యేక కోర్టు.. హత్యకు పాల్పడిన సుభాష్ కుమార్ శర్మకు మరణశిక్ష విధించగా, కుట్రలో భాగస్వాములైన అస్గర్ అలీ, అబ్దుల్ బారి, మారుతీరావు సోదరుడు శ్రవణ్ కుమార్ సహా పలువురికి యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. ఈ కేసులో నాలుగో నిందితుడైన బారి పేరు గతంలో గుజరాత్ మాజీ హోంమంత్రి హరేన్ పాండ్య హత్య కేసులోనూ వినిపించడం గమనార్హం.

# త్వరలో మెల్‌బోర్న్‌కు వస్తా.. ఆస్ట్రేలియా మీట్ అండ్ గ్రీట్ వీడియో కాల్‌లో కేటీఆర్




**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియాలో బీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్సాహం వెల్లివిరిసింది. ఆస్ట్రేలియా పర్యటనకు విచ్చేసిన మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డితో బీఆర్ఎస్ ఆస్ట్రేలియా నాయకుడు కాసర్ల నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమానికి భారీ స్పందన లభించింది. మెల్‌బోర్న్‌లోని తెలంగాణ, తెలుగు ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న ప్రచారాన్ని ప్రజలు గుడ్డిగా నమ్మవద్దని సూచించారు. కాళేశ్వరం సహా గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన ప్రాజెక్టులు, కార్యక్రమాలపై వాస్తవాలను తెలుసుకున్న తర్వాతే స్పందించాలని ఆయన కోరారు.బీఆర్ఎస్ ఆస్ట్రేలియా నాయకుడు కాసర్ల నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ.. సోషల్ మీడియా, యూట్యూబ్, ఎలక్ట్రానిక్ మీడియాలో వచ్చే ప్రతీ వార్తను నిజమని నమ్మకుండా ఫ్యాక్ట్ చెకింగ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. 'ఏది నిజం? ఏది అబద్ధం?' అనే విషయాన్ని ప్రజలు స్వయంగా నిర్ధారించుకోవాలని కోరారు. రాజకీయ అంశాలపై వచ్చే ఫేక్ న్యూస్, నిరాధారమైన ప్రచారాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాల్సిందే.. భానుప్రకాశ్ రెడ్డి డిమాండ్

**ఢిల్లీ, సెప్టెంబర్ 30:** 70 ఏళ్లుగా కులాలు, ప్రాంతాలు, మతాల మధ్య చిచ్చుపెట్టిందే కాంగ్రెస్ అంటూ టీటీడీ బోర్డు మెంబర్ భానుప్రకాశ్ రెడ్డి ఆరోపణలు గుప్పించారు. ఈ రోజు(బుధవారం) మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్.. కొత్తగా దేవుళ్లలో పేద, ధనిక నిర్వచనం తీసుకొచ్చారని విమర్శించారు. ధనం మీద ధ్యాస ఉండే వారికి అదే కనిపిస్తుందన్నారు. ధనం కోసం పనిచేసేది కాంగ్రెస్ పార్టీ అని.. ధర్మం, దేశం కోసం పరితపించేది బీజేపీ అని వ్యాఖ్యానించారు.
ప్రధాని నరేంద్ర మోదీ ఏ రోజైనా 'హర హర మహాదేవ' అని అన్నాడా అని రేవంత్ అంటున్నారని.. ప్రధాని గెలిచింది సాక్షాత్తు ఈశ్వరుడు ఉన్న ప్రాంతం కాశీ నుంచేనని భానుప్రకాశ్ చెప్పుకొచ్చారు. 'ముఖ్యమంత్రికి మతిభ్రమించిందా' అని ప్రశ్నించారు. సీఎం కుర్చీని కాపాడుకోవడం కోసం సోనియా, రాహుల్ గాంధీ కళ్లలో ఆనందం కోసం రేవంత్ ఇలా మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు.



ఉద్దేశపూర్వకంగా హిందూ దేవుళ్లపై విద్వేష ప్రసంగాలు చేస్తున్న సీఎం.. క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు భానుప్రకాశ్.
'భగవంతుడు ఉండేదే లోక కళ్యాణం కోసం' అని చెప్పిన భానుప్రకాశ్.. కేరళం, ఢిల్లీలో రేవంత్ రెడ్డి ఇష్టానుసారంగా మాట్లాడారని మండిపడ్డారు. నోటికి వచ్చినట్టు మాట్లాడడం మంచిది కాదన్నారు. భవిష్యత్తులో ఇలాంటి మాటలు మాట్లాడితే ప్రజలే తరిమికొడతారని హెచ్చరించిన ఆయన.. విద్వేషాలు సృష్టించడం మానుకోవాలని హితవు పలికారు. ఎర్రకోటపై త్రివర్ణ పతాకన్ని ఎగురవేసేది ప్రధాని మోదీ, బీజేపీనే అని స్పష్టం చేశారు. బయటి దేశాలవారు

# ఒలింపిక్‌లో మెడల్ సాధించేలా ఏపీ క్రీడాకారులను ప్రోత్సహిస్తాం

**అమరావతి, సెప్టెంబర్ 30 :** క్రీడాకారుల సంక్షేమానికి తమ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. కెనడాలో జరిగిన కామన్వెల్త్ 75 కిలోల పవర్ లిఫ్టింగ్‌లో ఏపీ ఎక్సైజ్ కానిస్టేబుల్ చంద్రకళ రజత పతకం సాధించిన విషయం తెలిసిందే. (బుధవారం) చంద్రకళను మంత్రి కొల్లు రవీంద్ర సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. ఒలింపిక్ క్రీడల్లో ఏపీ నుంచి మెడల్స్ సాధించే విధంగా క్రీడాకారులకు సహకారమందిస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని యువత సద్వినియోగం చేసుకొని క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు. క్రీడల్లో రాణించిన వారికి ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పిస్తూ తమ ప్రభుత్వం అండగా నిలుస్తోందని చెప్పుకొచ్చారు. ఏపీ నుంచి ఒలింపిక్ మెడల్ సాధించేలా క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.వైసీపీ నేతలు క్రీడాకారుల జీవితాలతో ఆడుకుంటున్నారు..వైసీపీ అధినేత వైఎస్ జగన్



మోహన్ రెడ్డి హయాంలో మాత్రం మెగా డీఎస్సీలో ఉద్యోగాలు పొందిన వారిని అవహేళన చేస్తున్నారని మంత్రి ధ్వజమెత్తారు. జగన్ సహా వైసీపీ నేతలు క్రీడాకారుల జీవితాలతో ఆడుకుంటున్నారని ఆగ్రహించారు. గంజాయి బ్యాచ్‌తో క్రీడాకారులు, ఉపాధ్యాయులపై దాడులు చేశారని మండిపడ్డారు. జగన్ అరాచకాల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు.ఏషియన్ గేమ్స్ 2026లో భారత మహిళల కాంపౌండ్ ఆర్చరీ జట్టు స్వర్ణపతకం సాధించిందని ఏపీ శాప్ చైర్మన్ రవి నాయుడు తెలిపారు. ఫైనల్‌లో చైనాను 238--234తో ఓడించి భారత్ ఘన విజయం సాధించిందని వెల్లడించారు. జట్టులో భాగమైన ఆంధ్రప్రదేశ్ క్రీడాకారిణి వెన్నం జ్యోతి సురేఖకు ఇది ఏషియన్ గేమ్స్‌లో 4వ స్వర్ణ పతకమని కొనియాడారు. జ్యోతి సురేఖతో పాటు భారత మహిళల కాంపౌండ్ ఆర్చరీ జట్టులో భాగమైన చికితా తనపర్తి, ప్రతికా ప్రదీప్‌కు అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ ఆర్చరీ వేదికపై జ్యోతి సురేఖ తన ప్రతిభతో భారతదేశం, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారని ప్రశంసించారు. యువ క్రీడాకారులకు జ్యోతి సురేఖ స్ఫూర్తిదాయకమని శాప్ చైర్మన్ రవి నాయుడు పేర్కొన్నారు.

## వైసీపీ హయాంలో స్పోర్ట్స్ కోటా ఉద్యోగాలు.. విచారణకు జనసేన నేత డిమాండ్



**గుంటూరు జిల్లా, సెప్టెంబర్ 30:** వైసీపీ నేతలపై జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం తో మాట్లాడుతూ.. శాప్ కార్యాలయం వద్ద వైసీపీ పెద్దలు రణరంగం చేశారని విమర్శించారు. డీఎస్సీలో 372 పోస్ట్‌లను అమ్ముకున్నారంటూ కూటమి ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఉద్యోగాలు పొందిన వారే రోడ్లు మీదకి వచ్చి డీఎస్సీలో అక్రమాలు జరగలేదని చెప్తున్నారని తెలిపారు.గత వైసీపీ ప్రభుత్వంలో సచివాలయ ఉద్యోగాలు కల్పించారని.. అయితే ఆ పార్టీ కోసం పని చేసిన వారికి మాత్రమే అప్పుడు ఉద్యోగాలు ఇచ్చారని గాదె ఆరోపించారు. సచివాలయాల్లో 3677 ఉద్యోగాలు స్పోర్ట్స్ కోటాలో ఇచ్చారని.. ఆ ఉద్యోగాలకు సంబంధించిన సర్టిఫికెట్లు ఎక్కడున్నాయని ప్రశ్నించారు. గత వైసీపీ ప్రభుత్వంలో స్పోర్ట్స్ కోటాలో ఇచ్చిన ఉద్యోగాలపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపించాలని కోరారు. లేదంటే కోర్టు ద్వారా తేల్చుకుంటామని జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు.

## బ్యాంకుల సమ్మె ఎఫెక్ట్.. ఏపీలో మారిన పింఛన్ల పంపిణీ షెడ్యూల్




**అమరావతి:** ఏపీలో అక్టోబర్ నెలకు సంబంధించిన 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ సమయంలో స్వల్ప మార్పు చోటుచేసుకుంది. ప్రతి నెలా 1వ తేదీ ఉదయం ప్రారంభమయ్యే పింఛన్ల పంపిణీ, ఈసారి మాత్రం మధ్యాహ్నం నుంచి మొదలుకానుంది. ఈ మేరకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు.ఈ నెల చివరి వారంలో బ్యాంకులకు వరుస సెలవులు, సమ్మె ఉండటమే ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. సెప్టెంబర్ 26న బ్యాంకులకు సెలవు కాగా, 28, 29, 30 తేదీల్లో బ్యాంకు ఉద్యోగులు సమ్మెకు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో అక్టోబర్ 1వ తేదీ ఉదయం స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు బ్యాంకులకు వెళ్లి పింఛన్లకు అవసరమైన నగదును విత్‌డ్రా చేస్తారు. అనంతరం మధ్యాహ్నం నుంచి లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్ డబ్బులను పంపిణీ చేయనున్నారు.అక్టోబర్ నెలకు గాను రాష్ట్రవ్యాప్తంగా 61.80 లక్షల మంది పింఛన్ లబ్ధిదారుల కోసం ప్రభుత్వం ఇప్పటికే రూ.2,692 కోట్లను విడుదల చేసింది. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుగానే అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు.ఇదిలా ఉంటే.. జాతీయ సామాజిక సహాయ కార్యక్రమం (ఎన్ఎస్ఏపీ) కింద కేంద్రం ఇచ్చే నిధులను నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసే విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పైలట్ ప్రాజెక్టును తొలుత జిల్లా గజపతినగరం మండలంలో ప్రారంభించనున్నా రు. రాష్ట్రంలో మొత్తం 9.34 లక్షల మంది లబ్ధిదారులు ఈ పథకంతో అనుసంధానమై ఉన్నారు

## త్వరలో రెండో విడత నామినేటెడ్ పదవుల భర్తీ:

**తిరుపతి, సెప్టెంబర్ 30 ):** త్వరలో రెండో విడత నామినేటెడ్ పదవుల భర్తీ ఉంటుందని తెలుగుదేశం పార్టీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రకటించారు. ఏపీలో సీఎం చంద్రబాబు, దేశంలో ప్రధాని మోదీ సుపరిపాలన అందిస్తున్నారని వ్యాఖ్యానించారు. మోదీ సేవా కార్యక్రమాలను తెలియజేస్తూ నాలుగు రాష్ట్రాల్లో బైక్ యాత్ర కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈరోజు (బుధవారం) తిరుపతి అలిపిరి నుంచి సేవా సంకల్ప్ యాత్ర ప్రారంభమైంది. ఈ యాత్రను పల్లా శ్రీనివాసరావు ప్రారంభించారు. మోదీ ప్రజా సేవకు 25 ఏళ్లు పూర్తికావడంతో ఈ యాత్రను చేపట్టారు. 25మంది తెలుగుయువత, టీఎన్ఎస్ఎఫ్ నేతలు బైక్ యాత్రలో పాల్గొంటున్నారు. 8రోజుల పాటు ఈ యాత్ర కొనసాగుతుంది. శ్రీవారి ఆశీస్సులను కోరుకుని యాత్ర ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ మీదుగా యాత్ర సాగుతుంది. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడారు.ప్రజాక్షేత్రంలో వైసీపీకి తగిన రీతిలో బుద్ధి చెబుతాం..కూటమి పార్టీల మధ్య విభేదాలు సృష్టించేందుకు వైసీపీ నేతలు కుట్రలకు పాల్పడుతున్నారని పల్లా శ్రీనివాసరావు ధ్వజమెత్తారు. విదేశాల్లో ఫేక్ ఖాతాలు సృష్టించి తెలుగుదేశం, జనసేన పార్టీల మధ్య చిచ్చు పెట్టేలా వైసీపీ నేతలు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహించారు. ప్రజాక్షేత్రంలో వైసీపీకి తగిన రీతిలో బుద్ధి చెప్పే దిశగా అడుగులు వేస్తున్నామని చెప్పారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పొత్తులో భాగంగా గెలుపు అవకాశాలు ఉన్న అభ్యర్థులకే మొదటి ప్రాధాన్యం ఉంటుందని



మాటిచ్చారు. ఎన్డీఏ కోఆర్డినేషన్ కమిటీ సిఫార్సుల ఆధారంగానే అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ, తుది నిర్ణయం ఉంటుందని వెల్లడించారు.జగన్ హయాంలో చేసిన అప్పులు, అక్రమాలతో ఏపీకి తీవ్ర నష్టంగెలుపే ధ్యేయంగా విస్తృత సర్వేల నిర్వహణ, కూటమి నాయకులందరి ఆమోదంతో ముందుకెళ్లే వ్యూహాన్ని రచిస్తున్నామని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలను నమ్ముకున్న నాయకులు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ సముచిత స్థానం, గుర్తింపు ఉంటుందని చెప్పారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది భవిష్యత్తుకు భద్రత కల్పిస్తూ స్పష్టమైన సర్వీస్ రూల్స్ రూపకల్పన చేస్తున్నామని తెలిపారు. వైసీపీ పాలనలో కనీస రూల్స్ కూడా లేకుండా చేశారని ధ్వజమెత్తారు. జగన్ హయాంలో చేసిన అప్పులు, అక్రమాలతో రాష్ట్రానికి తీవ్ర నష్టం జరిగిందని పల్లా శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఏషియన్ గేమ్స్‌లో భారత మహిళల ఆర్చరీ జట్టుకు స్వర్ణం.. మంత్రి మండిపల్లి అభినందనలు

**అమరావతి, సెప్టెంబర్ 30:** ఏషియన్ గేమ్స్-2026లో భారత మహిళల కాంపౌండ్ ఆర్చరీ జట్టు స్వర్ణ పతకం సాధించడంపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఫైనల్‌లో చైనాను 238-234తో ఓడించి స్వర్ణ పతకం సాధించిన భారత మహిళల ఆర్చరీ జట్టుకు అభినందనలు తెలియజేశారు. భారత జట్టు అద్భుత ప్రదర్శన దేశానికి గర్వకారణమని కొనియాడారు. ఏషియన్ గేమ్స్ (2023-26 కలిపి)లో భారత ఆర్చరీ క్రీడాకారిణి వెన్నం జ్యోతి సురేఖ.. నాలుగు స్వర్ణ పతకాలను సాధించడంపై ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. రాష్ట్రానికి చెందిన జ్యోతి సురేఖ అంతర్జాతీయ వేదికపై వరుస విజయాలతో భారత క్రీడా ఖ్యాతిని ఇనుమడింపజేస్తున్నారని ప్రశంసించారు. జ్యోతి సురేఖతో పాటు భారత మహిళల ఆర్చరీ జట్టు సభ్యులకు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తు పోటీల్లోనూ భారత క్రీడాకారులు మరిన్ని పతకాలు




సాధించాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆకాంక్షించారు.యువ క్రీడాకారులకు జ్యోతి సురేఖ స్ఫూర్తిదాయకం: రవి నాయుడుఏషియన్ గేమ్స్ 2026లో భారత మహిళల కాంపౌండ్ ఆర్చరీ జట్టు స్వర్ణ పతకం సాధించిందని శాప్ చైర్మన్ రవి నాయుడు తెలిపారు. జట్టులో భాగమైన ఆంధ్రప్రదేశ్ క్రీడాకారిణి వెన్నం జ్యోతి సురేఖకు ఇది ఏషియన్ గేమ్స్‌లో 4వ స్వర్ణ పతకమన్నారు. జ్యోతి సురేఖతో పాటు భారత మహిళల కాంపౌండ్ ఆర్చరీ జట్టులో భాగమైన చికితా తనప, ప్రతికా ప్రదీప్‌కు అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ ఆర్చరీ వేదికపై జ్యోతి సురేఖ తన ప్రతిభతో భారతదేశం, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని కొనియాడారు. యువ క్రీడాకారులకు జ్యోతి సురేఖ స్ఫూర్తిదాయకమని శాప్ చైర్మన్ రవి నాయుడు పేర్కొన్నారు.

## మంగళగిరిలో నకిలీ మద్యం అంటూ ప్రచారం.. ఎక్సైజ్ శాఖ క్లారిటీ

**అమరావతి:**




మంగళగిరిలో నకిలీ మద్యం విక్రయిస్తున్నారంటూ సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను ఏపీ ఎక్సైజ్ శాఖ ఖండించింది. వైరల్ అవుతున్న వీడియోలో మద్యం బాటిల్‌ను తప్పుడు పద్ధతిలో స్కాన్ చేయడం వల్లే ఎర్రర్ వచ్చిందని వెల్లడించింది. యాప్ ఇన్‌స్టాల్ చేసుకునే ఞ= కోడ్‌ను స్కాన్ చేసి, బాటిల్ నకిలీదంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ ఎక్సైజ్ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యం బాటిల్ ప్రామాణికతను తెలుసుకోవాలంటే బాటిల్ క్యాప్‌పై ఉండే 'వెరిఫికేషన్ ఞ= కోడ్'ను మాత్రమే స్కాన్ చేయాలని సూచించారు.ఇప్పటికే మొబైల్‌లో ఉన్న '' యాప్ ద్వారా క్యాప్ లేబుల్‌ను స్కాన్ చేస్తేనే అసలు వివరాలు బయటకు వస్తాయని ఎక్సైజ్ శాఖ అధికారులు స్పష్టీకరించారు. సరైన ప్రక్రియ పాటించకుండా 'ఞ= జశీఎవ చీశ్ ఖీశీబఅఁ' అని రాగానే నకిలీ మద్యం అనడం నిరాధారమన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న ఇటువంటి వదంతులు నమ్మి ప్రజలు అపోహలకు గురికావద్దని ఎక్సైజ్ శాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు.

## విజయవాడలో పేలుడు పదార్థాల కలకలం.. ఆర్‌టీసీ బస్సులో వెలుగు చూసిన వైనం

**విజయవాడ:** విజయవాడ ( కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్‌లో ఓ బస్సులో పేలుడు పదార్థాలు లభ్యమయ్యాయి. నరసారావుపేట నుంచి వచ్చిన ఆర్‌టీసీ బస్సులో ఓ ప్రయాణికుడి అప్రమత్తతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో ఈ విషయం నగరంలో కలకలం రేపడంతో ప్రయాణికులు, స్థానికులు ఆందోళనకు గురయ్యాయి.ఉత్తరప్రదేశ్‌కు




చెందిన ఆసిఫ్ అలీ అనే వ్యక్తి నరసారావుపేట నుంచి విజయవాడకు బస్సులో వచ్చాడు. బస్సు దిగిన తరువాత తన బ్యాగుకు బదులు వేరే బ్యాగును తీసుకున్నాడు. తర్వాత ఆ బ్యాగును తెరిచిచూడగా అందులో పేలుడు పదార్థాలు కనిపించాయి. షాక్‌కు గురైన అతడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు.రంగంలోకి దిగిన కృష్ణలంక పోలీసులు బ్యాగును స్వాధీనం చేసుకుని పరిశీలించారు. బ్యాగులో 50 డిటోనేటర్లు, 46 జిలెటిన్ స్టిక్స్‌లు ఉన్నట్లు గుర్తించారు. బాంబ్, డాగ్ స్క్వాడ్లను రప్పించి బస్సుతో పాటు చుట్టూ ఉన్న పరిసరాలను తనఖీ చేశారు. కృష్ణలంక ఎస్సై గిరి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ఈ పేలుడు పదార్థాలను ఎవరు తీసుకొచ్చారు, ఎక్కడికి తరలిస్తున్నారనే విషయాలపై దర్యాప్తు చేస్తున్నారు. సీసీ ఫుటేజీలు, ప్రయాణికుల వివరాలను పరిశీలిస్తున్నారు. నగరంలో భద్రతను పెంచారు.

## మరో వివాదంలో కొలికపూడి శ్రీనివాసరావు.. పల్లాకు బాలకోటయ్య ఫిర్యాదు

**అమరావతి, సెప్టెంబర్ 30:** టీచర్‌పై కర్రతో దాడి చేశారని కొలికపూడిపై ఫిర్యాదు క్రమశిక్షణ చర్యకు డిమాండ్ చేసిన బాలకోటయ్య ఇప్పటికే పలు వివాదాల్లో చిక్కుకున్న కొలికపూడి ఎన్టీఆర్ జిల్లా తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మరోసారి వివాదంలో చిక్కుకున్నారు. ఒక పీఈటీ టీచర్‌ను ఇంటికి పిలిపించి, దుర్భాషలాడటమే కాకుండా కర్రతో దాడి చేశారంటూ ఆయనపై ఫిర్యాదు అందింది. ఈ మేరకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ పోతుల బాలకోటయ్య... టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం, విస్సన్నపేట మండలం నరసాపురం జెడ్పీహెచ్ స్కూల్‌లో పీఈటీగా పనిచేస్తున్న మేరుగు రమేశ్‌ను సెప్టెంబర్ 25న సాయంత్రం 6.30 గంటలకు డిప్యూటీ డీఈవో ద్వారా ఎమ్మెల్యే తన నివాసానికి పిలిపించుకున్నారు. అదే సమయంలో పాఠశాల హెడ్మిస్ట్రెస్




శోభలతను కూడా పిలిపించి దుర్భాషలాడినట్టు ఫిర్యాదులో తెలిపారు. అనంతరం టీచర్ రమేశ్‌పై కర్రతో దాడి చేశారని ఆరోపించారు.పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా తనను ఆహ్వానించకుండా, స్థానిక టీడీపీ నేత గోటేటి సుబ్రహ్మణ్యంను పిలవడమే ఎమ్మెల్యే ఆగ్రహానికి కారణమని బాలకోటయ్య తన లేఖలో పేర్కొన్నారు. ఈ ఘటనతో బాధితులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారని, ఎమ్మెల్యేపై పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు భయపడుతున్నారని తెలిపారు. అందువల్ల పార్టీపరంగా సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ఇదిలా ఉండగా, ఈ ఘటనపై ఎమ్మెల్యే కొలికపూడి వాదన మరోలా ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నప్పటికీ, ఆయన నుంచి అధికారికంగా ఎలాంటి స్పందన రాలేదు. ఎమ్మెల్యే ప్రవర్తనపై గతంలోనూ ఫిర్యాదులు వచ్చిన విషయాన్ని కూడా ఈ లేఖలో ప్రస్తావించినట్లు సమాచారం. ఈ వ్యవహారంపై టీడీపీ అధిష్ఠానం ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి.

# ప్రజాస్వామ్య హక్కు ప్రమాదంలో ఉన్నప్పుడు భారత పార్టీలన్నీ ఏకతాటిపై నిలబడాలని ఖర్గే పిలుపు




**న్యూ ఢిల్లీ** భారత ఎన్నికల ప్రక్రియపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఇకపై దేశంలో ఈవీఎంలకు బదులుగా బ్యాలెట్ పేపర్ల ద్వారా ఓటింగ్ జరపాలని డిమాండ్ చేశారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియతో 13.3 కోట్ల మంది ఓటర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించడం దిగ్భ్రాంతికరమని, ప్రజాస్వామ్యంలో పాలుపంచుకునే వారి శక్తిని లాక్కోవడం దారుణమని వ్యాఖ్యానించారు. పౌరుల ప్రాథమిక ప్రజాస్వామ్య హక్కు ప్రమాదంలో ఉన్నప్పుడు భారత పార్టీలన్నీ ఏకతాటిపై నిలబడాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యానికి పునాది అయిన 'ఒక వ్యక్తి, ఒక ఓటు, ఒక విలువ' అనే సూత్రం బలహీనపడకుండా కాపాడుకోవాలని సూచించారు. అలాగే, భవిష్యత్ ఎన్నికల కోసం ఎస్ఐఆర్‌కు ముందున్న ఓటర్ల జాబితాను ఉపయోగించాలని పేర్కొన్నారు. దిల్లీలో బుధవారం జరిగిన ఇండియా బ్లాక్ సమావేశంలో ఖర్గే ఈ మేరకు వ్యాఖ్యానించారు."ఎస్ఐఆర్ జాబితాకు సంబంధించి కమిషన్‌లోని ఇద్దరు సభ్యులు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి గత పది నెలల్లో కనీసం 14 సార్లు అభ్యంతరాలు వ్యక్తం చేశారు! ఇది భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ నిజాయతీపై ప్రశ్నలను లేవనెత్తుతోంది. కాబట్టి ఆయన్ను పదవి నుంచి తొలగించాలి. లేదా ఆయనే స్వయంగా తన పదవికి రాజీనామా చేసి, ఓటర్ల జాబితాలో జోక్యం చేసుకుంటున్న శక్తులకు వ్యతిరేకంగా అప్రూవర్‌గా మారాలి. దీంతో పాటు ఎస్?ఐఆర్ ప్రక్రియ?లో, ఓటరు చేర్పులు, తొలగింపులు, సవరణలకు సంబంధించి పూర్తి పారదర్శకత ఉండాలి. అర్హతగల ఓటరును జాబితా నుంచి తొలగించే ముందు, సరైన నోటీసు, అందుకు గల కారణాలు తెలపాలి. అలాగే అప్పీల్ చేసుకునేందుకు సమర్థవంతమైన యంత్రాంగం ఉండాలి. పరిపాలనా లోపాలు, ఇతర కారణాల వల్ల అర్హులైన ఓటర్లు ఓటు హక్కును కోల్పోకుండా రక్షణ కల్పించాలి."- మల్లిఖార్జున ఖర్గే, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడుస్?ఐఆర్? జాబితాకు సంబంధించి తమకు తెలియకుండా సీఈసీ ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నట్లు ఇద్దరు కమిషనర్లు అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు ఇటీవల ఆరోపణలు వచ్చాయి. దీంతో ఈ వివాదం రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశమైంది. భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్?ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్?లు వినిపించాయి. కానీ ఈసీ మాత్రం కమిషన్‌లో భిన్నాభిప్రాయాలు, సూచనలు ఉండటం సంస్థాగత చర్చల్లో సాధారణమేనని పేర్కొంది. తన ఉత్తర్వులన్నీ చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగానే ఉన్నాయని తెలిపింది

# ఐఐటీల్లో కలవరపెడుతున్న విద్యార్థుల మరణాలు.. పదేళ్లలో రెట్టింపు



**ముంబై:**ఐఐటీ.. దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో ఒకటి. ఇక్కడ సీటు కోసం విద్యార్థులు ఏళ్ల తరబడి కష్టపడతారు. కానీ అదే క్యాంపస్‌లలో విద్యార్థుల ఆత్మహత్యలు, అసహజ మరణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. 2006 నుంచి 2026 సెప్టెంబర్ వరకు ఐఐటీల్లో 171 మంది విద్యార్థులు ఆత్మహత్యలు లేదా అసహజ మరణాలకు గురైనట్లు ఓ లెక్క వెల్లడించింది. 2006 నుంచి 2015 వరకు 51 మరణాలు నమోదయ్యాయి. 2016 నుంచి 2026 సెప్టెంబర్ వరకు ఈ సంఖ్య 120కి చేరింది. ఈ వివరాలను ఐఐటీ కాన్పూర్ పూర్వ విద్యార్థి ధీరజ్ సింగ్ ఆర్టీఐ సమాధానాలు, మీడియా కథనాల ఆధారంగా సేకరించారు. క్యాంపస్‌ల వారీగా చూస్తే ఐఐటీ ఖరగ్‌పూర్‌లో అత్యధికంగా 29 మరణాలు నమోదయ్యాయి. తర్వాత ఐఐటీ మద్రాస్‌లో 26, ఐఐటీ కాన్పూర్‌లో 21 ఉన్నాయి. ఐఐటీ ఢిల్లీలో 17, ఐఐటీ బాంబే, ఐఐటీ గువాహటిలో 14 చొప్పున నమోదయ్యాయి. ఇటీవలి ఐదేళ్లలో పరిస్థితి మరింత ఆందోళనకరంగా కనిపిస్తోంది. 2021 సెప్టెంబర్ నుంచి 2026 సెప్టెంబర్ వరకు 74 మంది ఐఐటీ విద్యార్థులు ఆత్మహత్యలు లేదా అసహజ మరణాలకు గురైనట్లు లెక్కలు చెబుతున్నాయి. 2022, 2023, 2024లో 14 చొప్పున మరణాలు నమోదయ్యాయి. 2025లో 16కి పెరిగాయి. 2026 సెప్టెంబర్ 18 నాటికే 13 మంది మృతి చెందారు. ఈ లెక్కలు మరణాలకు కారణాలను మాత్రం చెప్పడం లేదు. ఒక్కో ఘటన వెనుక వ్యక్తిగత, చదువు, ఆర్థిక, సామాజిక పరిస్థితులు ఉండొచ్చు. అయినా ఇటీవలి కాలంలో మరణాల సంఖ్య ఎక్కువగా ఉండటం ఐఐటీల్లో విద్యార్థుల సంక్షేమంపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని

## ఒక ప్రధాని జెన్‌జీకి ఓటు హక్కు ఇచ్చారు- మరొకరు దాన్ని లాక్కోవాలని చూస్తున్నారు : మోదీపై కాంగ్రెస్ ఫైర్



**న్యూ ఢిల్లీ :**ఎస్ఐఆర్ ప్రక్రియపై వివాదం నెలకొన్న నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యంగా కాంగ్రెస్ తీవ్ర విమర్శలు గుప్పించింది. ఒక ప్రధాని (రాజీవ్ గాంధీని ఉద్దేశించి) జెన్‌జీకి ఓటు హక్కు ఇచ్చారని, మరొకరు (మోదీ) దానిని లాక్కోవాలని చూస్తున్నారని మండిపడింది. యువత ఆశలను, ఆకాంక్షలను దెబ్బతీసి వారికి భయపడే ప్రధాని నరేంద్ర మోదీ అని ఆరోపించింది. ఈ మేరకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు."ఇది ఇద్దరు ప్రధానుల కథ. ఒక ప్రధాని (రాజీవ్ గాంధీ) 1988 డిసెంబరులో జరిగిన పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో రాజ్యాంగంలోని ఆర్టికల్ 326ను సవరించి ఓటు హక్కు కనీస వయసును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించారు. ఆయన యువతకు సాధికారత కల్పించిన ప్రధాని. మరో ప్రధాని (నరేంద్ర మోదీని ఉద్దేశించి) జెన్‌జీ ఓటర్లు నమోదు కాకుండా ఉండేందుకు 2024 నుంచి ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణలను (ూూ=) నిలిపివేశారు. ఈ ప్రధాని యువత ఆశలు, ఆకాంక్షలను నాశనం చేశామని భయపడుతున్నారు. ఒక ప్రధాని జెన్ జీకి ఓటు హక్కు ఇచ్చారు. మరొకరు అక్రమ మార్గాల ద్వారా ఆ ఓటు హక్కును లాక్కోవాలని నిశ్చయించుకున్నారు" అని జైరాం రమేశ్ పేర్కొన్నారు.

# అక్టోబర్2 నుంచి 'సేవ్ డెమోక్రసీ' యాత్ర- ఉద్యమ కార్యాచరణను ఖరారు చేసిన ఇండీ కూటమి




**న్యూ ఢిల్లీ :** ఓటరు జాబితా సవరణ (ూ×=)లో జరిగిన అక్రమాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఆందోళనలకు ఇండియా కూటమి సిద్ధమైంది. ఈ మేరకు దిల్లీలో నిర్వహించిన సమావేశంలో ఉద్యమ కార్యాచరణను ఖరారు చేసింది. యువత, ఎన్జీవోలను కలుపుకుని అక్టోబర్ 2 నుంచి 8 వరకు ప్రజాస్వామ్య పరిరక్షణ యాత్రలు చేపట్టనున్నారు. అలాగే జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయాల ఎదుట ఆందోళనలు చేయనున్నారు. అక్టోబర్ 6న విపక్ష ఎంపీలంతా ఎన్నికల సంఘం కార్యాలయం వరకు ర్యాలీగా చేపట్టనున్నారు. అక్టోబర్ రెండో వారంలో ప్రతి పక్ష నేతలంతా రాష్ట్రపతిని కలిసి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వినతిపత్రం సమర్పించనున్నారు. దేశవ్యాప్తంగా 5 భారీ ర్యాలీలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రకటించారు. వాటి తేదీలు, ప్రదేశాలు త్వరలో ప్రకటిస్తామన్నారు. గతంలో నోట్ బందీ చేసిన ప్రధాని మోదీ, ఇప్పుడు 'ఓట్ బందీ' ద్వారా ప్రజల ఓటు హక్కును కాలరాస్తున్నారని ఆరోపించారు. ప్రధాని, హోంమంత్రి ఈ ఓట్ల దొంగతనం వెనుక ఉండి ఎన్నికల సంఘాన్ని పావుగా వాడుకుంటున్నారని ఖర్గే ఆరోపించారు. భవిష్యత్తులో జరిగే అన్ని ఎన్నికల్లోనూ జువీలకు స్వస్తి పలికి బ్యాలెట్ పేపర్లను వాడాలని డిమాండ్ చేశారు. అలాగే ూ.×.=.కు ముందున్న ఓటర్ల జాబితానే పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. సంస్థలను బలహీనపరుస్తున్నారని, ఎన్నికల సంఘం ప్రభుత్వ ప్రభావానికి లోనవుతోందని ఖర్గే ఆరోపించారు. అక్రమ మార్గాల ద్వారా ఎన్నికల్లో గెలుస్తున్నారని, ప్రతిపక్ష పార్టీల ప్రజాస్వామ్య పనితీరుకు ఆటంకం కలిగిస్తున్నారని ఆరోపించారు."అక్టోబర్ 2 నుంచి 8 వరకు ఇండియా బ్లాక్ కార్యకర్తలు జిల్లా కలెక్టర్? కార్యాలయాల వద్ద నిరసనలు చేపడతారు. అక్టోబర్ 6న ప్రతిపక్ష ఎంపీలందరూ కలిసి ఎన్నికల సంఘం వద్దకు పాదయాత్ర చేస్తారు. ప్రతిపక్ష నాయకులు భారత రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోరనున్నారు. అక్టోబర్ రెండోవారంలో మేము వారికి ఒక వినతిపత్రాన్ని సమర్పించనున్నాం. ప్రభుత్వం సృష్టిస్తున్న రాజ్యాంగపరమైన అడ్డంకులను, మాకున్న ఇబ్బందులను రాష్ట్రపతి దృష్టికి తీసుకువెళ్తాం. ప్రజలను ఇబ్బంది పెడుతూ వ్యవస?థలను నాశనం చేస్తూ వారి సొంత నిర్ణయాలతో నేడు ఈ దొంగల ప్రభుత్వాన్ని నడుపుతున్నారని రాష్ట్రపతికి తెలియజేయాలనుకుంటున్నాం. ఈ విషయంలో మేం ఎంతవరకు విజయం సాధిస్తామనేది తర్వాత చూస్తాం. అక్టోబర్- నవంబర్ నెలల్లో ఐదు ప్రధాన ర్యాలీలు నిర్వహిస్తాం. ఇందుకు సంబంధించిన వేదికలు, తేదీలు త్వరలో ఖరారు చేస్తాం. నవంబర్ 1న దిల్లీలో ఒక ప్రధాన ర్యాలీని నిర్వహిస్తాం.'--మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అధ్యక్షుడుఈ కీలక సమావేశానికి కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో పాటు టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ, జమ్మూ కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్, ఎన్సీపీ-ఎస్పీ ఎంపీ సుప్రియా సూలే హాజరయ్యారు. శివసేన-యూబీటీ చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే, ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ తదితరులు ఆన్‌లైన్ ద్వారా పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఇండియా కూటమి నేతలు సంయుక్తంగా మీడియాతో మాట్లాడారు. . చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసిన వారికి శిక్షపడేలా చూస్తామని ఆయన హెచ్చరించారు. మరోవైపు ఈ పరిణామాలను అత్యంత కుంభకోణంతో కూడుకున్న విషయంగా మమతా బెనర్జీ అభివర్ణించారు. జజుజ జ్ఞానేశ్‌కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆయన్ను తొలగించకపోతే ఆందోళనలు ప్రతి మూలకూ విస్తరిస్తామని దీదీ హెచ్చరించారు. ప్రధాని మోదీ సైతం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# అమెరికా వెళ్లే క్రమంలో ముగ్గురు గుజరాత్ వాసుల అదృశ్యం.. రూ.కోటి డిమాండ్!



**అమెరికా:** అమెరికాలో స్థిరపడాలని ఆశతో బయలుదేరిన గుజరాత్‌కు చెందిన ముగ్గురు వ్యక్తులు విదేశాల్లో అదృశ్యమయ్యారు. వీరిని అపహరించినట్లు గుర్తుతెలియని వ్యక్తి నుంచి ఫోన్‌కాల్ రావడం, రూ.కోటి పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేయడంతో వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. అదృశ్యమైన వారు మెహసానా జిల్లాకు చెందిన మమతా చావ్డా(30), ఆమె బంధువులు రుత్విక్ జాన్సారి(23), మయూరి సోలంకి(27)గా గుర్తించారు. వారంతా ఓ ఏజెంట్ ద్వారా ఈ నెల 20న యూఎస్‌కు బయలుదేరారు.కాగా.. మమత భర్త గత మూడేళ్లుగా స్టూడెంట్ వీసాపై అమెరికాలో ఉంటున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె కూడా యూఎస్‌కు వెళ్లేందుకు 6 సార్లు వీసా కోసం దరఖాస్తు చేయగా తిరస్కరణకు గురైందన్నారు. దీంతో ఎలాగైనా కుటుంబంతో కలవాలనే ఉద్దేశంతో ఆమె స్థానిక ఏజెంట్ అల్పేశ్ పంచాల్‌ను సంప్రదించారు. ఇతర మార్గాల్లో అమెరికాకు పంపుతానని ఆ ఏజెంట్ హామీ ఇచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అనంతరం వడోదరకు చెందిన మరో ఏజెంట్‌తో పరిచయం ఏర్పడింది. ముగ్గురినీ యూఎస్‌లో దింపేందుకు ఒక్కొక్కరి వద్ద రూ.75 లక్షల ఒప్పందం కుదిరినట్లు తెలుస్తోంది. అలా సెప్టెంబర్ 20న ముగ్గురినీ గోజారియా నుంచి రాజస్థాన్‌లోని జైపుర్‌కు తరలించారు. అక్కడి నుంచి విమానంలో అబుదాబికి, ఆ తర్వాత ఇథియోపియా రాజధాని అడిస్ అబాబాకు పంపినట్లు తెలుస్తోంది. ఈ నెల 22న మమత కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి తాము సురక్షితంగా కెనడా చేరుకున్నామని చెప్పారు. ఆ తర్వాత ముగ్గురి మొబైల్ ఫోన్లు స్విచ్ఛాఫ్ అయ్యాయి. ఇదిలా ఉండగా.. సెప్టెంబరు 25న ఖాన్ అనే ఓ వ్యక్తి ఆ కుటుంబ సభ్యులకు ఫోన్ చేశారు. ముగ్గురినీ కిడ్నాప్ చేశామని.. వారిని వదిలిపెట్టేందుకు రూ.కోటి ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపారు. తమ వద్ద అంత డబ్బులేదని, ఆర్థికంగా బాగా చితికిపోయామని ఆవేదన చెందిన వారు.. తమ పిల్లలను సురక్షితంగా తీసుకొచ్చేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు.. ముగ్గురూ కెనడాకు చేరుకోలేదని ఏజెంట్ అల్పేశ్ పంచాల్ పేర్కొన్నట్లు సమాచారం. వారు ఇథియోపియాలో ఉన్నప్పుడే కిడ్నాప్‌నకు గురయ్యారని అతడు ఆరోపించాడు. వారితో పాటు తనకు పరిచయమున్న మరో వ్యక్తి కూడా కనిపించట్లేదని పంచాల్ చెప్పినట్లు తెలుస్తోంది. అయితే.. ఈ ఆరోపణలు, కిడ్నాప్ జరిగిన తీరుపై గుజరాత్ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

## సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై క్రిమినల్ దర్యాప్తు చేపట్టండి.



**న్యూఢిల్లీ :** చీఫ్ ఎలక్షన్ కమీషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై సుప్రీంకోర్టులో పిల్ దాఖలైంది. సీఈసీ జ్ఞానేశ్‌పై క్రిమినల్ ప్రాసిక్యూషన్ చేపట్టాలని ఆ పిల్‌లో డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో అక్రమ రీతిలో ఓట్లను డిలీట్ చేసినట్లు ఆయనపై ఆరోపణలు వస్తున్న విషయం తెలిసిందే. సీఈసీ జ్ఞానేశ్ ఏకపక్షంగా వ్యవహరిస్తూ తన బాధ్యతలను ఉల్లంఘించినట్లు పిల్‌లో ఆరోపించారు. ఓటర్ల రివిజన్ ప్రక్రియ కోసం అనేక నిర్ణయాలను తమ ఆమోదం లేకుండానే తీసుకున్నట్లు ఇద్దరు ఎన్నికల కమీషనర్లు ఆరోపించిన విషయం తెలిసిందే. అయితే సీఈసీ జ్ఞానేశ్‌పై క్రిమినల్ దర్యాప్తు చేపట్టాలని అడ్వకేట్ శైలేంద్ర మని త్రిపాఠి పిల్ వేశారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 ప్రకారం ఆయన ఆ పిల్ దాఖలు చేశారు. సీఈసీ తీసుకున్న నిర్ణయాలు, మార్గదర్శకాలు, సూచనలు, సాఫ్ట్‌వేర్ మార్పులను తక్షణమే రద్దు చేయాలని ఆ పిల్‌లో కోరారు. ఎన్నికల సంఘంలోని ఇతరు ఎన్నికల కమీషనర్ల ఆమోదం లేకుండా కుమార్ తీసుకున్న నిర్ణయాలను కొట్టివేయాలని పిల్‌లో డిమాండ్ చేశారు. సర్ ప్రక్రియతో సంబంధం ఉన్న అంశాల్లో 14 సార్లు సీఈసీ జ్ఞానేశ్‌ను వ్యతిరేకించినట్లు ఎన్నికల కమీషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషి ఆరోపించారు. 1950 నాటి ప్రతినిధుల చట్టంలోని సెక్షన్ 32 ప్రకారం సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను ప్రాసిక్యూట్ చేయాలని అడ్వకేట్ త్రిపాఠి తన పిల్‌లో సుప్రీంకోర్టును డిమాండ్ చేశారు.

## ఏఐ భయాందోళనలన్నీ అబద్ధం: డోనాల్డ్ ట్రంప్



**న్యూయార్క్:** కృత్రిమ మేధపై ఇటీవల భయాందోళనలు వ్యక్తం అవుతున్న విషయం తెలిసిందే. ఏఐతో మానవాళి అంతం అవుతుందని కొందరు నిపుణులు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఆ వ్యాఖ్యలపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ స్పందించారు. ఏఐ భద్రత గురించి వస్తున్న భయాలు అన్నీ అబద్ధం అని అన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ అంశంలో జాగ్రత్తలు తీసుకోవాలని వస్తున్న అభిప్రాయాలను ఆయన విమర్శించారు. ఏఐ పరిశ్రమలో జరుగుతున్న టెక్నాలజీ పరీక్షలను చెక్ చేసేందుకు థార్డ్ పార్టీ అవసరమని ఆంథ్రోపిక్ సహ వ్యవస్థాపకుడు జాక్ క్లార్క్ వ్యాఖ్యలు చేయడంతో ట్రంప్ కూడా ఆ అంశంపై స్పందించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కంపెనీలకు చెందిన పలువురు నిపుణులు కూడా కొన్ని రోజులగా ఏఐపై భయాందోళనలు వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఆ అనుమానాల వల్ల ఏఐ కంపెనీల షేర్లు పడిపోయాయి. సోషల్ మీడియా పోస్టులో ట్రంప్ స్పందిస్తూ.. ఏఐపై గ్లోబల్ వార్మింగ్ స్కామ్ ఉత్తదే అని, ర్యాడికల్ లెఫ్ట్ డెమోక్రాట్లు ఆ వదంతలు వ్యాపింప చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆ నకిలీ వార్తల తాను విప్పుతున్నట్లు చెప్పారు. ఇది రష్యా నకిలీ బెదిరింపులు అని కూడా ఆయన అన్నారు.

# చైనా-అమెరికా సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలి



**అమెరికా:** అమెరికా పర్యటనలో ఉన్న చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ అగ్రరాజ్యంతో తమ దేశ సంబంధాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరుదేశాలు సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అమెరికా పర్యటనలో ఉన్న తనకు ఆతిథ్యం ఇచ్చినందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రథమ మహిళ మెలానియా ట్రంప్‌లకు ధన్యవాదాలు తెలియజేశారు. చైనా-అమెరికా సంబంధాలను ముందుకు నడిపించేందుకు పలు అంశాలపై ఇరు దేశాల నాయకులం ఒక ఉమ్మడి అవగాహనకు వచ్చామని వెల్లడించారు. 'చైనా-అమెరికా స్నేహమనే అందమైన పూలను పెంచుదామని' ఇరు దేశాల బంధం గురించి వ్యాఖ్యానించారు."నా పర్యటన కోసం చేసిన ఏర్పాట్లకు ట్రంప్‌కు కృతజ్ఞతలు. ఈ ఏర్పాట్లలో ప్రతి విషయంలోనూ నిశితమైన శ్రద్ధ కనిపిస్తోంది. ట్రంప్, ఆయన భార్య మెలానియా నన్ను మా సొంత ఇంట్లో ఉన్నట్లుగా భావించేలా చేశారు. ఇరు దేశాల ప్రజల మధ్య స్నేహం గొప్ప భవిష్యత్తును కలిగి ఉంది. మనం చేతులు కలిపి పరస్పరం ముందుకు సాగుదాం. చైనా, అమెరికా స్నేహ సంబంధాలలో ఒక కొత్త అధ్యాయాన్ని లిఖిద్దాం. ఇరు దేశాల సంబంధాల అభివృద్ధికి మద్దతిచ్చే అమెరికన్లకు శుభాకాంక్షలు. వ్యూహాత్మక స్థిరత్వం ఆధారంగా నిర్మాణాత్మక చైనా-అమెరికా సంబంధాన్ని నిర్మించుకోవడానికి ఇద్దరు నాయకులం అంగీకరించాం. ట్రంప్ ఆహ్వానం మేరకే నేను అమెరికాలో పర్యటించాను. ఇది ద్వైపాక్షిక సంబంధాలలో ఒక ముఖ్యమైన ఘట్టం" అని చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో నిజాయితీతో కూడిన, లోతైన చర్చలు జరిగాయని షీ జిన్‌పింగ్ వివరించారు. పలు అంశాలపై ఇరు దేశాధినేతలం ఉమ్మడి అవగాహనకు వచ్చామని పేర్కొన్నారు. ఇది వ్యూహాత్మక స్థిరత్వంతో కూడిన చైనా-అమెరికా సంబంధానికి కొత్త బలాన్ని చేకూర్చిందని అభిప్రాయపడ్డారు. అలాగే చైనా-అమెరికా సంబంధాలకు కొత్త వ్యూహాత్మక మార్గదర్శకత్వాన్ని అందించిందని కొనియాడారు. ఈ సందర్భంగా తన గత బీజింగ్ పర్యటనను గుర్తుచేసుకున్నారు. బీజింగ్‌లో తాను పర్యటించినప్పుడు చైనా ప్రజల ఆతిథ్యం ఎంతో అద్భుతం సాగిందని కొనియాడారు. జిన్‌పింగ్ వాషింగ్టన్ పర్యటన సందర్భంగా అమెరికా కూడా ఆయనకు అదే గౌరవాన్ని అందిస్తుందని పేర్కొన్నారు.

# కష్టాల నుంచి బయటపడేందుకు చేసే అనంత పద్మనాభ వ్రతం! 14 ఏళ్ల పాటు ఆచరించే ఈ వ్రతం విశిష్టత ఏంటో తెలుసా?




భయంకరమైన కష్టాల నుంచి కాపాడే అనంత పద్మనాభ స్వామి వ్రతం. అనంత పద్మనాభుని రూపంలో పూజలందుకునే శ్రీ మహా విష్ణువు. వనవాసం సమయంలో ధర్మరాజు ఆచరించి పోగొట్టుకున్న రాజ్యాన్ని తిరిగి పొందిన పవిత్ర వ్రతం.అనంత పద్మనాభ చతుర్థి ఎప్పుడు?

భాద్రపద శుక్ల చతుర్దశి నాడు శ్రీమహావిష్ణువు అనుగ్రహం కోసం అనంత పద్మనాభ స్వామి వ్రతాన్ని భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. ఈ ఏడాది సెప్టెంబర్ 25, శుక్రవారం భాద్రపద శుద్ధ చతుర్దశి సందర్భంగా ఈ రోజునే అనంత పద్మనాభ స్వామి వ్రతాన్ని ఆచరించాలని పంచాంగకర్తలు సూచిస్తున్నారు. ఈ సందర్భంగా అనంత పద్మనాభ స్వామి వ్రత విశిష్టతను, వ్రత విధానం గురించి తెలుసుకుందాం.

అనంత పద్మనాభ స్వామి వ్రత విశిష్టత

ప్రతి సంవత్సరం భాద్రపద మాసంలో శుక్ల పక్ష చతుర్దశి రోజున శ్రీ మహావిష్ణువును 'అనంత పద్మనాభుడు' రూపంలో పూజిస్తారు. భయంకరమైన కష్టాల్లో మునిగి ఇబ్బందులు అనుభవిస్తున్నప్పుడు వాటి నుంచి బయటపడటానికి ఈ అనంత పద్మనాభ వ్రతం ఆచరించడం తరతరాలుగా వస్తోంది. మహాభారతం కాలం నుంచే ఈ వ్రతం ప్రచారంలో ఉన్నట్లు తెలుస్తోంది. పూర్వం ఈ వ్రత మహత్యాన్ని గురించి శ్రీకృష్ణుడు, ధర్మరాజుకు వివరించినట్లుగా భారతంలో వివరించి ఉంది. ఆనాటి నుంచి నేటి వరకు ఈ వ్రతాన్ని ఆచరించిన వారి అన్నీ కష్టాలు తొలగిపోయి, అష్టైశ్వర్యాలతో, సిరిసంపదలతో తులతూగుతారని, చివర్లో మోక్షం పొందుతారని నమ్మకం.అనంత పద్మనాభ స్వామి వ్రతాన్ని ఎలా ఆచరించాలి?

ఈ వ్రతాన్ని ఎవరైనా ఆచరించవచ్చు. వ్రతాన్ని ఆచరించేవారు ఈ రోజు సూర్యోదయం తోనే నిద్రలేచి నిత్యకృత్యాలు తీర్చుకుని శుచియై తలారా స్నానం చేసి ఇంటిని, పూజామందిరాన్ని శుభ్రం చేసుకోవాలి. పూజామందిరంలో ఈశాన్య దిశలో శుభ్రం చేసిన స్థలంలో మండపాన్ని ఏర్పాటు చేసుకోవాలి. ఈ మండపంలో దర్భలతో లేదా పిండితో, పూలతో పద్నాలుగు పడగల అనంత శేషుని స్వరూపాన్ని ఏర్పాటు చేసుకుని పూజకు సిద్ధం కావాలి.

కలశ స్థాపనఇలా తయారు చేసుకున్న అనంత శేషుని స్వరూపాన్ని ఒక కలశం మీద ఉంచి పూజిస్తారు. ఈ పవిత్ర కలశంలో గంగాజలం, కొద్దిగా పాలు, ఒక పోకచెక్క, ఓ వెండి నాణెం వేసి ఆపైన మామిడాకులు, కొబ్బరికాయ ఉంచి కలశాన్ని సిద్ధం చేసుకోవాలి. అనంతరం ముందుగా సిద్ధం చేసుకున్న అనంత శేషుని స్వరూపాన్ని ప్రతిష్టించి దీపారాధన చేసి పూజను ప్రారంభించాలి. సాధ్యమైనంత వరకు ఈ పూజను పురోహితుని సమక్షంలో ఆచరించడం శ్రేష్టమని పురాణాలు చెబుతున్నాయి. వ్రతాన్ని ఆచరించేవారు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉపవాసం ఉండి సాయంత్రం వ్రతం పూర్తయ్యాక ఉపవాసాన్ని విరమించడం సంప్రదాయం.

పద్నాలుగు సంఖ్యకు ప్రాధాన్యం

ముందుగా గణపతిని, నవగ్రహాలను పూజించిన తర్వాత యమునా పూజ చేయాలి. అనంతరం అనంతుడిని షోడశోపచారాలతో పూజించి ముందుగా సిద్ధం చేసుకున్న 28 అరిసెలు శ్రీ అనంత పద్మనాభ స్వామికి నైవేద్యంగా నివేదించి, వ్రత కథ చెప్పుకుని అనంత పద్మనాభ స్వామికి నమస్కరించి, అక్షింతలు తలపై వేసుకోవాలి. పూజ పూర్తయ్యాక వ్రతం చేయించిన బ్రాహ్మణుడికి 14 అరిసెలు దానంగా ఇచ్చి, మిగిలినవి వ్రతం ఆచరించిన వారు భక్తితో తినాలి. ఎరుపు రంగులో ఉన్న పద్నాలుగు పొరలతో తయారుచేసుకున్న తోరాన్ని చేతికి కట్టుకోవాలి. ఈ విధంగా 14 సంవత్సరాలు ఆచరించిన తర్వాత ఉద్యాపన చెప్పుకోవాలి.అనంత పద్మనాభ వ్రత ఫలం

14 సంవత్సరాల పాటు అనంత పద్మనాభ వ్రతం చేసుకుంటే భయంకరమైన కష్టాలు తొలగిపోతాయి. కటిక దరిద్రుడు కూడా ఆగర్భ శ్రీమంతుడిగా మారుతాడని పురాణాలు చెబుతున్నాయి. రానున్న అనంత పద్మనాభ వ్రతాన్ని మనమందరం కూడా జరుపుకుందాం సకల ఐశ్వర్యాలు పొందుదాం.ఓం నమో నారాయణాయ నమముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు ది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# మద్యం మానేయాలనే సంకల్పంతో వేలాది మంది వచ్చే ఆలయం- ఉంతకల్లు పాండురంగ స్వామి మాలధారణ ప్రత్యేకత ఇదే!



మద్యానికి బానిసైన వారిని ఆ వ్యసనం నుంచి బయటపడేలా చేసే దైవంగా ప్రసిద్ధి చెందిన ఉంతకల్లు పాండురంగ స్వామి! మద్యపాన విముక్తి క్షేత్రంలో ప్రసిద్ధి చెందిన పాండురంగని మాలధారణ! ఏకాదశి రోజు భక్తులతో నిండిపోయే ఆలయం!రుక్మిణీ సమేత పాండురంగ స్వామి ఆలయం ఎక్కడుంది?

అనంతపురం జిల్లా రాయదుర్గం ప్రాంతంలోని బొమ్మనహాళ్ సమీపంలో ఉన్న ఉంతకల్లు గ్రామంలో రుక్మిణీ సమేత పాండురంగ స్వామి కొలువై ఉన్నారు. ఈ ఊర్లో దాదాపు అందరూ పాండురంగస్వామి భక్తులే! ఆలయ స్థల పురాణం ప్రకారం పూర్వం ఉంతకల్లు గ్రామస్థులు మహారాష్ట్రలోని పండరీపురం పాండురంగ స్వామిని తరచూ దర్శించుకునేవారు. దూరాభారం కావడంతో భక్తులు తమ గ్రామంలోనే పాండురంగ స్వామి ఆలయం ఉండాలని సంకల్పించి, గ్రామస్థుల సహకారంతో ఈ ఆలయాన్నినిర్మించడం జరిగింది. 2005లో రుక్మిణీ సమేత పాండురంగ స్వామి ఆలయాన్ని ప్రారంభించారు. ఈ ఆలయ నిర్వహణను గ్రామస్థులే భక్తిశ్రద్ధలతో చూసుకోవడం విశేషం.పాండురంగడి మాల-- ఒక ప్రత్యేక సంప్రదాయంఉంతకల్లు రుక్మిణీ సమేత పాండురంగ స్వామి ఆలయానికి సాధారణ భక్తులతో పాటు మద్యపాన వ్యసనంతో బాధపడుతున్న వారు కూడా వస్తుంటారు. మద్యపానాన్ని విడిచి పెట్టాలనే దృఢ సంకల్పంతో వారు పాండురంగ స్వామి మాలధారణ చేస్తారు. స్థానికుల కథనం ప్రకారం, గతంలో మద్యానికి బానిసైన కొందరిని ఆలయానికి తీసుకువచ్చి మాలధారణ చేయించగా, స్వామివారిపై భక్తి, విశ్వాసంతో వారు మద్యపానాన్ని విడిచిపెట్టారని చెబుతారు. ఈ విషయాలన్నీ చుట్టుపక్కల ప్రాంతాలకు వ్యాపించడంతో పాండురంగ స్వామిపై భక్తుల విశ్వాసం మరింత పెరిగిందని ఆలయ అర్చకులు, గ్రామ పెద్దలు చెబుతారు.ఏకాదశి రోజు ఉంతకల్లులో భక్తుల సందడప్రతి మాసంలో వచ్చే రెండు ఏకాదశి పవిత్ర తిథుల సందర్భంగా ఉంతకల్లు పాండురంగ స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడుతుంది. ఆంధ్రప్రదేశ్‌తో పాటు కర్ణాటక, తమిళనాడు ప్రాంతాల నుంచి కూడా భక్తులు తరలివస్తుంటారు. మాలధారణ కోసం వచ్చే భక్తులు ఏకాదశికి ముందురోజు నుంచే గ్రామానికి చేరుకుంటారు.మాలధారణ విధానం మాలధారణ చేయాలనుకునే భక్తులకు ముందుగా టోకెన్లు అందిస్తారు. మాలలను అర్ధరాత్రి నుంచే స్వామివారి సన్నిధిలో ఉంచి భజనలు, పూజలు నిర్వహిస్తారు. తెల్లవారు జామున భక్తులు పవిత్ర స్నానం చేసి ఆలయ ప్రాంగణంలో వరుసలో నిలబడతారు. ఆలయ ప్రధాన అర్చకుల చేతుల మీదుగా పాండురంగ స్వామి మాలధారణ చేస్తారు.

మూడు ఏకాదశుల నియమం

మాలధారణ చేసిన భక్తులు తరువాత వచ్చే మూడు ఏకాదశి రాత్రులు ఉంతకల్లులోనే నిద్ర చేయడం ఈ సంప్రదాయంలోని ప్రత్యేకతగా చెబుతారు. భక్తులు తమ భక్తి, విశ్వాసానికి అనుగుణంగా నియమాలను పాటిస్తూ పాండురంగ స్వామిని సేవిస్తారు.

భక్తులకు గ్రామస్థుల అతిథి సత్కారం

ఏకాదశి సందర్భంగా వచ్చే భక్తులకు గ్రామస్థులు తమ శక్తిమేరకు ఉచిత భోజనం, వసతి కల్పించడం ఎంతో విశేషం. పాఠశాల, పంచాయతీ భవనం, గ్రామస్థుల ఇళ్లు, అవసరమైన చోట ఆరుబయట కూడా భక్తులకు వసతి కల్పిస్తారు. గ్రామస్థులంతా కలిసి వంటావార్పు చేసి భక్తులకు అన్నదానం చేయడం ఈ క్షేత్రంలోని సేవా భావానికి నిదర్శనం.ఒక వైపు భక్తి, మరోవైపు చెడు వ్యసనాన్ని విడిచి పెట్టాలనే సంకల్పం

ఉంతకల్లు పాండురంగ స్వామి క్షేత్రం భక్తులకు ఆధ్యాత్మిక విశ్వాసాన్ని మాత్రమే కాకుండా, మంచి జీవితం వైపు అడుగు వేయాలనే సంకల్పాన్ని కూడా గుర్తుచేసే పవిత్ర స్థలంగా స్థానికుల విశ్వాసంలో నిలిచింది. పాండురంగ స్వామి అనుగ్రహంతో అందరూ వ్యసనాలు విడిచి పెట్టి జీవితంలో మంచి మార్పుకు నాంది పలకాలని కోరుకుందాం. ఈ పాండురంగ ఆలయాన్ని మనం కూడా దర్శించి తరిద్దాం. పాండురంగ స్వామికి జై! రుక్మిణీ సమేత పాండురంగ స్వామికి జై!

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు

# కూర్మయంత్రంతో ప్రసిద్ధి చెందిన సూర్యక్షేత్రం తెలుగు నేలపై ఉన్న ఈ ఆలయ విశేషాలు మీకు తెలుసా?

తెలుగు రాష్ట్రాల్లో అరుదుగా కనిపించే సూర్య దేవాలయాలు. ఈ భానుని ఆలయంలో ఉత్తరాయణ పుణ్యకాలంలో స్వామి పాదాలను స్పృశించే సూర్య కిరణాలు. ఆలయ మధ్యభాగంలో వెలసి ఉన్న కూర్మయంత్రం మరో ప్రత్యేకత!ఆదివారం సూర్యవారం




ఆదివారం ఈ దేవుని కొలిస్తే పట్టిందల్లా బంగారమే! ప్రతిరోజు మనం ఏదో ఒక దేవుని పార్థిస్తూ ఉంటాము. సోమవారం శివుడు, మంగళవారం ఆంజనేయ స్వామి, బుధవారం వినాయకుడు, గురువారం రోజు సాయిబాబా, శుక్రవారం లక్ష్మీదేవిని, శనివారం వేంకటేశ్వర స్వామిని అంటూ ఇలా ప్రతిరోజు దేవుళ్లను ఆరాధిస్తూ ఉంటాము. మరి ఆదివారం ఏ దేవుడి పూజిస్తారో చాలా మందికి తెలియదు. అలాంటి వారు ఆదివారం రోజున సూర్య భగవానుని పూజిస్తే వారు పట్టిందల్లా బంగారమే అంటున్నారు ఈ సూర్య ఆలయ అర్చకులు. ఇంతకు ఈ అరుదైన సూర్య దేవాలయం ఎక్కడుంది? ఆ విశేషాలేంటో చూద్దాం.సూర్యనారాయణ స్వామి దేవాలయం ఎక్కడుంది?తెలుగు రాష్ట్రాల్లో సూర్య భగవానుని ప్రధాన దేవాలయాలు అరుదుగా కనిపిస్తాయి. అలాంటి అరుదైన సూర్య క్షేత్రాల్లో ఒకటిగా కర్నూలు జిల్లా నందికొట్కూరు లోని శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయం భక్తుల కోరికలు తీరుస్తూ వారి పాలిట కొంగు బంగారమై విరాజిల్లుతోంది.చారిత్రక నేపథ్యం

ఈ అరుదైన సూర్య దేవాలయం 13 వ శతాబ్దం కాలంలో సిరిసింగరాయుడు అనే రాజు నిర్మించినట్లుగా ఆలయంలోని శాసనాల ద్వారా తెలుస్తోంది. దాదాపు వెయ్యి సంవత్సరాల చరిత్ర కలిగిన పురాతనమైన ఈ ఆలయాన్ని దర్శించి సూర్య భగవానుని పూజిస్తే అనారోగ్య సమస్యలు తొలగుతాయని విశ్వాసం. స్థానిక చరిత్ర, స్థలపురాణం ప్రకారం, సుమారు 13వ శతాబ్దంలో చోళవంశానికి చెందిన సిరిసింగరాయలు అనే రాజు ఈ ప్రాంతానికి వేటకు వచ్చిన సమయంలో చెట్టు నీడన విశ్రాంతి తీసుకుంటుండగా సూర్యభగవానుడు స్వప్నంలో దర్శనమిచ్చి, తనకు అక్కడ ఆలయం నిర్మించమని ఆదేశించాడని చెబుతారు. ఆ దైవాజ్ఞను అనుసరించి సూర్యనారాయణ స్వామికి అరణ్యంలో ఈ ఆలయం నిర్మించారని ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది.అలరించే అరుదైన దృశ్యం

ఈ క్షేత్రానికి చారిత్రకంగా, ఆధ్యాత్మికంగా ఎంతో విశిష్టమైన ప్రాధాన్యం ఉంది. మకర సంక్రాంతి నుంచి వచ్చే ఉత్తరాయణ పుణ్యకాలంలో ఉదయ భానుని కిరణాలు స్వామి వారి పాదాలను తాకేలా ఆలయ నిర్మాణం ఉండటం ఈ క్షేత్రం యొక్క ప్రత్యేకత!కూర్మయంత్రం -- ఆలయ విశిష్టత

ఆలయ మధ్యభాగంలో కూర్మయంత్రం ఉండటం మరో ప్రత్యేకత. ఇక్కడ సూర్యారాధన చేయడం వల్ల శుభ ఫలితాలు కలుగుతాయని అర్చకులు, భక్తుల విశ్వాసం. కాలక్రమంలో ఆలయం శిథిలావస్థకు చేరుకున్న ప్పటికీ, భక్తుల కృషితో ఆలయ జీర్ణోద్ధరణ జరిగి, తిరిగి పునర్వైభవాన్ని సంతరించుకుంది.ఆలయ విశేషాలు - మూలవిరాట్టు దర్శనం

గర్భాలయంలో వెలసిన శ్రీ సూర్యనారాయణ స్వామివారు కుడిచేతిలో తెల్లని పద్మాన్ని ధరించి, ఎడమచేతితో అభయముద్రలో భక్తులకు దర్శనమిస్తారు.పూజోత్సవాలు

నందికొట్కూరు సూర్యనారాయణ స్వామి దేవాలయంలో ప్రతి రోజూ నాలుగు కాలాల్లో నిత్య పూజలు సాంప్రదాయ రీతిలో జరుగుతాయి. ప్రతి ఆదివారం రోజు స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు జరుగుతాయి. ఇక ఈ ఆలయంలో రథసప్తమి ప్రధాన పండుగ.రథసప్తమి ఉత్సవం

ప్రతి సంవత్సరం మాఘశుద్ధ సప్తమిని రథసప్తమిగా జరుపుకుంటాం. ఈ రథసప్తమి పర్వదినం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, స్వామివారి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహిస్తారు. అంతేకాదు ఈ సందర్భంగా ఆలయంలో సూర్య భగవాన్ హోమాలు, స్వామి వారి ఊరేగింపు కార్యక్రమాలు, అన్నదానం, రథోత్సవం వంటి కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. ఈ ఉత్సవాల్లో పాల్గొనడానికి పరిసర ప్రాంతాలు, జిల్లాల నుంచి అనేక మంది భక్తులు తరలి వచ్చి ఉత్సవాల్లో పాల్గొని సూర్యనారాయణ స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు.ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్!

ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్! అని శాస్త్రం చెబుతోంది. ఆరోగ్యానికి సూర్యభగవానుడు అధిపతి అని మన సంప్రదాయం చెబుతుంది. సూర్య నమస్కారాలు మన భారతీయ యోగ సంప్రదాయంలో ప్రాధాన్యమైన సాధనగా ఉన్నాయి.ప్రత్యక్ష దైవంప్రతిరోజూ తూర్పున ఉదయించే సూర్యుడు మానవాళికి కనిపించే ప్రత్యక్ష దైవం. ఈ ప్రత్యక్ష దైవం చీకటి ఎంత ఉన్నా వెలుగు తప్పక వస్తుందని, కాలం ఎంత కఠినమైనా ముందుకు సాగాలనే ఒక గొప్ప సందేశాన్ని అందిస్తాడు.ఎలా చేరుకోవాలి?కర్నూలు నుంచి ఆత్మకూరు వెళ్లే మార్గంలో సుమారు 35 కి.మీ. దూరంలో నందికొట్కూరు ఉంటుంది. ఈ పట్టణంలోనే శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయం వెలసి ఉంది. జీవితంలో ఒక్కసారైనా తప్పకుండా దర్శించాల్సిన ఆలయం నందికొట్కూరు శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయం. మనం కూడా నందికొట్కూరు శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయాన్ని దర్శించి ఆయురారోగ్య ఐశ్వర్యాలను పొందుదాం. ఓం శ్రీ సూర్యనారాయణ స్వామినే నమః!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంత వరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# తలుపులు మూసినా దోమలు వస్తున్నాయా? - అసలు కారణం మీ ఇంట్లోనే ఉందట!



తలుపులు మూసినా, కిటికీలకు మెష్?లు పెట్టినా దోమలు ఎక్కడి నుంచి వస్తున్నాయో అర్థం కాదు. ఇక సాయంత్రం అయ్యిందంటే చాలు.. ఇంట్లో వాటి దండయాత్ర మొదలవుతుంది. నిజానికి దోమలను బయట ఎక్కడో వెతకాల్సిన అవసరం లేదని, ఇంటి ఆవరణలో పగిలిన కొబ్బరి చిప్పలు, కప్పుల్లో నిల్వ ఉండే నీరు, పూల కుండీ కింద ప్లేట్, పాత టైరు, మూతలేని నీటి ట్యాంకు, ఇవన్నీ దోమలకు ఆశ్రయాలే అంటున్నారు నిపుణులు.

ఎందెందు వెతికినా :పూల కుండీల కింద ప్లేట్లలో రెండు, మూడు రోజుల పాటు నీరు నిల్వ ఉంటే దోమలు గుడ్లు పెడతాయంటున్నారు నిపుణులు.

ఓవర్?హెడ్? ట్యాంకులు, సింటెక్?లలో మూత సరిగా లేకపోతే దోమలకు కేంద్రాలుగా మారే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, ఖాళీ డబ్బాల్లో నిలిచిపోయే వర్షపు నీటిలో దోమలు పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు.

ఫ్రిజ్? వెనుక ట్రేలో నీరు నిల్వ ఉంటే, అందులో దోమలు గుడ్లు పెట్టేందుకు ఆస్కారం ఉందని తెలియజేస్తున్నారు.

కూలర్లలో నీరు తరచూ మార్చకపోతే దోమలు పెరిగే ప్రమాదం ఉందని వివరిస్తున్నారు.

పక్షులు, పెంపుడు జంతువులకు పెట్టే నీటి పాత్రల్లో కూడా ఉంటాయని చెబుతున్నారు.

'ఏవండోయ్ శ్రీవారూ! వినండోయ్ శ్రీమతిగ—ారూ!' - ఈ సింపుల్ టిప్స్?తో మరింత అనుబంధం!ప్రాణాలు తోడేస్తాయి :డెంగీ : అధిక జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పులు, ప్లేట్?లెట్స్ తగ్గడంగున్యా : తీవ్రమైన కీళ్ల నొప్పులుమలేరియా : జ్వరం, వణుకు, బలహీనతఏం చేద్దాం :నీరు నిల్వ ఉండకుండా చూడాలి.ట్యాంకులకు మూతలు తప్పనిసరి.

పూల కుండీలలోని నీటిని తరచూ మార్చాలి.

పాత టైర్లు, ఖాళీ డబ్బాలు తొలగించాలి.

కిటికీలకు మెష్?లు ఏర్పాటు చేయాలి.

చిన్నారులు, వృద్ధులు దోమ తెరలు ఉపయోగించాలిసాయంత్రం పూర్తిగా శరీరాన్ని కప్పే దుస్తులు ధరించాలి.దోమల నియంత్రణకు మందులు పిచికారీ చేయడం ఒక్కటే పరిష్కారం కాదు. ప్రతి కుటుంబం తమ ఇంటి చుట్టూ పరిశుభ్రత పాటించాలి. నీరు నిల్వ లేకుండా చూడడం అత్యంత ముఖ్యం. వారానికో రోజు ఇంటి చుట్టూ పరిశీలించి నీరు నిల్వ మందులు పిచికారీ చేయడం ఒక్కటే పరిష్కారం ఉన్న ప్రదేశాలను శుభ్రం చేయాలి. ఇంటి పైకప్పు, వెనుక భాగం, బాల్కనీ, పూల కుండీల్లో నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోఎకిటికీలకు మెష్?లు ఏర్పాటు చేయాలి.

—ాలి. దోమల ఉత్పత్తికి ప్రత్యేకించి వర్షాకాలం ఎంతో అనుకూలం. ఈ సమయంలోనే ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలి. దోమల నియంత్రణకు చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు కూడా సహకరించాలి.- డాక్టర్ నిర్మలా గ్లోరి, ప్రధాన వైద్యాధికారిణి, విజయవాడ నగరపాలక సంస్థఇది మీకు తెలుసా? :నిల్వనీటిలో దోమ గుడ్డు పెట్టిన తరువాత లార్వా, ప్యూపా దశలు దాటి రోజుల వ్యవధిలోనే దోమగా మారుతుందని నిపుణులు చెబుతున్నారు.పాత్ర అడుగున తడిగా ఉన్న మురికి, సన్నని నీటి పొరలోనూ దోమ గుడ్లు ఉండే అవకాశం ఉందని అంటున్నారు.

డెంగీ వ్యాధిని వ్యాపింపజేసే ఎడిస్? దోమ ఎక్కువగా ఇంటి పరికిటికీలకు మెష్?లు ఏర్పాటు చేయాలి.

సరాల్లోని స్వచ్ఛమైన నిల్వ నీటిలోనే పెరుగుతుందని తెలియజేస్తున్నారు.

చీటూజు : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు

# పట్టాల పంపిణీతో 26వేల పేద కుటుంబాలకు భరోసా

- డబుల్ ఇంజన్ సర్కార్‌తో పేదలకు వందల రెట్ల లబ్ది
- ఎన్టీఆర్ జిల్లాలో ఇంటి పట్టాలు పంపిణీ చేసిన సీఎం చంద్రబాబు
- రూ.28,112 కోట్ల విలువైన 707 ఎకరాల భూములకు హక్కులు
- విమెన్ వర్క్ ఫోర్సులో అగ్రస్థానంలో విశాఖ, విజయవాడ
- కూటమి ప్రభుత్వ ప్రతి అడుగూ స్వర్ణాంధ్ర సాధన వైపే
- ప్రభుత్వం చేసే అభివృద్ధికి అడ్డు పడటమే గొడ్డలి పార్టీ పని
- విజయవాడలో 'పేదలకు పట్టాభిషేకం' బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**విజయవాడ, సెప్టెంబరు 30:** ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రజలు వేసిన ప్రతీ ఓటుకూ న్యాయం చేస్తూ ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ జెట్ స్పీడుతో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ ముందుకు వెళ్తోందని వ్యాఖ్యానించారు. విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో నిర్వహించిన పేదలకు పట్టాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్న సీఎం దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న భూములకు హక్కులు కల్పిస్తూ పేదలకు పట్టాలు పంపిణీ చేశారు. బహిరంగ సభలో ఏర్పాటు చేసిన ర్యాంపుపై మంత్రులు సత్యకుమార్ యాదవ్, నాదెండ్ల మనోహర్ తో కలిసి నడుస్తూ ప్రజలకు అభివాదం చేశారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి సీఎం ప్రసంగించారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ.." విశాఖపట్నంలో 28 వేల మందికి, మంగళగిరిలో 5,800 కుటుంబాలకు భూములపై హక్కులు కల్పిస్తూ పట్టాలు ఇచ్చాం. ఇప్పుడు విజయవాడలో 26,401 వేల మంది కుటుంబాలకు పట్టాలు ఇస్తున్నాం. మొత్తం కలిపి ఇప్పటి వరకూ 60 వేల మంది పేదలకు పట్టాలు ఇవ్వటం నా అదృష్టంగా భావిస్తున్నాను. రూ.52 వేల కోట్ల విలువైన భూముల్ని పేదలకు ఇవ్వటం సంతోషంగా ఉంది. పేదలకు జరుగుతున్న పట్టాభిషేకం ఇది. విజయవాడలో ఇస్తున్న భూముల విలువ రూ.28,112 కోట్లుగా ఉంది. 707 ఎకరాల్లోని 34 లక్షల చదరపు గజాల స్థలానికి పేదలకు హక్కులు కల్పించాం. ఒక్కో స్థలం విలువ రూ.50 లక్షల నుంచి రూ.2 కోట్ల వరకూ ఉంటుంది. ఇదే పేదల ఆత్మగౌరవానికి కూటమి ప్రభుత్వం చేస్తున్న పట్టాభిషేకం. దశాబ్దాలుగా పేదలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను చూసి చలించి మీ స్థలాలకు హక్కుల కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నాం. ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో పేదలకు పట్టాలు వచ్చేలా కృషి చేసిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు అభినందనలు తెలియచేస్తున్నా. గత పాలనలో ఐదేళ్ల పాటు విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టాం, ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటాం. ప్రభుత్వం ఇచ్చిన పట్టాలను భవిష్యత్తు కోసం జాగ్రత్తగా కాపాడుకోవాలని అందరికీ సూచిస్తున్నాను. రాష్ట్రంలో దశాబ్దాలుగా ఉన్న భూ సమస్యల్ని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ ముందుకు వెళ్తున్నాం. విశాఖ, వట్టిచెరుకూరు, కంగుమంది, కైకలూరు, అమలాపురం లాంటి చోట్ల ఉన్న ఈ తరహా సమస్యల్ని పరిష్కరించి పట్టాలు ఇచ్చాం." అని ముఖ్యమంత్రి అన్నారు.

**అభివృద్ధికి గొడ్డలి పార్టీ అడ్డంకులు :** "2019-24లో గత పాలకులు ప్రతి ఇంట్లోనూ ఆస్తుల వివాదాలు సృష్టించారు. పట్టాదారు పాస్ పుస్తకాలపై వారి బొమ్మలేసుకున్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టుతో ఇబ్బందులు సృష్టించారు. సర్వేరాళ్లపై బొమ్మలు వేసుకోడానికి రూ.800 కోట్లు ఖర్చు చేశారు. ఆ డబ్బులు ఉంటే పేదలకు మరింత సంక్షేమం జరిగేది. ఇప్పుడు కూటమి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో భూములన్నిటిని రీసర్వే చేసి రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నాం. ఎలాంటి వివాదాలు లేని కొత్త వ్యవస్థను తీసుకువచ్చేలా ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. సంక్షేమం- అభివృద్ధి- సంపద సృష్టి అనేది నిరంతరం జరిగేలా వివిధ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నాం. ఇప్పటికే రూ.1.50 లక్షల కోట్లు అభివృద్ధికి ఖర్చు చేశాం. వైసీపీ రాక్షసులు పట్టిసీమ ప్రాజెక్టుకు అడ్డంపడ్డారు. కానీ పట్టుదలతో ప్రాజెక్టు పూర్తి చేసి ఇప్పటికే 490 టీఎంసీల నీటిని తీసుకువచ్చాం. ఎల్‌నినో కారణంగా కృష్ణా నదిలో శ్రీశైలం, ప్రకాశం బ్యారేజీకి నీరే రాలేదు. పట్టిసీమ నుంచి నీరు తెచ్చి డెల్టా ప్రాంతానికి నీరు ఇచ్చాం. విజయవాడకు కూడా నీటి సమస్య లేకుండా చేయగలిగాం. గోదావరి నదిలో ఈ ఏడాది ఇప్పటి వరకూ 1400 టీఎంసీల నీరు సముద్రంలోకి వెళ్లాయి. రోజుకు 75 టీఎంసీల నీరు సముద్రంలోకి వెళ్తోంది. అందులో ఓ 100 టీఎంసీలు తెచ్చుకుంటే అంతా సస్యశ్యామలం అవుతుంది. పోలవరం ప్రాజెక్టును వచ్చే ఏడాదికి పూర్తి చేసి గ్రావిటీపై తీసుకువస్తాం. కృష్ణా డెల్టాలో పొదుపు చేసిన నీటిని రాయలసీమ ప్రాంతానికి ఇస్తాం. అన్ని ప్రాంతాలకూ తాగు, సాగునీరు ఇవ్వాలన్నదే మా లక్ష్యం. మనతో పాటు మన పొరుగు రాష్ట్రాల వారు కూడా బాగుండాలన్నదే మా సిద్దాంతం. గోదావరి - కావేరి నదుల అనుసంధానం జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు నీటి కొరతే రాదు. వచ్చే మూడేళ్లలో రూ.35 వేలకోట్లతో 36 ప్రాజెక్టులు పూర్తి చేస్తాం. 2028 కృష్ణా పుష్కరాల నాటికి కృష్ణా-గోదావరి నీళ్లు పుష్కలంగా మనకు వస్తాయి" అని సీఎం వ్యాఖ్యానించారు.

**మహిళా వర్క్ ఫోర్సులో ఏపీ కీలకం :** "అభివృద్ధి భవిష్యత్తులో సంపద సృష్టికి అవసరం. అభివృద్ధి- సంక్షేమమే కూటమి ప్రభుత్వానికి రెండు కళ్లు. ప్రజల ఆదాయాన్ని పెంచేలా మా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. పేదల సంక్షేమం మా మొదటి ప్రాధాన్యం ఇస్తున్నాం. ఠంచనుగా మొదటి తేదీనే వారికి పెన్షన్ ఇస్తున్నాం. స్త్రీశక్తి ద్వారా ఆడబిడ్డలకు డబ్బులు ఆదా అవుతున్నాయి. గత పాలకులు రూ.32 వేల కోట్ల మేర విద్యుత్ ఛార్జీల భారం వేశారు. మేం ట్రూ డౌన్ చేసి విద్యుత్ భారం తగ్గించాం. కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇచ్చాం. ఆ మాట నిలబెట్టుకున్నాం. అన్నా క్యాంటీన్ ద్వారా పేదల కడుపు నింపేలా మేం చర్యలు తీసుకుంటున్నాం. మత్స్యకారుల సేవలో, ఆటోడ్రైవర్ల సేవలో, నేతన్నల సేవలో కార్యక్రమాల ద్వారా ఆయా వర్గాలకు చేయూత అందుతోంది. వడ్డెర్లు, గీత కార్మికులకు కూడా సహకారం అందిస్తున్నాం. పేదల జీవితాల్లో వెలుగులు నింపేలా పీ4 కార్యక్రమం తీసుకువచ్చాం. కుప్పంలో ఓ సాధారణ మహిళను టీవీఎస్ కంపెనీ దత్తత తీసుకుంది. నిన్నటి వరకూ కూలీగా ఉన్న ఆ మహిళ ఇటుకల బట్టీ యూనిట్ ను ఏర్పాటు చేసుకుని 20 మందికి ఉపాధి అందిస్తోంది. కేంద్ర గణాంకశాఖ విమెన్ వర్క్ ఫోర్సుపై ఓ నివేదిక విడుదల చేసింది. విశాఖ మొదటి స్థానంలో ఉంది. ప్రతీ వంద మందిలో 42 మంది మహిళలు ఉన్నారు. విజయవాడలో ప్రతీ వంద మందిలో 37 మంది పనిచేస్తున్నట్టు వెల్లడైంది. పారిశ్రామిక వేత్తలుగా ప్రతీ వంద మందిలో 30 శాతం మంది మహిళలే ఉన్నారు. రాష్ట్రంలో డ్వాక్రా మహిళలు ఉత్పత్తి చేస్తున్న ఉత్పత్తులను స్వయం బ్రాండ్ కింద మార్కెటింగ్ చేయిస్తున్నాం. ఇప్పటికే 5.5 లక్షల ఇళ్లు పూర్తి చేసి లబ్దిదారులకు అందించే వచ్చే ఏడాదిలోగా మరో 5.5 లక్షల ఇళ్లు ఇస్తాం. పేదలందరికీ ఇంటిజాగా, ఇల్లు, తాగునీటికి కుళాయి ఉండేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని" సీఎం వ్యాఖ్యానించారు.

**గ్లోబల్ సిటీస్ ఇండెక్స్‌లో ఏపీ నగరాలు :** పురాణ కాలంలో రాజులు యజ్ఞాలు చేస్తే రాక్షసులు అడ్డుపడే వారు. ఇప్పుడు గొడ్డలి పార్టీ అదే పనిచేస్తోంది. పేదలకు పట్టాలు ఇస్తుంటే ఎలా ఇస్తారంటూ గొడ్డలి పార్టీ అడ్డుపడుతోంది. ఇలా ఏ పనిచేసినా ఆ పార్టీ నేతలు అడ్డుపడుతున్నారు. అమరావతి ప్రజా రాజధాని నిర్మాణాన్ని కూడా ఆ పార్టీ అడ్డుకుంటోంది. ప్రపంచ బ్యాంకులు లేఖలు రాశారు. చెరుకు తోటలు తగులబెట్టారు. ఇలా నానా విన్యాసాలు చేశారు. రాజధాని నిర్మాణానికి నిధులు రాకుండా అడ్డుకునేందుకు ప్రపంచబ్యాంకుకు లేఖలు రాశారు. చెరుకు తోటలు తగలబెట్టారు. నానా విన్యాసాలు చేశారు. మూడు రాజధానులని, అమరావతి శ్మశానమని వ్యాఖ్యలు చేశారు. పార్లమెంటులో అమరావతికి చట్టబద్దత వచ్చిన రోజే మావిగన్ అంటూ కొత్త ఆటలు మొదలు పెట్టారు. మావిగన్ అంటే విజయవాడలో ఉన్నవారికైనా అర్థం అయ్యిందా అని ప్రశ్నిస్తున్నా. ఎవరికి ఇష్టం ఉన్నా లేకపోయినా అమరావతి అత్యుత్తమ రాజధాని నగరంగా తయారవుతుంది. విజయవాడకు, అమరావతికి అందం తెచ్చిపెట్టేది నీళ్లే. ఇది బ్లూ సిటీ, 50 శాతం పచ్చదనంతో కళకళలాడేలా నగర నిర్మాణం జరుగుతోంది. రాజధాని అమరావతిలో వినియోగించే విద్యుత్ అంతా గ్రీన్ ఎనర్జీనే. నెట్ జీరోగా నగరాన్ని తీర్చిదిద్దుతున్నాం. విజయవాడ, గుంటూరులో భూములకు విలువ పెరిగింది. ఇన్నర్ రింగ్ రోడ్డు, అవుటర్ రింగ్ రోడ్ల ద్వారా కనెక్టివిటీ పెరుగుతుంది. బుల్లెట్ ట్రైన్ సహా, 4 లేన్ రైల్వే లైన్ వస్తుంది. అమరావతి-విజయవాడ-గుంటూరు ఒకే నగరంగా తయారవుతాయి. మన విజయవాడ ప్రపంచంలోని వెయ్యి నగరాల్లో చోటు సంపాదించింది. నాణ్యమైన జీవన ప్రమాణాలు, మానవ వనరులు, పర్యావరణం లాంటి అంశాల్లో విజయవాడ, గుంటూరు, నెల్లూరు, విశాఖ చోటు సంపాదించాయి. విజయవాడ నగరంలో కాలుష్యం లేకుండా వాటర్ స్ప్రేయింగ్ చేయిస్తున్నాం. విజయవాడ ఎయిర్ పోర్టులో కొత్త టెర్మినల్ తో అత్యద్భుతంగా తీర్చిదిద్దుతున్నాం. మచిలీపట్నంలో గోవాషిప్ యార్డు షిప్ బిల్డింగ్ సెంటర్ నిర్మిస్తోంది. రూ.8 వేల కోట్ల పెట్టుబడులతో ఈ నౌకా నిర్మాణ కేంద్రం ఏర్పాటు చేస్తుంది. ప్రకాశం బ్యారేజి ఎగువన దిగువన వైకుంఠపురం, చోడవరం దగ్గర బ్యారేజీలను నిర్మించి నీటిని నిల్వచేస్తాం. అమరావతికి కనెక్టివిటీ పెరిగేలా వెస్ట్ బైపాస్ తో పాటు మరో బ్రిడ్జి కూడా నిర్మాణం చేస్తాం. రూ.50 వేల కోట్లతో పట్టణాల్లో అభివృద్ధి కార్యక్రమాలు మొదలు పెట్టాం. గ్రామీణ ప్రాంతాల్లో రూ.11 వేల కోట్లతో పనులు ప్రారంభించాం ఒక్క కియా ప్రాజెక్టు అనంతపురంలో, వెలిగొండ మార్కాపురంలో, భోగాపురం విజయనగరంలో మార్పులు తీసుకువస్తున్నాయి. అమరావతి ఈ ప్రాంతంలో భూముల రేట్లు పెరిగాయి. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రోడ్, రైల్ నెట్వర్క్‌లు పూర్తై అవకాశాలను అందిపుచ్చుకోవాలి" అని ముఖ్యమంత్రి అన్నారు.

**పేటిఎం బ్యాచ్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి :** "2019-24 మధ్య కాలంలో విభజన కంటే ఎక్కువగా రాష్ట్రంలో విధ్వంసం జరిగింది. ఇప్పుడు ఆ కష్టనష్టాలను అధిగమించి వికాసం వైపు మనం ముందడుగు వేస్తున్నాం. ప్రతీ అడుగు స్వర్ణాంధ్ర సాధన దిశగా వేసుకుంటూ ముందుకు వెళున్నాం. ఇక ఎవరి వల్లా రాష్ట్రం నష్ట పోకూడదనే కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపటమే లక్ష్యంగా మేం పనిచేస్తున్నాం. మంచి చేసే ప్రభుత్వాన్ని గుర్తించాలని ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రజా బలమే శ్రీరామ రక్షగా 2024లో మేం అధికారంలోకి వచ్చాం. గొడ్డలి పార్టీని చిత్తుగా ఓడించి శాశ్వతంగా సమాధి చేయాలని కోరుతున్నా .ప్రభుత్వం చేసిన మంచి గురించి ప్రజలు సామాజిక మాధ్యమాల్లో పంచుకోవాలి. పేటిఎం బ్యాచ్‌ల రీల్స్‌తో సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారు. లబ్ధిపొందిన వారంతా అనుభవాలు పంచుకుంటే సోషల్ మీడియా బద్దలవుతుంది. గతంలో సీఈఓ సీఎం అని పిలిచినా కలగని ఆనందం వాటర్ మాన్ అంటూ చేసిన వ్యాఖ్యతో కలిగింది. పలు సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి సాగునీరు, తాగు నీరందిస్తున్నందుకు వాటర్ మాన్ అంటూ పత్రికలు రాశాయని" సీఎం వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, నాదెండ్ల మనోహర్ సహా ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

## 'ప్రజాపాలన కాదు.. ప్రతీకార పాలన'.. బోయినపల్లి బీఆర్ఎస్ నేతల అరెస్టుపై కొంకటి శేఖర్ ఆగ్రహం



సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో బోయినపల్లి మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకోవడంపై ఆ పార్టీ నాయకుడు కొంకటి శేఖర్ మండిపడ్డారు. ఉదయం 4 గంటలకే నాయకులను అరెస్టు చేయడం దారుణమని ఆయన విమర్శించారు.
సీఎం సభ నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీల నాయకులు, ప్రజాస్వామ్యవాదులు సభ వద్ద నిరసన వ్యక్తం చేయకుండా ముందస్తు అరెస్టులు చేస్తున్నారని కొంకటి శేఖర్ ఆరోపించారు.
'ప్రజాపాలన' అని చెబుతూ మరోవైపు 'ప్రతీకార పాలన' సాగిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రాజకీయ కార్యక్రమాల కోసం ప్రజాధనాన్ని వినియోగిస్తున్నారని ఆయన ఆరోపించారు. అధికారంలో ఉన్నామనే కారణంతో పోలీసుల ద్వారా బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేయిస్తున్నారని విమర్శించారు.బీఆర్ఎస్ ప్రజల సమస్యలపై పోరాటాన్ని కొనసాగిస్తుందని కొంకటి శేఖర్ తెలిపారు. రాష్ట్రంలో ప్రజలు తిరిగి కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు.పలువురు బీఆర్ఎస్ నేతల అరెస్టు
బోయినపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారిలో కొంకటి శేఖర్, దేశాయిపల్లి సర్పంచ్ నిమ్మ శ్రీనివాస్‌రెడ్డి, మన్వాడ సర్పంచ్ కట్ట గోవర్ధన్, బీఆర్ఎస్ యువజన నాయకులు మల్లారపు చందు, దూస మధు, వర్ధవెల్లి మాజీ సర్పంచ్ రాజు, తిరుపతి, తోంటి మధుకర్, నాగుల శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ మోతె ఎల్లారెడ్డి, గురిజాల కోటి, కోనుకటి చంద్రయ్య ఉన్నారు.

## ఉచిత బస్ టికెట్ అడిగిన విద్యార్థిని జెండర్ ప్రశ్నించిన కండక్టర్‌పై కేసు నమోదు



**తిరువనంతపురం:** ఒక విద్యార్థిని ఆర్టీసీ బస్సులో ప్రయాణించింది. ఉచిత టికెట్ ఇవ్వాలని అడిగింది. అయితే ఆ యువతి డ్రెస్ వల్ల అబ్బాయిగా కండక్టర్ పొరపాటుపడ్డాడు. ఈ నేపథ్యంలో జెండర్ ఏమిటని ప్రశ్నించాడు. కండక్టర్‌పై ఆ యువతి ఫిర్యాదు చేయడంతో సస్పెండ్ చేయడంతోపాటు కేసు నమోదు చేశారు. కేరళలోని కొచ్చి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శనివారం ఇంటర్ విద్యార్థిని తన స్నేహితులతో కలిసి నార్త్ పరావూర్ నుంచి కొచ్చికి వెళ్లే ఆర్టీసీ బస్సులో ప్రయాణించింది. ఆ రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని అమలు చేస్తున్నారు.
కాగా, ఆలయ సందర్శన అనంతరం ఆ అమ్మాయి తలనీలాలు సమర్పించడంతో పాటు టీ షర్ట్, జీన్స్ ధరించింది. దీంతో బస్సు కండక్టర్ ఆమెను అబ్బాయిగా పొరబడి రూ.15 టికెట్ ఇచ్చాడు. అయితే ఆ విద్యార్థిని తనకు జీరో టికెట్ ఇవ్వాలని అడిగింది. ఈ నేపథ్యంలో ఆమె జెండర్ ఏమిటని కండక్టర్ అడిగాడు. ఆమె అమ్మాయి అని తనకు ఎలా తెలుస్తుందని ప్రశ్నించాడు. చిన్న వాగ్వాదం తర్వాత జీరో టికెట్ ఇచ్చాడు.మరోవైపు ఆర్టీసీ బస్సు కండక్టర్ తన జెండర్ అడిగి అవమానించినట్లు ఆ యువతి ఆరోపించింది. ఆర్టీసీ అధికారులతో పాటు పోలీసులకు ఆమె ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో ఆర్టీసీ విజిలెన్స్ విభాగం ప్రాథమిక విచారణ జరిపింది. ఆ తర్వాత కండక్టర్ మహేష్‌ను సస్పెండ్ చేశారు. పోలీసులు కూడా ఆయనపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అయితే ఆ విద్యార్థిని తాను అవమానించినట్లుగా వచ్చిన ఆరోపణలను కండక్టర్ మహేష్ ఖండించారు. కేవలం అపార్థం వల్ల ఈ సంఘటన జరిగినట్లు తెలిపారు. ఆ విద్యార్థినిని అబ్బాయిగా భావించడం వల్లే మొదట రూ.15 టికెట్ ఇచ్చానని చెప్పారు. తాను అమ్మాయి అని ఆమె స్పష్టం చేసిన తర్వాత, దానికి బదులుగా జీరో టికెట్ ఇచ్చినట్లు వివరించారు. ఆ యువతి ఫిర్యాదు చేయడంతో సస్పెండ్ చేయడంతోపాటు కేసు నమోదు చేశారు. కేరళలోని కొచ్చి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శనివారం ఇంటర్ విద్యార్థిని తన స్నేహితులతో కలిసి నార్త్ పరావూర్ నుంచి కొచ్చికి వెళ్లే ఆర్టీసీ బస్సులో ప్రయాణించింది.ఆ యువతి ఆరోపించింది. ఆర్టీసీ అధికారులతో పాటు పోలీసులకు ఆమె ఫిర్యాదు చేసింది. ఆ విద్యార్థినిని అబ్బాయిగా భావించడం వల్లే మొదట రూ.15 టికెట్ ఇచ్చానని చెప్పారు. తాను అమ్మాయి అని ఆమె స్పష్టం చేసిన తర్వాత, దానికి బదులుగా జీరో టికెట్ ఇచ్చినట్లు వివరించారు. ఆ యువతి ఫిర్యాదు చేయడంతో సస్పెండ్ చేయడంతోపాటు కేసు నమోదు చేశారు. కేరళలోని కొచ్చి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఈ నేపథ్యంలో ఆర్టీసీ విజిలెన్స్ విభాగం ప్రాథమిక విచారణ జరిపింది. ఆ తర్వాత కండక్టర్ మహేష్‌ను సస్పెండ్ చేశారు. పోలీసులు కూడా ఆయనపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అయితే ఆ విద్యార్థిని తాను అవమానించినట్లుగా వచ్చిన ఆరోపణలను కండక్టర్ మహేష్ ఖండించారు. కేవలం అపార్థం వల్ల ఈ సంఘటన జరిగినట్లు తెలిపారు.
ఆమె జెండర్ ఏమిటని కండక్టర్ అడిగాడు. ఆమె అమ్మాయి అని తనకు ఎలా తెలుస్తుందని ప్రశ్నించాడు. చిన్న వాగ్వాదం తర్వాత జీరో టికెట్ ఇచ్చాడు.మరోవైపు ఆర్టీసీ బస్సు కండక్టర్ తన జెండర్ అడిగి అవమానించినట్లు ఆ యువతి ఆరోపించింది. ఆర్టీసీ అధికారులతో పాటు పోలీసులకు ఆమె ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో ఆర్టీసీ విజిలెన్స్ విభాగం ప్రాథమిక విచారణ జరిపింది. ఆ రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని అమలు చేస్తున్నారు. ఆలయ సందర్శన అనంతరం ఆ అమ్మాయి తలనీలాలు సమర్పించడంతో పాటు టీ షర్ట్, జీన్స్ ధరించించి. దీంతో బస్సు కండక్టర్ ఆమెను అబ్బాయిగా పొరబడి రూ.15 టికెట్ ఇచ్చాడు. అయితే ఆ విద్యార్థిని తనకు జీరో టికెట్ ఇవ్వాలని అడిగింది. ఈ నేపథ్యంలో ఆమె జెండర్ ఏమిటని కండక్టర్ అడిగాడు. ఆమె అమ్మాయి అని తనకు ఎలా తెలుస్తుందని ప్రశ్నించాడు.కాగా, ఆలయ సందర్శన అనంత రం ఆ అమ్మాయి తలనీలాలు సమర్పించడంతో పాటు టీ షర్ట్, జీన్స్ ధరించించి. దీంతో బస్సు కండక్టర్ ఆమెను అబ్బాయిగా పొరబడి రూ.15 టికెట్ ఇచ్చాడు. అయితే ఆ విద్యార్థిని తనకు జీరో టికెట్ ఇవ్వాలని అడిగింది. అలాగే టీ షర్ట్, జీన్స్ ధరించడంతోపాటు గుండుతో ఉన్న ఆ విద్యార్థిని పక్కనే కూర్చున్న మహిళా ప్రయాణికురాలు కూడా మొదట్లో అబ్బాయిగా పొరబడారని కండక్టర్ మహేష్ తెలిపారు. ఆ అమ్మాయి పట్ల తాను ఎలాంటి అసభ్యకరమైన లేదా అవమానకరమైన భాష ఉపయోగించ చలేదని చెప్పారు.
కొందరు ప్రయాణికులు కూడా పోలీసులకు వాంగ్మూలాలు ఇచ్చారని వివరించా రు. ఈ కేసులో తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోగలననే నమ్మకం తనకు ఉన్నదని ఆ కండక్టర్ మీడియాతో అన్నారు.

## వయస్సు పెరుగుతుంటే చర్మం ఆరోగ్యంగా, యవ్వనంగా ఉండాలంటే ఏం చేయాలి

వయస్సు పెరగడం అనేది సహజమైన జీవ ప్రక్రియ. అయితే వయసు పెరుగుతున్న కొద్దీ చర్మంలో కొల్లాజెన్ ఉత్పత్తి మారడం, కొత్త కణాల ఉత్పత్తి నెమ్మదించడం వంటి మార్పులు చోటుచేసుకుంటాయి. దీంతో చర్మం పొడిబారడం, పలుచబడడం, మృదుత్వం, స్థితిస్థాపకత తగ్గడం వంటి సమస్యలు కనిపిస్తాయి. సాధారణంగా ముడతలు, మచ్చలు, చర్మం కాంతి తగ్గడం లేదా బిగుతు కోల్పోవడం కనిపించిన తర్వాత వాటిని తగ్గించేందుకు ప్రయత్నిస్తుంటాం. అయితే వృద్ధాప్య ఛాయలు కనిపించిన తర్వాత స్పందించడం కంటే, ముందుగానే చర్మ ఆరోగ్యాన్ని కాపాడుకోవడంపై దృష్టి పెట్టడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. చర్మాన్ని ఎప్పటికీ యవ్వనంగా ఉంచడం కాకుండా, ఎక్కువ కాలం ఆరోగ్యంగా, దృఢంగా, సహజంగా ఉండేలా చూసుకోవడమే స్కిన్ లాంగెవిటీ లక్ష్యం. జీవనశైలి ముఖ్యం..చర్మ ఆరోగ్యాన్ని



కాపాడుకోవడంలో సూర్యరశ్మి నుంచి రక్షణ, తగిన చర్మ సంరక్షణ, సమతుల్య ఆహారం, తగినంత నిద్ర, క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం, ఒత్తిడిని నియంత్రించడం వంటి సాధారణ అలవాట్లు కీలకంగా ఉంటా యి. వయసు, హార్మోన్లలో మార్పులు, జీవనశై లి, పర్యావరణ ప్రభావాల ఆధారంగా చర్మ అవసరాలు కూడా మారుతాయి. 25 ఏళ్ల వయసులో ఉపయోగించిన చర్మ సంరక్షణ విధానం 40 లేదా 55 ఏళ్ల వయసులో కూడా అదే విధంగా పనిచేస్తుందని చెప్పలేం. అందుకే ప్రతి వ్యక్తి చర్మ పరిస్థితికి అనుగుణంగా సంరక్షణ పద్ధతిని మార్చుకోవడం అవసరం. ముఖ్యంగా చర్మం రక్షణ పొర, తేమ, స్థితిస్థాపకత, చర్మ రంగు సమతుల్యత, దెబ్బతిన్న తర్వాత కోలుకునే సామర్థ్యాన్ని కాపాడుకోవడంపై దృష్టి పెట్టాలి.చర్మాన్ని బయట నుంచి మాత్రమే కాకుండా శరీరం లోపలి ఆరోగ్యంతో కలిపి చూడాల్సిన అవసరం ఉంది. పోషకాహారం, హార్మోన్ల ఆరోగ్యం, నిద్ర, ఒత్తిడి, మొత్తం శారీరక ఆరోగ్యం వంటివి చర్మ పనితీరు, రూపంపై ప్రభావం చూపిస్తాయి.చర్మ సంరక్షణ ఉత్పత్తులతోపాటు అవసరాన్ని బట్టి మైక్రోనీడ్లింగ్, చర్మానికి సంబంధించిన పీఆర్పీ, జీఎఫ్సీ, కొన్ని మెడిఫేషియల్స్ వంటి చికిత్సలను కూడా పరిగణించవచ్చు.

# క్రికెట్‌కు ఐర్లాండ్ ఆల్‌రౌండర్ సిమి సింగ్ వీడ్కోలు..!



ఐర్లాండ్ ఆల్‌రౌండర్ సిమి సింగ్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. భారత్ నుంచి వలస వెళ్లి ఐరిష్ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన సిమి.. 39 ఏళ్ల వయసులో రిటైర్మెంట్ ప్రకటించాడు. రెండేళ్ల క్రితం తీవ్ర అనారగ్యంతో బాధపడిన అతడు.. ఈమధ్యే పూర్తిగా కోలుకున్నాడు. కానీ, కుర్రాళ్ల నుంచి పోటీ ఎక్కువవ్వడం, వయసు పైబడడంతో పునరాగమనం అసాధ్యమని తెలిసి మంగళవారం హఠాత్తుగా ఆటకు అల్విదా చెప్పేశాడు. అంతర్జాతీయ క్రికెట్ నుంచి ఐర్లాండ్ ఆటగాడు సిమి సింగ్ రిటైరయ్యాడు. భారత్ నుంచి 19 ఏళ్ల వయసులో ఆ దేశం వెళ్లిన సిమి.. క్రికెటర్‌గా రాణించాడు. 2017లో అరంగేట్రం చేసిన సిమి.. వీడ్కోలు మ్యాచ్ లేకుండానే తొమ్మిదేళ్ల కెరీర్‌ను ముగించాడు. నాలుగేళ్ల క్రితం టీ20 వరల్డ్‌కప్ ఆడిన ఆ ఆల్‌రౌండర్ 2021లో ఐసీసీ పురుషుల వన్డే జట్టులో చోటు సంపాదించాడు. 29 ఏళ్లకు డెబ్యూ క్యాప్ అందుకొని న్యూజిలాండ్‌పై తొలి మ్యాచ్ ఆడిన సిమి.. ఐర్లాండ్ తరఫున 88 మ్యాచ్(35 వన్డేలు, 53 టీ20లు)లు ఆడాడు. బంతితో రాణించి 83 వికెట్లు తీసిన అతడు 2021లో దక్షిణాఫ్రికా అజేయ శతకం సాధించాడు. ఆ మ్యాచ్‌లో సఫారీలపై ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన వన్డే సెంచరీ బాదిన తొలి ఆటగాడిగా సిమి చరిత్ర సృష్టించాడు. క్రికెట్ కెరీర్ కొనసాగుతున్న సమయంలోనే సిమి సింగ్ అనారోగ్యానికి గురయ్యాడు. 2024లో అతడు కాలేయ మార్పిడి చేయించుకున్నాడు. ఇటీవలే పూర్తిగా కోలుకున్నాడు. ప్రస్తుతం అతడికి 39 ఏళ్లు. దాంతో.. ఇక పునరాగమనం కష్టమే అనుకున్న సిమి వీడ్కోలు ప్రకటించాడు. అంతర్జాతీయ క్రికెట్ ఆడాలనే కోరికతో నేను 19 ఏళ్ల పిల్లాడిగా ఐర్లాండ్‌కు వచ్చా. ఇప్పుడు వెనక్కి తిరిగి చూసుకుంటే నా ప్రయాణం ఎంతో గొప్పగా అనిపిస్తోంది. నాకు మద్దతిచ్చినందుకు, నాపై నమ్మకం ఉంచినందుకు ఐర్లాండ్ క్రికెట్‌కు ధన్యవాదాలు. నా కుటుంబం ప్రేమ, మద్దతు లేకపోయి ఉంటే ఇదంతా సాధ్యమయ్యేది కాదు అని సిమి పేర్కొన్నాడు.

# ఫైనల్లోకి భారత మహిళల హాకీ జట్టు



ఆసియా క్రీడల్లో జయభేరి మోగిస్తున్న భారత మహిళల హాకీ జట్టు ఫైనల్‌కు దూసుకెళ్లింది. లీగ్ దశ నుంచి దుమ్మురేపిన టీమిండియా సెమీఫైనల్లో దక్షిణ కొరియాను చిత్తు చేసి టైటిల్ పోరుకు అర్హత సాధించింది. తద్వారా 44 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ పసిడి పోరుకు సిద్ధమైంది భారత్. కీలకమైన ఈ మ్యాచ్‌లో ఇషికా ఔదరీ, కెప్టెన్ సలీమా టెటె చెరో గోల్‌తో రాణించారు. పద్దెనిమిదో ఆసియా క్రీడల్లో భారత మహిళల హాకీ జట్టు స్వర్ణానికి అడుగు దూరంలో నిలిచింది. తొలి రౌండ్ నుంచి అదరగొట్టిన టీమిండియా బుధవారం సెమీఫైనల్లో దక్షిణా కొరియాను నిలువరించింది. పటిష్టమైన కొరియాపై 2-0తో గెలుపొందిన భారత్.. 44 ఏళ్ల స్వప్నాన్ని సాకారం చేస్తూ ఫైనల్లో అడుగుపెట్టింది. చివరగా 1982లో ఢిల్లీ వేదికగా జరిగిన క్రీడల్లో పసిడి పతకం సాధించింది మహిళల జట్టు. ఆ తర్వాత మళ్లీ ఇప్పుడు సలీమా టెటె సారథ్యంలోని భారత బృందం సంచలన ఆటతో ప్రత్యర్థులను మట్టికరిపించింది. బుధవారం దక్షిణ కొరియాపై ఇషికా చౌదరీ 44వ నిమిషంలో.. కెప్టెన్ సలీమ 48వ నిమిషంలో గోల్ చేయగా.. ఉమెన్ ఇన్ సాఫ్రాన్ దర్జాగా ఫైనల్ చేరింది. స్వర్ణం కోసం డిఫెండింగ్ ఛాంపియన్ చైనాను టీమిండయా ఢీకొట్టనుంది.

# కుల్దీప్ యాదవ్ 'డబుల్ సెంచరీ'



టీమిండియా స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ అరుదైన రికార్డ్‌ను సొంతం చేసుకున్నాడు. వన్డే క్రికెట్‌లో 200 వికెట్ల మైలురాయిని అందుకున్నాడు. అత్యంత వేగంగా ఈ ఘనతను అందుకున్న తొలి భారత స్పిన్నర్‌గా నిలిచాడు. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా వెస్టిండీస్‌తో బుధవారం జరిగిన రెండో మ్యాచ్‌లో షై హోప్, కీమో పాల్‌ను ఔట్ చేయడం ద్వారా ఈ ఘనతను అందుకున్నాడు. 123 వన్డేల్లో 26.70 సగటుతో కుల్దీప్ యాదవ్ 200 వికెట్లు పడగొట్టాడు. ఇందులో రెండు సార్లు ఐదు వికెట్ల ఘనత ఉండగా.. 10 సార్లు నాలుగు వికెట్ల ప్రదర్శన చేశాడు. కుల్దీప్ యాదవ్ అత్యుత్తమ బౌలింగ్ గణాంకాలు 6/25గా ఉన్నాయి. మహమ్మద్ షమీ 104 వన్డేల్లో 200 వికెట్ల మైలురాయి అందుకొని అత్యంత వేగంగా ఈ ఘనత సాధించి తొలి భారత బౌలర్‌గా కొనసాగుతున్నాడు. కుల్దీప్ యాదవ్ రెండో స్థానంలో ఉండగా.. అజిత్ అగార్కర్ 133 వన్డేల్లో, జహీర్ ఖాన్ 144 వన్డేల్లో 200 వికెట్ల మార్క్‌ను చేరుకున్నారు. భారత క్రికెట్‌లో ఇప్పటి వరకు 9 మంది బౌలర్లు 200 వికెట్ల మైలురాయి అందుకోగా.. అనిల్ కుంబ్లే 334 వికెట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. జవగళ్ శ్రీనాథ్ (315 వికెట్లు), అజిత్ అగార్కర్(288 వికెట్లు), జహీర్ ఖాన్(269 వికెట్లు, హర్భజన్ సింగ్(265 వికెట్లు), కపిల్ దేవ్(253 వికెట్లు), జడేజా(232 వికెట్లు), షమీ(206 వికెట్లు) కుల్దీప్ యాదవ్ కంటే ముందున్నారు.

# టీమిండియా చీఫ్ సెలెక్టర్‌గా ప్రజ్ఞాన్ ఓజా?



టీమిండియా మాజీ స్పిన్నర్ ప్రజ్ఞాన్ ఓజా భారత క్రికెట్ జట్టు తదుపరి చీఫ్ సెలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. అజిత్ అగార్కర్ ఈ పదవి నుంచి వైదొలగడంతో, ప్రస్తుతం సెలెక్షన్ కమిటీకి తాత్కాలిక హెడ్‌గా ఉన్న 39 ఏళ్ల ఓజానే పూర్తిస్థాయి చీఫ్ సెలెక్టర్‌గా నియమించనున్నట్లు తెలుస్తోంది. మంగళవారం గువాహటిలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌తో నలుగురు సెలెక్టర్ల కమిటీ సుదీర్ఘంగా సమావేశమైంది. వెస్టిండీస్‌తో రెండో వన్డేకు ఒకరోజు ముందు బర్సపరా స్టేడియంలో ఈ భేటీ జరిగింది. ఈ సమావేశంలో ప్రజ్ఞాన్ ఓజాతో పాటు శివ సుందర్ దాస్, అజయ్ రాత్రా, ఆర్పీ సింగ్ పాల్గొన్నారు. అయితే, మాజీ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ఇందులో పాలుపంచుకోలేదు. సాధారణంగా ఒక ద్వైపాక్షిక సిరీస్ సమయంలో సెలెక్షన్ కమిటీ మొత్తం ఇలా సమావేశం కావడం అరుదు కావడంతో, ఓజా నియామకం దాదాపు ఖరారైనట్లేనని తెలుస్తోంది. త్వరలో ప్రారంభం కానున్న న్యూజిలాండ్ పర్యటనకు భారత జట్లను ఎంపిక చేసే విషయంపైనే ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించినట్లు సమాచారం. అక్టోబర్ 22 నుంచి నవంబర్ 27 వరకు జరగనున్న ఈ సుదీర్ఘ పర్యటనలో భారత్ ఐదు టీ20లు, ఐదు వన్డేలు, రెండు టెస్టులు ఆడనుంది. దీంతో పాటు, అక్టోబర్ 24 నుంచి న్యూజిలాండ్‌లో మూడు టెస్టులు ఆడనున్న భారత్ 'ఎ' జట్టును కూడా ఎంపిక చేయాల్సి ఉంది. భారత జట్టు వరుస సిరీస్‌లతో తీరిక లేకుండా ఉండటంతో ఆటగాళ్ల వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ కొత్త సెలెక్షన్ కమిటీకి పెద్ద సవాలుగా మారనుంది. 2027 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకుని జట్టు కూర్పును సిద్ధం చేసేందుకు కూడా ఈ పర్యటన కీలకం కానుంది. సీనియర్ జట్టు అవసరాలతో పాటు, భారత్ 'ఎ' కార్యక్రమాన్ని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగడం ఓజా నేతృత్వంలోని కమిటీ ముందున్న ప్రధాన కర్తవ్యం.

# ఆర్చరీలో చరిత్ర సృష్టించిన సాహిబ్, చికితా జోడీ



ఆసియా క్రీడలు 2026లో భారత అథ్లెట్లు అద్భుత ప్రదర్శనను కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా ఆర్చరీలో నేడు భారత్‌కు స్వర్ణాల పంట పండింది. మహిళల కాంపౌండ్ ఆర్చరీ జట్టు ఫైనల్‌లో చైనాను చిత్తు చేసి టైటిల్‌ను నిలబెట్టుకుంది.

ఈ క్రమంలో దక్షిణ కొరియా పేరిట ఉన్న ప్రపంచ రికార్డును కూడా సమం చేసింది. అదే జోరులో కాంపౌండ్ మిక్స్‌డ్ టీమ్ కూడా స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది.

సాహిబ్ జాదవ్, చికితా తానివర్తి జోడీ స్వర్ణం గెలిచింది. ఈ విజయంతో లాస్ ఏంజిల్స్ 2028 ఒలింపిక్స్‌కు అర్హత కూడా సాధించి భారత్‌కు రెట్టింపు ఆనందాన్ని అందించింది. ఇతర క్రీడల్లోనూ భారత క్రీడాకారులు సత్తా చాటారు.

మహిళల స్క్వాష్‌లో తన్వి ఖన్నా, అనహత్ సింగ్‌లతో కూడిన జట్టు సెమీఫైనల్‌కు దూసుకెళ్లి మరో పతకాన్ని ఖాయం చేసింది.

అథ్లెటిక్స్ ఈవెంట్లు ముగియడంతో ఇప్పుడు అందరి దృష్టి రెజ్లర్లు, బాక్సర్లు, ఆర్చర్లపైనే ఉంది.

హాకీలో భారత మహిళల జట్టు ఫైనల్‌లో స్థానం కోసం దక్షిణ కొరియాతో తలపడనుంది. స్టార్ జూడోకా అస్మితా దేయ్ కూడా బరిలోకి దిగనుంది. నిన్న మహిళల ట్రాప్‌లో వ్యక్తిగత స్వర్ణం గెలిచిన నీరూ ధండా, నేడు మిక్స్‌డ్ టీమ్ క్వాలిఫికేషన్, టీమ్ ఈవెంట్‌లో పోటీపడనుంది.

# వన్డే క్రికెట్‌లో వెస్టిండీస్ చరిత్ర



వన్డే క్రికెట్‌లో వెస్టిండీస్ చరిత్ర సృష్టించింది.

53 ఏళ్ల తమ వన్డే క్రికెట్ చరిత్రలో తొలిసారి 400ం స్కోర్ చేసింది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా గౌహతి వేదికగా బుధవారం జరిగిన రెండో మ్యాచ్‌లో వెస్టిండీస్ 405/7 స్కోర్ చేయడం ద్వారా ఈ ఫీట్ సాధించింది. వన్డే క్రికెట్ చరిత్రలోనే వెస్టిండీస్‌కు ఇదే అత్యధిక స్కోర్ కావడం గమనార్హం. జాన్ క్యాంబెల్(68 బంతుల్లో 9 ఫోర్లు, 5 సిక్స్‌లతో 101), కెప్టెన్ షై హోప్(94 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్స్‌లతో 104), అమీర్ జంగూ(77 బంతుల్లో 13 ఫోర్లు, 3 సిక్స్‌లతో 114) శతకాలతో చెలరేగడంతో విండీస్ ఈ భారీ స్కోర్ నమోదు చేసింది. అంతేకాకుండా వెస్టిండీస్ వన్డే క్రికెట్ చరిత్రలోనే ఒకే ఇన్నింగ్స్‌లో ముగ్గురు బ్యాటర్లు శతకాలు సాధించడం కూడా ఇదే తొలిసారి. 2019లో ఇంగ్లండ్‌పై సెయింట్ జార్జ్ వేదికగా చేసిన 389 పరుగులే వెస్టిండీస్‌కు హయ్యెస్ట్ స్కోర్‌గా ఉండగా.. గౌహతి మ్యాచ్‌లో ఈ రికార్డ్‌ను అధిగమించింది. వెస్టిండీస్ బ్యాటర్ల విధ్వంసంతో భారత బౌలర్లు తేలిపోయారు. అరంగేట్ర పేసర్ అకీబ్ నబీ 8.5 ఓవర్లలో 84 పరుగులిచ్చి ఒక్క వికెట్ తీయలేకపోయాడు. గుర్నూర్ బ్రార్ 10 ఓవర్లలో 2 వికెట్లు తీసినప్పటికీ 96 పరుగులు సమర్పించుకున్నాడు. ప్రసిధ్ కృష్ణ 5 ఓవర్లలోనే 45 పరుగులిచ్చుకోగా.. జడేజా, కుల్దీప్ యాదవ్ పూర్తి కోటా బౌలింగ్ చేసి 75, 65 పరుగులు ఇచ్చుకున్నారు.వన్డేల్లో వెస్టిండీస్ అత్యధిక స్కోర్లు..405/7లి జం భారత్, గౌహతి 2026389 జం ఇంగ్లండ్, సెయింట్ జార్జ్ 2019385/7 జం ఐర్లాండ్, డబ్లిన్ 2025381/3 జం ఐర్లాండ్, డబ్లీన్ 2019374/6 జం నెదర్లాండ్, హరారే 2023 భారత్‌పై అత్యధిక వన్డే స్కోర్లు438/4 సౌతాఫ్రికా, వాంఖడే 2015411/8 శ్రీలంక, రాజ్‌కోట్ 2009405/7 వెస్టిండీస్, గౌహతి 2026లి389/4 ఆస్ట్రేలియా, సిడ్నీ 2020387/3 ఇంగ్లండ్, లార్డ్స్ 2026

### సత్య, యోగి బాబుల సినిమాకు టైటిల్ ఖరారు..

# 'గోల్డెన్ భాగ్యం'!




తెలుగు చిత్రసీమకు చెందిన ప్రముఖ హాస్య నటుడు సత్య, తమిళ స్టార్ కమెడియన్ యోగి బాబు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ద్విభాషా చిత్రానికి టైటిల్ ఖరారైంది. ఈ సినిమాకు 'గోల్డెన్ భాగ్యం' అనే పేరును ఖరారు చేస్తూ చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. పవన్ బసమ్శెట్టి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో రూపొందిస్తున్నారు.

ఈ సందర్భంగా విడుదల చేసిన టైటిల్ రివీల్ గ్లింప్స్ వీడియో ఆకట్టుకుంటోంది. బిర్యానీ, ఇడ్లీలలో ఏది గొప్పదనే అంశంపై తెలుగు, తమిళ వ్యక్తుల మధ్య జరిగే సరదా సంభాషణతో ఈ వీడియో ప్రారంభమవుతుంది. అనంతరం సంప్రదాయ దుస్తుల్లో ఉన్న సత్య, యోగి బాబులను పరిచయం చేశారు. ఈ గ్లింప్స్‌లో సత్య తమిళంలో, యోగి బాబు తెలుగులో సంభాషించడం సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఇది ప్రేమ, నేరం (క్రైమ్), యాక్షన్ కలగలిసిన పూర్తిస్థాయి వినోదాత్మక చిత్రమని మేకర్స్ వెల్లడించారు.డ్రీమ్ మూవీ మేకర్స్, నయవాయు చిత్రాల పతాకాలపై నాగార్జున రెడ్డి, పవన్ బసమ్శెట్టి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో జయశ్రీ, అతిరాజ్ కథానాయికలుగా నటిస్తుండగా.. వెన్నెల కిశోర్, సుదర్శన్, కిశోర్ తిరుమల, రోహిణి, తనికెళ్ల భరణి, సునీల్ రెడ్డి కీలక పాత్రలు పోషిస్తున్నారు. బాబ్లు అజు ఛాయాగ్రహణం అందిస్తుండగా, పవన్ సీహెచ్ సంగీతం సమకూరుస్తున్నారు. ఈ ఏడాదిలోనే ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది.

### ముంబై 26/11 దాడుల హీరో కథ..

# ఉత్కంఠ రేపుతున్న 'ప్రహార్' ట్రైలర్

బాలీవుడ్ నటుడు రాజ్ కుమార్ రావు ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ప్రహార్: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ ఉజ్వల్ నికమ్'. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ముంబై ఉగ్రదాడుల నేపథ్యంలో వస్తున్న ఈ సినిమా అధికారిక ట్రైలర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. ప్రస్తుతం ఈ ట్రైలర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది.దేశం గర్వించదగ్గ పబ్లిక్ ప్రాసిక్యూటర్లలో ఒకరైన ఉజ్వల్ నికమ్ జీవిత కథ ఆధారంగా ఈ బయోపిక్ తెరకెక్కుతోంది. ముఖ్యంగా 26/11 ముంబై దాడి కేసులో ఉగ్రవాది అజ్మల్ కసబ్‌కు వ్యతిరేకంగా ఆయన చేసిన వాదనలు, కోర్టు రూమ్‌లో జరిగిన నాటకీయ పరిణామాలు, ఆయన వ్యక్తిగత జీవితంలోని కొన్ని అంశాలను ఈ చిత్రంలో చూపించనున్నారు.ఉజ్వల్ నికమ్ పాత్రలో రాజ్ కుమార్ రావు తన అద్భుతమైన నటనతో ఆకట్టుకోనున్నారు. ఈ చిత్రంలో ఆయన సరసన వామికా గబ్బి నటిస్తుండగా.. జైదీప్ అహ్లావత్, సికందర్ ఖేర్ వంటి నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి అవినాష్ అరుణ్ ధవారే దర్శకత్వం వహిస్తుండగా, మ్యాడాక్ ఫిల్మ్స్ బ్యానర్‌పై దినేశ్ విజన్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా అక్టోబర్ 16, 2026న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.




# మొత్తం చిత్ర పరిశ్రమను నిందించకూడదు : అమలా పాల్



సినిమాల్లో కొందరు హీరోయిన్లను అభ్యంతరకరంగా చూపించడానికి మొత్తం చిత్ర పరిశ్రమను నిందించడం సరికాదని, అది ఆయా చిత్రాల దర్శకుడు లేదా టీమ్ ఆలోచనా విధానంపై ఆధారపడి ఉంటుందని ప్రముఖ నటి అమలా పాల్ అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం పరిస్థితులు మారుతున్నాయని, మహిళా ప్రాధాన్య చిత్రాలు ఎక్కువగా వస్తుండటం శుభపరిణామమని ఆమె పేర్కొన్నారు.కొచ్చిలో జరిగిన 'ఇండియా టుడే సౌత్ కాన్‌క్లేవ్ 2026'లో అమలా పాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దక్షిణాది సినిమాల్లో హీరోయిన్ల పాత్రల చిత్రీకరణపై వస్తున్న విమర్శలపై స్పందించారు. "ప్రతి పరిశ్రమ నుంచి మంచి మహిళా ప్రాధాన్య చిత్రాలు వస్తున్నాయి. కాబట్టి మొత్తం పరిశ్రమను నిందించదలుచుకోలేదు. సమస్య ఏదైనా ఉంటే అది ఒక సినిమాకు లేదా దర్శకుడి ఆలోచనా విధానానికే పరిమితమై ఉంటుంది," అని ఆమె వివరించారు.

15 ఏళ్లుగా ఇండస్ట్రీలో ఉన్న తాను ఎప్పుడూ మూస పాత్రలకు భిన్నంగా, ప్రత్యేకమైన పాత్రలనే ఎంచుకున్నానని అమలా పాల్ తెలిపారు. ఇందులో భాగంగానే 2019లో 'ఆడై' (తెలుగులో 'ఆమె') లాంటి సాహసోపేతమైన చిత్రంలో నటించానని గుర్తుచేసుకున్నారు. "ఆ సమయంలో నా ఇమేజ్ ఏమవుతుందోనని, అలాంటి పాత్రలే మళ్లీ వస్తాయేమోనని భయపడ్డాను. ఇప్పుడు వెనక్కి తిరిగి చూసుకుంటే అది చాలా ధైర్యమైన నిర్ణయంగా అనిపిస్తోంది. కానీ, ఇప్పుడు నన్ను 'ఆడై' లాంటి సినిమా చేయమంటే బహుశా చేయలేకపోవచ్చు," అని ఆమె స్పష్టం చేశారు. మహిళలు తమ స్థానం కోసం కష్టపడుతున్నారని, రానున్న రోజుల్లో మరింత సానుకూల వాతావరణం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## తారక్‌ను 'జెన్‌జీ ఎన్టీఆర్' అన్న రాఘవేంద్రరావు



ఫహద్ ఫాజిల్ హీరోగా నటించిన 'డోంట్ ట్రబుల్ ద ట్రబుల్' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ప్రముఖ దర్శకులు కె. రాఘవేంద్రరావు చేసిన సరదా వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ వ్యాఖ్యలకు యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ చిరునవ్వుతో ఇచ్చిన హుందా స్పందన అందరినీ ఆకట్టుకుంటోంది.



ఎస్ఎస్ రాజమౌళి సమర్పణలో, శశాంక్ వెన్నెలకంటి దర్శకత్వంలో వస్తున్న ఈ ఫాంటసీ ఎంటర్‌టైనర్ సినిమా అక్టోబర్ 2న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో జరిగిన వేడుకకు జూనియర్ ఎన్టీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు తన ప్రసంగాన్ని 'జై ఎన్టీఆర్' అనే నినాదంతో ప్రారంభించి అందరిలో ఉత్సాహం నింపారు.వెంటనే స్పందిస్తూ, "జై ఎన్టీఆర్ అంటే ఇక్కడ కూర్చున్న అబ్బాయి కాదు, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు" అని స్పష్టం చేశారు. "ఆయన సీనియర్ ఎన్టీఆర్. ఆయన తనయుడు హరికృష్ణ. ఆయన కుమారుడు ఇక్కడున్న మన జూనియర్ ఎన్టీఆర్. ఈయన జెన్‌జీ ఎన్టీఆర్" అని చమత్కరించారు.రాఘవేంద్రరావు వ్యాఖ్యలకు జూనియర్ ఎన్టీఆర్ వేదికపై చిరునవ్వుతో కనిపించగా, పక్కనే ఉన్న రాజమౌళి కూడా నవ్వారు. ముఖ్యంగా సీనియర్ ఎన్టీఆర్ పేరు ప్రస్తావించినప్పుడు తారక్ చూపిన గౌరవం, ప్రశాంతమైన స్పందనను అభిమానులు సోషల్ మీడియాలో ప్రశంసిస్తున్నారు. ఈ సరదా సంభాషణకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

# పట్టు వదలని నాని..



ప్యారడైజ్'కు రిలీజ్ రోజు నుంచే మిక్సిడ్ టాక్ వచ్చింది. ఈ విషయాన్ని నాని కూడా దాచిపెట్టలేదు. సినిమా అందరికీ ఒకేలా కనెక్ట్ కాలేదని ఆయన ఓపెన్‌గానే మాట్లాడారు. సాధారణంగా ఇలాంటి టాక్ వచ్చిన తర్వాత హీరోలు ప్రమోషన్స్ తగ్గించి నెక్ట్స్ పనుల్లోకి వెళ్లిపోతారు. కానీ నాని మాత్రం అలా చేయడం లేదు. సినిమా థియేటర్లలో ఉన్నంత వరకు తనవంతుగా ఎంత చేయాలో అంత చేయాలనే మూడ్‌లో కనిపిస్తున్నారు. తెలంగాణలో ప్రమోషన్స్ చేసిన తర్వాత ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లోనూ వరుసగా తిరుగుతున్నారు. విజయవాడలో కనకదుర్గమ్మ ఆలయాన్ని దర్శించుకోవడంతో పాటు, ఒంగోలులోని థియేటర్‌కు వెళ్లి ఆడియన్స్‌ను కలవనున్నారు. ఎయిర్‌పోర్ట్ నుంచి బయటకు వచ్చిన విజువల్స్ కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అంటే సినిమా మీద టాక్ ఎలా ఉన్నా, పబ్లిక్‌లో 'ది ప్యారడైజ్' పేరు తగ్గకుండా చూసే ప్రయత్నం మాత్రం నాని వైపు నుంచి గట్టిగానే జరుగుతోంది. మొదటి వీకెండ్ వరకు కలెక్షన్స్ కూడా పూర్తిగా పడిపోలేదు. ఓపెనింగ్స్‌కు నాని మార్కెట్, భారీ ప్రమోషన్, శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్ బాగా ఉపయోగపడ్డాయి. అయితే వీకెండ్ తర్వాతే అసలు లెక్క మొదలవుతుంది. మిక్సిడ్ టాక్ ఉన్న సినిమాలకు సోమవారం నుంచి డ్రాప్స్ ఎలా ఉంటాయన్నదే కీలకం. అందుకే ఇప్పుడు టీమ్ కూడా ప్రమోషన్స్‌ను ఆపకుండా మరోసారి ఆడియన్స్‌ను థియేటర్ల వైపు తిప్పే ప్రయత్నం చేస్తోంది. దీనికి గాంధీ జయంతి కూడా కలిసి వస్తోంది. మధ్యలో హాలిడే ఉండటం, వెంటనే మరో వీకెండ్ రావడం 'ది ప్యారడైజ్'కు రెండో ఛాన్స్‌లా మారొచ్చు. మొదటి వీకెండ్‌లో చూడని ఆడియన్స్‌ను ఈ గ్యాప్‌లో థియేటర్లకు రప్పించగలిగితే కలెక్షన్స్ ఇంకొన్ని రోజులు నిలబడే అవకాశం ఉంటుంది. అందుకే నాని ఈ టైమ్‌లోనే ఆంధ్రా టూర్ పెట్టుకోవడం కూడా ప్లాన్డ్ మూవ్‌లానే కనిపిస్తోంది.

# బడ్జెట్ 30 కోట్ల లోపు .. వసూళ్లు 300 కోట్లకి పైన ..

## ఓటీటీకి మలయాళ మూవీ!

చాలా తక్కువ బడ్జెట్ లో రూపొందడం .. భారీ వసూళ్లను ఖాతాలో వేసుకోవడం మలయాళ సినిమాల విషయంలో జరుగుతూనే ఉంటుంది. క్రితం ఏడాదిలోను .. ఈ ఏడాది ఆరంభంలోను మలయాళంలో చిన్న సినిమాలు వసూళ్ల పరంగా కొత్త రికార్డులను సృష్టించాయి. మలయాళంతో పాటు ఇతర భాషల్లోను ఈ సినిమాలు భారీ విజయాలను నమోదు చేయడం విశేషం. అలాంటి సినిమాల జాబితాలో తాజాగా 'బెత్లెహెం కుటుంబ యూనిట్' సినిమా కనిపిస్తుంది. నివిన్ పౌలి – మమితా బైజు ప్రధానమైన పాత్రలను పోషించిన ఈ సినిమా, ఆగస్టు 21వ తేదీన థియేటర్లకు వచ్చింది. టైటిల్ ను మార్చకుండా ఈ సినిమాను తెలుగులో రిలీజ్ చేయడం కూడా విశేషంగా చెప్పుకోవచ్చు. అయినా తెలుగు వైపు నుంచి కూడా ఈ సినిమాకి మంచి ఆదరణ లభించింది. దాదాపు 25 కోట్ల బడ్జెట్ తో ఈ సినిమాను నిర్మించారు. అలాంటి ఈ సినిమా 325 కోట్లకి పైగా వసూళ్లను రాబట్టింది. ఒక చిన్న టౌన్ నేపథ్యంలో నడిచే సింపుల్ లవ్ స్టోరీ ఈ స్థాయి వసూళ్లు రావడం నిజంగా గొప్ప విషయమే.ఈ సినిమాలో హీరోకి పెళ్లీడు దాటిపోతుంది. అతను ఇక పెళ్లి విషయాన్ని పక్కన పెట్టేసి కేటరింగ్ బిజినెస్ చూసుకుంటూ ఉంటాడు. అలాంటి పరిస్థితులలో కొత్తగా ఆ ఊరు వచ్చిన హీరోయిన్ కి ఆయన కేరక్టర్ నచ్చుతుంది. తనకంటే అతను వయసులో చాలా పెద్దవాడైనప్పటికీ లవ్ చేయడం మొదలుపెడుతుంది. ఆ విషయం ఆమె ఇంట్లో తెలుస్తుంది. అప్పుడు ఏం జరుగుతుంది? అనేది కథ. అక్టోబర్ 2వ తేదీ నుంచి 'జియో హాట్ స్టార్'లో అందుబాటులోకి వస్తున్న ఈ సినిమాకి, ఓటీటీ వైపు నుంచి ఏ స్థాయి ఆదరణ లభిస్తుందనేది చూడాలి.

